ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

గురువారము, 24 మార్చి, 1994

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమరు కారు యాక్సిడెంటు నుండి సురక్షితంగా తిరిగి వచ్చినందుకు నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, మీరు క్షేమంగా తిరిగి వచ్చినందుకు ఎంతో సంతోషదాయకంగా వుంది. మీకు మా శుభాకాంక్షలు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు క్షేమంగా వచ్చినందుకు ఎంతో సంతోషదాయకము.

మిస్టర్ స్పీకర్:- ఒక్కొక్కసారి జన్మదినమప్పుడు ఇట్లా జరుగుతుంది. మీ అందరి ఆశీర్వచనాలున్నాయి. కనుక బాగా వుంది. ఏమీ కాలేదు. నేను ఆయురారోగ్యాలతో బాగుండడమేకాకుండా, మీ ఆప్యాయతతో మాకెవరికీ ఏమీ కాలేదు. మీ అందరు ఆయురారోగ్యాలతో ఎప్పుడూ మంచిగా వుండాలని నేను, భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

(మిగతా సభ్యులందరు కూడా లేచి శుభాకాంక్షలు, సంతోషాన్ని తెలిపారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

MISSING OF BEEDI LEAF FROM GODOWN

216-

*9477-(M)-Q.- Sarvasri T. Rajeshwar Rao (Wardhannapet), Ch. Vidyasagar Rao (Metpalli), Baddam Bal Reddy (Karwan), A. Narendra:- Will the Minister for Forests be pleased to state:

*An asterisk before the name indicates confirmation by the Member.

(a) whether the stock of Beedi Leaf in Karimnagar and Warangal Districts has been missing from Government Godown;

(b) if so, the quantity missing; and

(c) what is the action taken on the persons responsible for the same?

Minister for Forests (Dr. P. Jagan Mohan Rao):- (a) In the year 1990 there was a case of missing of Beedi Leaf in Warangal District. Since then no instances of missing of Beedi Leaf are reported till now.

(b) Missing quantity in 1990 is 5,108 kgs.

(c) The Forester of Warangal South Division Sri B. Jagannadhan was awarded purnishment of stoppage of one increment in this case, for negligene of his duties.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- గత సంవత్సరము పెద్దఎత్తున తునికాకుల సేకరణలో గల్లంతు జరిగిన సందర్భములో 153 ఫారెస్టు గార్డులకు, 63 సెక్షన్ ఆఫీసర్లకు, 18 రేంజి ఆఫీసర్లకు, ఒక ఉన్నత అధికారికి షోకాజ్ నోటీసులు ఇచ్చిన మాట వాస్తవమేనా? యిచ్చినచో ఏ ఆరోపణల మీద, ఏ సంబంధంగా వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు? గోడవున్ ఇంచార్జికి షోకాజ్ నోటీసు ఇవ్వవలసి వున్నప్పటికీ వారికి షోకాజ్ నోటీసు ఇవ్వని మాట వాస్తవమేనా? కరీంనగర్ ఈస్టు డివిజన్‌లో రూ. 2,30,279ల విలువ, కరీంనగర్ వెస్టు డివిజన్‌లో రూ. 15,76,363ల విలువ, వరంగల్ నార్తు డివిజన్‌లో రూ. 16,89,189ల విలువ, వరంగల్ సౌత్ డివిజన్‌లో రూ. 5,18,000 ల విలువ చేసే తునికాకు సేకరించనప్పటికీ, సేకరించినట్లుగా రికార్డులలో నమోదుచేసి, ఆ డబ్బును దుర్వినియోగము చేసిన మాట వాస్తవమేనా? ప్రూనింగ్ స్టేజిలో గిరిజనులకు గానీ, ఇతర సేకరించిన బలహీన వర్గాల వారికి లేకపోతే కూలీలకు కాని డబ్బు ఇవ్వకుండా, డబ్బు యిచ్చినట్లు లెక్కలు చూపించిన మాట వాస్తవమేనా? సెగ్రిగేషన్ పేరు మీద కాంట్రాక్టర్లు ఇచ్చిన పిటిషన్ల మేరకు, మనం సేకరించిన ఆకును మరల పనికిరాని ఆకు అనే పేరుమీద, పెద్దఎత్తున కంట్రాక్టర్లకు మార్కెట్‌లో క్రింది స్థాయి అధికారులు కూడా అమ్ముతున్నట్లు వచ్చిన వార్త వాస్తవమేనా? 1988లో సేకరణ ఖర్చు 9 కోట్లు వుంటే, 1989లో 18 కోట్లకు పెరిగింది. ఒక సంవత్సరంలో డబుల్ సేకరణ ఖర్చు అయింది. అదే విధంగా 1988లో 3 కోట్ల రూపాయలు ఆదాయం వుంటే, 1989లో 19 కోట్లు వుంటే, 1992 వచ్చేసరికి 21 కోట్లు అయిపోయింది. క్రింది స్థాయి అధికారులలో జరుగుచున్న అవినీతి కాని, లేకపోతే నిర్లక్ష్యవైఖరి గాని, ఈ ఆరోపణలపై విచారణ కొరకు మీరు ఆదేశించినట్లు తెలిసింది. అది వాస్తవమా? వరంగల్ కన్సర్వేటరును బదిలీచేసి, ఏ కారణం మీద తిరిగి ఆ బదిలీ ఆదేశాలను కాన్సెల్ చేశారు?

శ్రీ పి. జగన్మోహనరావు:- ఒక విషయం వాస్తవము. 1993 సీజన్‌లో 1,29,549 స్టాండర్డ్ బ్యాగ్స్‌ను వసూలుచేసినట్లు, డబ్బులు పేమెంట్ కూడా చేయడం జరిగింది. కానీ,

వన్ పర్సన్ శాంపిలింగ్ సర్వేలో ఈ చిన్న బ్యాగ్స్‌లో వారు నోట్ చేసింది కట్బ్యాక్ లోపమున్న కట్బ్యాక్ డిఫరెన్స్ వున్న మాట వాస్తవమే. దీనిమీద యాక్షన్ ఇనిషియేట్ చేయడం, హారంభరకు షోకాజ్ నోటీసు ఇవ్వడం వాస్తవమే. ఇప్పుడు గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు అడిగినట్లు ఎన్నో అవకతవకలున్న మాట వాస్తవము. ఈనాడు యాక్షన్ ఇనిషియేట్ చేశాము. ఇటువంటి అవకతవకలు అనేకం జరిగాయి కాబట్టి, కొత్తగా వేరే ఒక పద్ధతి పెట్టదలచుకొన్నాము. అందులో వరంగల్ జిల్లాలో 11 సెక్షన్స్‌లో కొత్త విధానాలు బి.ఎస్.ఎస్. వనసంరక్షణ సమితికి వీటిని అప్పచెప్పుతామని అన్నాము. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే, దానివల్ల మీరు చెప్పిన అవకతవకలన్నీ ఒక్కసారిగా క్లియర్ చేయ గలము. దీని విషయంలో ప్రత్యేకంగా గౌరవ సభ్యులు నా దగ్గరకు వస్తే, ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. కావాలంటే స్టేట్‌మెంట్ ఇవ్వాలంటే ఇస్తాను. మీరు అడిగిన స్టాటిస్టికల్ డాటా అన్నీ వేరేగా ఇస్తాను. ఐ గివ్ ఎంటయిర్ ఇన్ఫర్మేషన్ గోడవున్ ఇంచార్జి గురించి ఒకటి అడిగారు. ఆ ఫయిల్ నా దగ్గరకు ఇంకా రాలేదు. బాధ్యులైన అందరిపైన ఈ ప్రభుత్వము తప్పక చర్యలు తీసుకొంటుందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– సెగ్రిగేషన్ అనే పేరు మీద కంట్రాక్టరు అప్లికేషన్ పెట్టుకొని, పనికిరాని ఆకు అని చెప్పి, దాన్ని చూపించుకొని, దాన్ని బయట అమ్ముకొని, పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి డబ్బు రాకుండా, గండిగొట్టే విధంగా, వారు వ్యవహ రిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు కుమ్మక్కయి, ఈ కార్యక్రమం నడుపుతున్నారు. దీన్ని నిరోధించటానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటారు? ప్రూనింగ్ స్టేజిలో ఎవరయితే గిరిజనులు సేకరిస్తున్నారో వారికి డబ్బులు చెల్లించకుండా, క్రింది స్థాయిలో ఉద్యోగస్తులు డబ్బును కాజేస్తున్నారు. దీని మూలంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు వస్తున్నాయి. నిషేధించబడిన సంస్థల వాళ్లు ప్రవేశించి, వాళ్లు కొంత ప్రజల మద్దతు పొందటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధమైన అక్రమాలు లేకుండా దీన్ని నిరోధించటానికి ఏ రకమైన చర్యలు చేబడతారు?

శ్రీ పి. జగన్మోహనరావు:– ఇప్పుడే మనవిచేశాను. 11 సెక్షన్స్‌లో కొత్త విధానం వన సంరక్షణ సమితులలో ఏ విధంగా అయితే అడవుల అభివృద్ధికొరకు ప్రారంభించామో, అదే విధంగా ఆ ప్రాంతములో తునికాకుకు సంబంధించిన లేబర్ – వాళ్ళందరితో ఒక సమితిగా ఏర్పాటుచేసి, వారే కలెక్షన్స్ చేసి, ప్రభుత్వము వారి దగ్గర కొనే విధానము మేము ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. ఆ వివరాలు అన్నీ సభ్యులకు ఇంట్రడ్యూస్ చేసిన తరువాత ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. దానిలో మీరు చెప్పినవన్నీ అధిగమించవచ్చు. ఇంతేకాకుండా, ప్రత్యేకంగా కొంతమంది ఫారెస్టు ఆఫీసర్లు గాని, సబార్డినేట్స్ గాని తప్పుచేసినట్లు వారి వద్ద ఇన్ఫర్మేషన్ వుంటే, వారు నాకు పంపించినట్లయితే తప్పకుండా యాక్షన్ తీసు కుంటాను.

మిస్టర్ స్పీకర్:– దానిమీద గట్టింతయిన దానికి ఇంత పెద్ద ఎత్తున సబ్జెక్టు అవసరం లేదు. 20 మంది అవసరం లేదు.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట) :- ఈ తునికాకు లేక బీడీ ఆకు విషయంలో గిరిజనులను దోపిడీ చేస్తున్నారు. కరీంనగర్, వరంగల్ జిల్లాల విషయం గురించి ఎంక్వయిరీ వేశామని అన్నారు. ఎప్పుడు వేశారు? ఎంక్వయిరీ ఆఫీసర్లు ఎవరు? ఈ రాష్ట్రములో గిరిజనులకు అన్యాయం జరుగుచున్నది. రాష్ట్రం మొత్తం మీద ఇలాంటి అవకతవకలను కంట్రోల్

8.40 చేయటానికి ఒక విజిలెన్సు కమిటీని లేదా విజిలెన్స్ సెల్‌ని ఏర్పాటుచేస్తారా? ఎంక్వయిరీ

ఉ. వేశాము అన్నారు, ఆ ఎంక్వయిరీ ఆఫీసరు ఎవరు, ఎప్పుడు వేశారు, ఆ ఎంక్వయిరీ ఎప్పటిలోగా పూర్తి చేయించి చర్య తీసుకుంటారు? మొత్తం మీద గిరిజనులు దోపిడీకి గురవుతున్నారు కాబట్టి ఇది కంట్రోలు చేయడానికి మీరు ఏమైనా చర్యలు తీసుకుంటారా?

డాక్టర్ వి. జగన్మోహన్‌రావు:- ఈ కరీంనగర్, వరంగల్లు జిల్లాలలో జరిగినటువంటి అవకతవకల మీద కన్సర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, వరంగల్లు అప్పుడు, మధుకర్‌రాజ్‌గారు పూర్వం ఉండే వారు. వారు ఇనీషియేట్ చేశారు. కాని ఇందాక సభ్యులు అడిగినటువంటి ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. ఆ కన్సర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్సుని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. కొత్తగా శర్మగారు ఈనాడు కన్సర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్సుగా బాధ్యతలు స్వీకరించారు. అది ఇనీషియేట్ చేసినటువంఇది. ఈ యొక్క టోటల్ ఫైల్ కూడా నేను తరువాత తెప్పించి సభ్యులకు ప్రత్యేకంగాఉ వారు అడిగినటువంటి దానికి సమాధానం పంపిస్తాను. I will provide all the necessary information. తప్పకుండా ఇస్తాను. ఈ అవకతవకలు తీయాలనే మేము 11 సెక్షన్స్‌లో ఇది కొత్తగా పెట్టదలిచాము. అది మీరు తెలుసుకుంటే మంచిది. ఒకసారి ఆ డిటెయిల్స్ మీకు పంపిస్తాను. పెద్దలు రాఘవరెడ్డిగారికి, అందరికి పంపిస్తాను. దానిలో మీరు చెప్పిన అవకతవకలు చాలా తీసివేయడానికి మనము ఈజీగా దాని ద్వారా సాల్వ్ చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రెకల్) :- మంత్రిగారు సమాధానం పంపిస్తాము అన్నారు. అది సరే. ఆ వివరాలు కాదండి నేను అడిగేది. మీరు విచారణ చేయిస్తాము అన్నారు. 1990లో కొంత గల్లంతు అయింది అని మీరు ఒప్పుకున్నారు ఇప్పుడు. 1993లో రూ. 40 లక్షలు అయిందని ఒప్పుకున్నారు. దీనిని విచారణ జరిపిస్తామని చెప్పారు. వరుసగా లక్షల రూపాయల సొమ్ము గల్లంతు అవుతోంది కనుక మీరు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారి చేత కాకుండా ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారిచేత విచారణ చేయిస్తారా? విచారణ చేయించడంవల్ల ఇన్ని లక్షల గల్లంతు పదే పదే ఎందుకు అవుతున్నది తెలుస్తుంది. 1990లో జరిగింది, 1993లో జరిగింది. సంవత్సరానికి మీరు మొత్తం ఎంత విలువ కలిగిన ఆకు సేకరిస్తున్నారు, ఎంత ఆదాయం వస్తున్నది? ఆ వచ్చే లాభాలను గిరిజనులకు పంచి ఇవ్వడానికి ఏర్పాటుచేస్తారా?

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- మంత్రిగారు శెలవిచ్చారు కాబట్టి నేను అడగదలచుకొన్నాను. అది ఏమిటంటే ఇప్పుడు ఈ పేదవారు సేకరించేటటువంటి తునికాకుకు ఒక ప్రత్యేకమైన సొసైటీ ఏర్పాటుచేస్తారా? గవర్నమెంటుకు నష్టం రాకుండా ఉండేదానికి సొసైటీకి అప్పగించడానికి, పేదవారి బాగోగులకొరకు సొసైటీ ద్వారా అది సేకరించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి· పురుషోత్తమరావు (సిర్‌పూర్):- తెలంగాణా ప్రాంతములో అదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలో 75 పైసలు, ఖమ్మంలో 85 పైసలు ఎందుకు తారతమ్యం బీడీ ఆకు కట్టకు?

Mr. Speaker:- This need not be answered. గల్లంతుకు సంబంధించిన సప్లిమెంటరీ రాఘవరెడ్డిగారు, రాజేశ్వరరావుగారు అడిగారు·

డాక్టర్ పి· జగన్మోహన్‌రావు:- పెద్దలు రాఘవరెడ్డిగారు అడిగిన దానికి సమాధానం చెపుతాను· ఈ విధంగా జరిగిందని ఒకసారి చెప్పినప్పుడు ఎవరయితే పోయి ఎంక్వయిరీ చేసి వచ్చారో వారు చిత్తశుద్ధితో ఉన్నట్లు మాకు అర్థం అవుతోంది· అందులో ఏమీ అవకతవకలు లేవు· మాకు అయితే మాత్రం అధికారి మీద లేదు· పెద్దలు, ప్రజాప్రతినిధులు అనుమానాలు ఉన్నాయి అంటే తప్పకుండా మీరు ఇచ్చిన సలహాను పరిశీలిస్తాను· ఒకవేళ ప్రతి సంవత్సరం ఇటువంటిది జరుగుతోందని అంటే వారి యొక్క సలహాను పరిశీలిస్తానని మనవిచేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:- బీడీ ఆకు రేటు భేదం····

డాక్టర్ పి· జగన్మోహన్‌రావు:- భద్రాచలములో ఉన్నటువంటి దానిలో - బీడీ ఆకుల సేకరణలో చాలా వేరియబుల్స్ ఉన్నాయి· ఆకు మంచిది అయి ఉండాలి· సామాన్యంగా ఒక ఆకు ఒక బీడీ మినిమమ్· కాని భద్రాచలం ఏరియాలో ఒక ఆకు రెండు మూడు బీడీలు తయారుచేసే అవకాశం వుంది· ఆకులు చాలా పెద్దవిగా వుంటాయి· అక్కడ ఉన్న గిరిజనులు మాత్రము చాలా స్వచ్ఛముగా ఒక వంద ఆకులు ఒక కట్టగా చేసినప్పుడు వారి కట్టలలో ఎప్పుడూ షార్ట్‌ఫాల్ రాలేదు ఇంతవరకు· కాబట్టి వారికి 5 పైసలు ఆనవాయితీగా మొదటి నుంచి వస్తున్నది·

మిస్టర్ స్పీకర్:- ఆకు మంచిది అయితే అది క్లాస్ ఆకు, మంచిది అయితే వేరే రేటు····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మంత్రిగారు ఇచ్చిన ఆన్సర్ అంతా మోస్ట్‌లీ 90కి సంబంధించినది· తరువాత కొంతవరకు ఇచ్చారు· షోకాజ్ నోటీసులు 153 మంది ఆఫీసర్స్‌కి ఇచ్చారు· 63 సెక్షన్ ఆఫీసర్స్‌కి, 89 రేంజ్ ఆఫీసర్స్‌కి ఇచ్చారు· ఈ సెగ్రిగేషన్ పేరిట కంట్రాక్టర్స్‌తో కుమ్మక్కవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కోటి రూపాయల నష్టం వస్తోంది· వస్తున్నప్పుడు షోకాజ్ నోటీసులు ఇచ్చారు· ఆ ఆఫీసర్స్‌ను మీరు సస్పెండ్ ఎందుకు చేయరు? మీరు ఫారెస్ట్స్‌ను రక్షించుకోవాలంటే వారికి ఒక షాక్ ట్రీట్‌మెంట్ మీరు ఇవ్వకపోతే లాభం లేదు· గతములో తెలుగుదేశం పార్టీ ఇచ్చినటువంటి జి·ఓ·లు మీరు మంచి ఉద్దేశముతో అబేయన్స్‌లో పెట్టినప్పటికి ఎంతోమంది సామిల్లర్స్ కాని అన్‌సోషల్ ఎలిమెంట్స్ కాని ఫారెస్ట్ అంతా నాశనం చేస్తున్నారు· దీని గురించి ఇప్పుడు క్లియర్‌గా ఎక్స్‌పోజ్ అయినప్పుడు, మీరు కూడా కొంత ఒప్పుకున్నప్పుడు ఈ ఆఫీసర్స్‌ను

ఎందుకు సస్పెండ్ చేయరు. It has been clearly established that they are responsible for these heavy losses. కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం అయిపోయింది. దాని మీద ప్రైమఫేసి కేసు ఉన్నప్పుడు మంత్రిగారు వీరిని ఎందుకు సస్పెండ్ చేయరు?

డాక్టర్ పి. జగన్మోహన్‌రావు:– ఈ సబ్జక్టు కాకపోయినా గౌరవసభ్యులు డీవియేట్ అయ్యారు. Because he has gone on record, I will also have to go on record. వారు చెప్పినటువంటిది సామిల్స్‌ది అబెయన్స్‌లో మేము పెట్టినది వాటి సవరణల కోసం. ఆ సవరణలు జరిగిపోయాయి. 1.4.94 నుంచి మేము వాటిని అమలు చేయబోతున్నాము చిత్తశుద్ధితో. వాటిని పరిశీలించిన తరువాత సవరణలు వచ్చాక వారిని చూడమంటున్నాను. ఆ తరువాత వారు ఏ నింద వేసినా నేను భరిస్తాను. ప్రైమఫేసి కేస్ ఉందన్నారు; సస్పెండ్ ఎందుకు చేయలేదన్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సెంట్రల్ గవర్నమెంటు, స్టేటు గవర్నమెంట్ ఫారెస్ట్స్ విషయములో ఇంత విజిలెంట్‌గా ఉంటున్నప్పుడు, వారిని ఎందుకు సస్పెండ్ చేయలేదు.

Dr. P. Jagan Mohan Rao:– As per rules, we will take action.

## పంచాయతీరాజ్ శాఖలో ఇ.ఇ.ల పదవుల ఖాళీలు

217–

*9476–(కె)– సర్వశ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి), టి. సీతారాం (ఆమదాల వలస), ఎస్. వేణుగోపాలచారి (నిర్మల్), పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల), ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్), ఎన్. యతిరాజారావు (చెన్నూర్), ఎ. మాధవరెడ్డి (భువనగిరి), పి. అశోక గజపతిరాజు (విజయనగరం), బి. సత్యనారాయణమూర్తి (పరవాడ), ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం):– పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పంచాయతీరాజ్ శాఖలో ఈనాటి వారకు ఖాళీగా వున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పదవుల సంఖ్య ఎంత;

(ఆ) గత మూడు సంవత్సరాలుగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ప్రమోషన్లు ఇవ్వక అపరిష్కృతంగా వుంచిన విషయం వాస్తవమేనా;

(ఇ) ప్రమోషన్ను పొందిన వారియొక్క నేరుగా రిక్రూట్ అయిన వారియొక్క ఉమ్మడి సీనియారిటీ జాబితాను ప్రమోషన్లకై పరిశీలన నిమిత్తం తయారుచేసినారా; .

(ఈ) ఖాళీలను భర్తీచేయుటకు ప్రభుత్వం యోచిస్తుందా; అయినచో, ఎప్పుడు?

పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి):- (అ) 36.

(ఆ) అవునండీ.

(ఇ) అవునండీ. డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల జోనలు సీనియారిటీ జాబితాలను 8.2.1993 తేదీగల మెమో.నెం.104438/సిబ్బంది-III/88-39లో ప్రభుత్వం ప్రచురించింది. సదరు జోనలు సీనియారిటీ జాబితాను ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునల్ 4.3.93 తేదీ ఓ.ఎ.నెం.1132, 22/93 గల తమ ఉత్తరువులో సస్పెండు చేసింది.

(ఈ) అవునండీ. ప్రచురించిన సీనియారిటీ జాబితాపై వివాదం ఏర్పడింది. ఈ విషయంలో వివిధ కోర్టు తీర్పులు కూడ అందాయి. అందుచేత, అన్ని విషయాలను పరిశీలించిన తరువాత అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు/డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఇంటర్-సె-సీనియారిటీని ఖరారుచేసి, తమ సిఫారసులు అందచేసే నిమిత్తం ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటుచేసింది.

శ్రీ కె. విద్యాధరరావు:- అన్‌ఫార్చునేట్‌గా ఈ పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ప్రమోషన్స్ ఏ విధంగా కాలయాపన అవుతోందో మీ డిపార్ట్‌మెంట్, లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్ కూడా కనికరించే విధానం కనపడడం లేదు. నాకు మీరు అడ్మిట్ చేస్తూ ఒక క్వశ్చనేర్ పంపించారు. ఇందులో నేను అడిగింది - Please see bit (b) whether it is true that for past three years promotins of Dy. Executive Engineers as Executive Engineers... But in the answer they say two years. మీరు ప్రింట్‌చేసిన క్వశ్చనేర్‌లో 2 ఇయర్స్ అని వచ్చింది. ఇక మంత్రిగారి సమాధానంలో 36 వేకెన్సీస్ అన్నారు. నేను ఒక్కటే అడుగుతున్నా - If there are only 36 vacancies how is it that 57 Dy.E.Es. have been kept as incharge E.Es. from 8.3.1994? 8.50 ఉ.

Mr. Speaker:- You asked for three years, we also sent the same question, but the P.R. Department has given for two years.

Sri K. Vidyadhar Rao:- In the cyclostyled copies of Question & Answer supplied by Panchayati Raj Department, even

in question (b) they have said two years. 2 ఇయర్స్ అని మంత్రిగారు మాకు ఇచ్చిన రిప్లయిలో ప్రింట్ అయింది. అంతేకాక 36 మందికి ప్రమోషన్స్ ఇచ్చారని మంత్రిగారు చెపుతున్నారు. కాని I would like to ask when there are only 36 vacancies, how could you make 57 as incharge E.Es. That is my first question. మీరు ఒక్కవైపునేమో 36 వేకెన్సీస్ ఉన్నాయని చెప్పి మరో వైపేమో 57 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను 8.3.94 నుంచి ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పెట్టారు. ఖాళీలేమో 36, ఇన్‌ఛార్జ్‌గా ఉన్నవారేమో ఎక్కువ మంది. ఇది ఎలా జరిగిందో చెప్పాలి. ఇక రెండవది ఇంటర్-సె-సీనియారిటీని ఫిక్స్‌చేశాము కాని అందులో తేడాలు వచ్చాయని అభ్యంతర పెట్టారని చెప్పారు. ఇన్‌ఛార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌గా పెట్టడానికి There is a system which you call as 'quota system'. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ఏర్పడినప్పుడు కోటా సిస్టంకూడా ఏర్పాటుచేస్తూ జి.ఓ. స్పష్టంగా ఇచ్చారు. డైరెక్ట్ రిక్రూటీస్‌కు, ప్రమోటీస్‌కు కోటా ఫిక్స్ చేస్తూ జి.ఓ. ఇచ్చారన్నది స్పష్టం. There is a quota system when the Department was established. Is it a fact or not? ఆ పరిస్థితులలో మీరు ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పెడుతూ ఒక కమిటీని ఏర్పాటుచేసి రెండు వారాలలోగా కమిటీ వారు సీనియారిటీస్ ఫిక్స్ చేయాలన్నారు. ఒకవైపు కమిటీని ఏర్పాటుచేసి రెండు వారాలలోగా సీనియారిటీని ఫైనలైజ్ చేయాలని ఆదేశాలు ఇచ్చి డైరెక్ట్, ప్రమోటీస్ వారి అభ్యంతరాలేమైనా వుంటే తెలియచేయాలని 4.3.94న వారికి లెటర్ ఇస్తే వారు 7.3.94 న వారి అభ్యంతరాలు తెలియచేసారు. మీరు 8.3.94న 57 మందికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌కు ఇన్‌ఛార్జ్‌గా అవకాశం ఇచ్చారు. అయితే అందులో ఒక్క ప్రమోటీకి అయినా స్థానం కల్పించారా? 36 ఖాళీలు ఉంటే 57 మందిని ఇన్‌ఛార్జ్‌గా ఎట్లా పెట్టారు? డైరెక్ట్ రిక్రూటీస్‌కు, ప్రమోటీస్‌కు మీరు ఇంటర్-సే-సీనియారిటీ లిస్టును తయారుచేస్తే వారు అభ్యతంరం తెలపడంవల్ల మీరు సస్పెండ్ చేయించారు. అయినప్పటికి మీరు ఇన్‌ఛార్జ్‌గా పెట్టినప్పుడు డైరెక్ట్ రిక్రూటీస్‌కు, ప్రమోటీస్‌కు జి.ఓ.లో ఏదైతే రేషియో ఫిక్స్ చేశారో దాని ప్రకారం కాకుండా ప్రమోటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌నే ఇన్‌ఛార్జ్‌గా పెట్టారు, అలా ఎందుకు చేశారు? ఇకపోతే కోర్టుల జడ్జిమెంట్స్ ఉన్నాయన్నారు. Hone'ble Minister for Panchayati Raj Speaks about constitutional bench judgement. In the case of Maharashtra there was a judgement delivered by Supreme Court. Six months after this there was another judgement, where it is clearly held that wherever quota system exists, it should be followed. అని చెప్పి సుప్రీంకోర్టు బెంచి కూడా ఇచ్చిన తీర్పు ఉంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు 57 మందికి ప్రమోషన్స్ ఇచ్చారన్నారు. 57 మంది కాదండీ. 58 మందికి ఇచ్చామని మనవిచేస్తున్నాను. 58 మందికి ప్రమోషన్స్ ఇవ్వడం కాదు - that arrangement is only an adhoc arrangement. అని కూడా మనవిచేస్తున్నాను. 36 ఖాళీలు వుంటే 58 మందిని ఇన్‌చార్జ్‌గా

ఎలా నియమించారన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీర్స్ వేరే డిపార్టుమెంట్‌లలో కూడా డెప్యూటేషన్‌పై ఉన్నారు కాబట్టి ఆ వేకెన్సీలను కూడా దృష్టిలో పెట్టుకొని ఇవ్వాలనుకోవడం వల్ల ఈ ఫిగర్ వచ్చిందని మనవిచేస్తున్నాను. పోతే గౌరవ సభ్యులు కోర్టు తీర్పుల గురించి అడిగారు. అధ్యక్షా, తమద్వారా అందరికీ మనవిచేసేది ఏమిటంటే this has got a chequred history. ఎన్నోసార్లు ఈ విషయంలో అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు పోవడం, సుప్రీం కోర్టుకు పోవడం, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ వారు ఆర్డర్ పాస్ చేయడం, ఇందులో ఫీడర్ సర్వీస్ అయిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పోస్టుల నుంచి డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ప్రమోషన్ వస్తుందనేది గౌరవ సభ్యులకు తెలుసు. ఇందులో నిగూఢీకృతమైన అంశం ఒకటి ఉంది. అదేమిటంటే టెస్టులన్నీ మొదటే కండక్ట్‌చేశారు, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ చేశారు, ఇవన్నీ ఎప్పుడో జరిగిపోయాయి. ఈ విషయాలన్నీ అంటే డైరెక్టు రిక్రూటీస్‌కు ఇవ్వాలా, స్పెషల్ క్వాలిఫైయింగ్ టెస్టు వారికి ఇవ్వాలా, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఇవ్వాలా అనే పలు విషయాలలలో తర్జనభర్జనలు జరిగి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ జడ్జిమెంట్స్ వచ్చాయి. అయితే వాటన్నింటినీ చెప్పి నేను సభా సమయాన్ని తీసుకోదలచుకోలేదు కాని recently there was a judgement of Supreme Court that was in S.L.C. No.5878 of 87, judgement was delivered on 16.7.93. In this whole issue has been clenched. On this basis a list has been asked to be prepared. I must take the House into confidence. చాలా కాలంగా ఒక దురదృష్టకరమైన పరిణామం ఉంది. చాలా కాలంగా అంటే పది సంవత్సరాలపైబడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌కు ప్రమోషన్ అంటూలేదు. జూనియర్‌మోస్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఇన్‌ఛార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌గా ఉంటూ సీనియర్ డిప్యూటీ ఎగ్జికూట్యివ్ ఇంజనీర్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌గానే ఉంటూ – a sort of heart-burning has been created which I want to remove. నేను చాలా ఇబ్బందుల్ని ఎదుర్కోవలసివచ్చింది. ఒక్కొక్క డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మూడు, నాలుగు డివిజన్లకు ఇన్‌ఛార్జ్‌గా ఉంటూ సూపరింటెండింటింగ్ ఇంజనీర్లకంటే ఎక్కువ స్థాయిని అనుభవిస్తున్నారు. ఇంకా లోతుకుపోతే చాలా విషయాలు చెప్పవలసి వస్తుంది కాబట్టి నేను చెప్పదలచుకోలేదు. ఎందుకంటే కడుపు చించుకొంటే కాళ్లమీద పడుతుంది. కాని పరిస్థితి బాగాలేదు. అందువల్ల కొన్ని నార్మ్స్ ఎడాప్ట్‌చేశాం. nowhere any D.E.E. should be kept incharge as E.E. Only an E.E. must hold charge of E.E., otherwise a S.E. must take charge. కొందరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నచోట నేను వాళ్లను టచ్ చేయాలంటేనే ఇబ్బంది అయింది. ఎంతోమంది శాసన సభ్యులు, ప్రతిపక్ష నాయకులుగానే, ప్రతిపక్ష సభ్యులుగానే, మా పార్టీ శాసనసభ్యులు గానే, మంత్రులుగానే – ఇలా చాలామంది వీళ్లను తీయవద్దు, వీళ్లను తీయవద్దు అని వత్తిడి తెచ్చారు, ఆఖరికి పార్లమెంట్ సభ్యులు కూడా నామీద వత్తిడి తెచ్చారు. అయినా

అయినా నేను ఈఎల్ట్ కాలేదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. It has come to my notice that these E.E.s holding charge for the last 3-4 years want to see that promotions to others are not given. So, I was waiting for supreme court judgement. Accordingly, I have constituted a Committee consisting of :(1) Dhananjayudu, (in Irrigation Department) who is considered to be an expert in service matters. (2) Engineer in Chief. (3) Commissioner P.R. ఈ ముగ్గురితో ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేశాను. They are doing it. It is taking into consideration all the judgements, and preparing a list accordingly and act. నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను, ఎట్టి పరిస్థితులలోనూ ఎవరినైనా పైకిచేపియడం గానీ, క్రిందికి చేయడం గానీ అనే సమస్య ఉత్పన్నం కాదు. I will not allow the Department such an impression to be created. వేరేవారు ఇల్లీగల్‌గా బెనిఫిట్స్ ఎంజాయ్ చేస్తున్నారు, దానివల్ల మాకు నష్టం వచ్చిందని, గవర్నమెంట్ తీసుకొన్న చర్యలవల్ల నష్టం వచ్చిందని అంటే ప్లీస్ డు నాట్ ఫాల్ ఏ ప్రే టు దిస్ అని గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ఇంకో ఇష్యూ కూడా ఉంది. ఇక 58 పోస్టులలో ఎందుకు ఇన్‌ఛార్జీలుగా పెట్టామంటే రాష్ట్రంలో 6 జోన్స్ ఉన్నాయి, ఒక నార్మ్ పెట్టారు, ఈచ్ జోన్‌లో ఎన్ని వేకెన్సీస్ ఉన్నాయో జోన్‌వైజ్‌గా ఆ వేకెన్సీస్‌ను తీసుకొని, అలాగే ఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఇంజనీర్స్ వేరే డిపార్ట్‌మెంట్లలో డిప్యూటేషన్స్ ఉంటే ఆ పోస్టులను కూడా తీసుకొని జోన్‌వైజ్ సీనియారిటీ లిస్టులు తయారుచేయమన్నాం. Shortly, all steps will be taken, once the report is submitted. I will fix the time before the end of April, and we will be able to
9.00 ఉ. complete the process according to judgements. అక్కడ జోనల్‌వైజ్ సీనియారిటీ ఫిక్స్ చేసి, ప్రిపేర్ చేసి సీనియర్ పీపుల్‌ను పెట్టాలని చెప్పడం జరిగింది. వేరే చెప్పలేదు. ఇంపార్షల్‌గా వ్యవహారం చేయడంతో 58 మందిని అడ్‌హాక్‌గా పెట్టాము తప్ప - Shortly, regular promotions will be taken up.

శ్రీ కె. విద్యాధరరావు:- ఒకసారి ఆలోచించండి? On the face of it the answer seems to be partial. In the Panchayati Raj Department, there is a 'quota system' between direct recruits and departmental promotees. When there is a clear-cut rule of quota system is there, ఇవాళ 58 మందిని అడ్‌హాక్ ఇన్‌చార్జీలుగా పెట్టారే అందులో ఒక్కరు కూడా డైరెక్టు రిక్రూటీస్ లేరు. జోనల్ సిస్టమ్ అన్నారు. It is a mixture of direct recruits and promotees. మీరు ఇంటర్ సీనియారిటీ లిస్టు ప్రిపేర్‌చేశారు. సిక్సు జోన్స్ - జోనల్ సీనియారిటీ లిస్టు - There are so many judgement about seniority list. సీనియారిటీలో హార్టు బర్నింగ్ వున్నది అన్నారు. Junior-most is incharge so seniors feel heart burning.

మీరు కోటా సిస్టమ్ ప్రకారం - What is the judgement you have quoted. It has nothing to do with quota system or seniority or recruitment. It is only about special recruitment. అయినప్పుడు, మీరు 57 మందిని అడ్‌హాక్ ఇన్‌ఛార్జిలుగా పెట్టారన్నారు. It is not only in Panchayati Raj Department, but in all other Departments also. నేను క్వశ్చన్ అడిగిన తరువాత, యివాళ పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో 37 మంది వుండగా, డెప్యూటేషన్ ఫ్రం అదర్ డిపార్టుమెంట్సు నుంచి 20 మంది అని ఇన్‌ఛార్జిగా పెట్టారు - అంటే, అడ్‌హాక్‌గా I would like to know from the Minister, why there are so many incharge. It is because many people have gone on deputation to other Department. There are 57 vacancies in Panchayati Raj Department itself. మీకు ఒక ప్రక్క కోటా సిస్టమ్ వున్నది. ఒక ప్రక్క ఇంటర్-సె-సీనియారిటీ లిస్టు ప్రిపేర్ చేశారు. మా అభిప్రాయం ప్రకారం there is injustice to direct recruits ఆ బేసిస్ మీద, కోటా సిస్టమ్‌లో యివ్వకుండా కేవలం ప్రమోటీస్‌కే యివ్వడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. సమాధానం చెప్పాలి. మూడేళ్ళపాటు వెకెన్సీస్ వున్నాయి. ఇన్‌ఛార్జిగా పెట్టాలని ఆలోచన ఇంతకుముందు రాలేదు. సడెన్‌గా టు వీక్స్‌లో - మీరు సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చాక రిపోర్టు యివ్వాలని, టు మంత్స్‌లో చేశారు. ఇన్ని సంవత్సరాలు జరగంది యీ సీనియారిటీ ఫిక్స్ చేసి ఎట్లా యిచ్చారు? ఓన్లీ ఫర్ ప్రమోటీస్. There is a 'planned action' that is taken by the Department. హార్టు బర్నింగ్ డిపార్టుమెంటులో ఎందుకు క్రియేట్ చేయడం? కోటా సిస్టమ్ ఎందుకు మెన్‌టెయిన్ చేయడం లేదు ఎందుకు? ఓన్లీ ప్రమోషన్స్‌కు ఎందుకు యిచ్చారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవ సభ్యులు, ఇన్ని ఏళ్ళుగా లేనిది యిప్పుడు ఎందుకు తొందర వచ్చింది అన్నారు. అధ్యక్షా, ఎడ్మినిస్ట్రేషన్‌లో ఎన్నో ప్రాబ్లమ్స్ వుంటాయి. అయాం నాట్ సపోజ్డ్ టు టెల్ ఆల్ దోజ్ థింగ్స్. అందుకు, మొదటనే మనవి చేశాను. కడుపు చిముంకుంటె కాళ్ళ మీద పడుతుందని. 10 ఏళ్ళుగా ప్రమోషన్ లేక ఒకేచోట వున్నవారిని తీసేసి అడ్‌హాక్ ఇన్‌ఛార్జి తీసుకువచ్చి, ఎవరికి కూడా యిబ్బంది కలుగకుండా - ఐ హావ్ అడాప్టెడ్ నారమ్స్. జోనల్‌వైజ్‌గా వెకెన్సీస్ చూపమన్నాను. ఎన్ని వేకెన్సీస్ వస్తాయో జోనల్‌వైజ్‌గా ఆ పద్ధతిలో ఎవరు సీనియర్ వున్నారు చెప్పాను తప్ప, దాంట్లో ఎలాంటి పొరపాటుగాని, డీవియేషన్ గాని జరగలేదు. యిది కాకుండా తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేసేదేమిటంటే, Judgements of various courts are there - Administrative Tribunal, High Court, Supreme Court. రెండుపర్యాలు జడ్జిమెంటు యిచ్చింది. కొన్ని కాన్‌ఫ్లిక్ట్‌గా వున్నాయి. Last judgement of the Supreme Court clinches the issue on all matters. The matter is left to the high level committee. Accordingly, it will be given. యీ డైరెక్టు రిక్రూట్‌మెంట్స్ గాని, ప్రమోటీస్‌గాని, ఎస్.క్యూ.టి. వారు గాని లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ వారు గాని వాటికి సంబంధించిన జడ్జిమెంట్లు వున్నాయి.

పరిశీలన చేసిన తరువాత క్రమంగా ప్రమోషన్స్ వస్తాయి. డి.పి.సి. విల్ బి కన్వీన్డ్. ఎలాంటి అన్యాయం చేయడం జరగలేదు. ఎవరికి అన్యాయం చేయడానికి ఎట్టి పరిస్థితుల్లో సిద్ధంగా లేము.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను కోటా సిస్టమ్ ఇంప్లిమెంటు చేయలేదు అంటే సమాధానం చెప్పలేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- కోటా సిస్టమ్ అనేది లేదు. దీంట్లో అడ్హాక్ అరేంజ్మెంట్ చేశామని నేను చెప్పాను. అడ్హాక్ అరేంజ్మెంట్లో జోనల్వైజ్గా వెకెన్సీస్ తీసుకుంటాము. జోనల్ సీనియారిటీ తీసుకున్నాము. దాని ప్రకారం ఇన్ఛార్జి పెట్టాము. అంతకు మించి ఏమీ లేదు. Do not fall in the trap of those who have been financing to stall this process. I appeal to co-operate. These people have financed since ten years to see that promotion is not given.

మిస్టర్ స్పీకర్:- లాభం ఏమివున్నది దీంట్లో - కోటా సిస్టమ్లో....

Sri K. Vidyadhar Rao:- On the one hand you have issued a G.O. in the Department. Whatever posts of DEEs 35 will be by direct recruitment, and the remaining by promotion. Now all of a sudden you say that there are no seniors in direct recruits - only promotees are there. It is a simple question of one plus, which makes two but not three. 57 మందికి అడ్హాక్గా మీరు కేవలం ప్రమోటీస్కు పోస్టులు ఇచ్చి అందులో ఒక్కరికి కూడా డ్వెరెక్టు రిక్రూట్స్లో సీనియర్ లేడా? ఒక్కరికి కూడా ఇన్ఛార్జి యివ్వకపోతే - Is it not the partiality of Panchayati Raj Department. 57 are only promotees. Let the Chief Minister clarify. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఫిలప్ చేయాలని మీరు జీవో యిష్యూ చేశారు. ఇవాళ, ఒక్కరు కూడా డ్వెరెక్టు రిక్రూటీస్లలో ప్రమోటీస్ లేరా అండి?

మిస్టర్ స్పీకర్:- 10 సంవత్సరాల నుండి పెండింగు పెట్టి - జీవో యిచ్చి ప్రమోషన్స్ యిస్తే పొరపాటా?....

శ్రీ కె. విద్యాధరరావు:- పొరపాటు అనడం లేదు. క్వశ్చన్ చేయుడం లేదు. రెండు వారాల్లో సీనియారిటీ ఫిక్సు చేశామన్నారు. 57 మందిని ఇన్ఛార్జిగా పెట్టారు. 57 మందిలో ఒక్కరుకూడా డ్వెరెక్టు రిక్రూటీస్ లేరా? ఒక్కరికి కూడా సీనియారిటీ లేదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ విద్యాధరరావు ఇన్నాళ్లకు ఒక నిజమైన సత్యాన్ని చెప్పారు. One plus one is two always - it cannot be three. I am in total agreement it is only 2, whether English 2 or Telugu 2 or Roman 2. నేను చెప్పేది ఏమిటంటే, ఆ రెండును తెలుగులో ఏ విధంగా, హిందీలో ఒక విధంగా, ఇంగ్లీషులో ఒక విధంగా, రోమన్‌లో ఒక విధంగా వ్రాస్తాము. బట్ యిట్ యీజ్ ఓన్లీ టు. వారి ఆవేదన అంతా - Probably he has been informed in that way. వారు డ్యైరెక్టు రిక్రూట్స్ గురించి ప్రస్తావించారు. డ్యైరెక్టు రిక్రూటీస్, లిమిటెడ్‌రిక్రూటీస్, ఎస్.క్యు.టీ. వారికి సంబంధించిన అంశాలు కోర్టు తీర్పుల్లో కన్‌సిడరేషన్‌లో వున్నాయని చెప్పాను అధ్యక్షా. కన్సిడర్ చేస్తూ ఇచ్చిన తీర్పును దృష్టిలో వుంచుకుంటు ఫైనల్‌గా ప్రిపేర్ చేయవలసిన ఆవశ్యకత వున్నది. What all has been done is on the basis of some norms. మరల వీట్ని కోర్టుకు పోవడానికి స్కోప్ ఇవ్వకుండా కనీసం అడ్‌హాక్ అరేంజ్ మెంట్స్ చేస్తూ టిల్ ద ఫైనల్ లిస్ట్ యీజ్ ప్రిపేర్డ్ అని అడ్‌హాక్‌గా ప్రిపేర్ చేయడం తప్ప ఎవరికి ఎలాంటి దురుద్దేశ్యం లేదు. ఏదయినా దురుద్దేశ్యం వుంటే వారికి బ్రీఫ్ చేసిన వాళ్లకు వుండవచ్చు తప్ప వేరే ఎవ్వరికి కూడా లేదని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. What is wrong? When we could not give permission on some pretext or the other for the last ten years, Dy. Executive Egineers have been holding three to four divisions. I cannot allow this to go on. There is a reason. Who are they and what they are, perhaps Sri Vidyadhar knows very well. 9.10 ఉ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒక్క సజెషన్ సర్.

మిస్టర్ స్పీకర్:- సజెషన్స్ ఇస్తే ఇబ్బంది లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- నాకు జవాబు రాలేదు. దబాయించడం తప్పితే జవాబు చెప్పడం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, అర్థం చేసుకునే వాళ్లకు నా జవాబు అర్థం అవుతుంది. అర్థం చేసుకోని వాళ్లకు నేను ఏమీ చెప్పలేను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దీనికి ఏదో ఒక పరిష్కారం కావాలి గదా?

మిస్టర్ స్పీకర్:- పరిష్కారం కావాలంటే మొత్తం క్వశ్చన్ అవర్ తీసుకుంటే పరిష్కారం అవుతుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, పరిష్కారంకొరకే చెప్పాను. విద్యాసాగర రావుగారు ఈ విషయంలో అన్ని చూడడానికి ఒక స్పెషల్ కమిటీని వేశాము అన్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పంచాయతీ రాజ్ మంత్రిగారు చెప్పిన విషయంలో ఒక్కటే మనవిచేస్తున్నాను. ఇప్పుడు విద్యాధరరావుగారి క్వశ్చన్‌కు ఆన్సర్ వచ్చిందని నేను అనుకోవడం లేదు. ఇందులో ఒక ప్రమాదం వున్నది. సాధారణంగా ఈ ఉద్యోగస్తుల మీద రిప్రజెంటేషన్ ఇచ్చినా, శాసనసభలో ఇంతసేపు చర్చించిన కొంత బాధగానే వుంటుంది. ఈ ఉద్యోగస్థుల ప్రమోషన్స్ మీద ఎం.ఎల్.ఏ.లు చర్చిస్తున్నారనే అనుమానం రావచ్చు. మంత్రిగారి బాధను నేను అర్థం చేసుకున్నాను. ప్రతి డిపార్ట్‌మెంట్‌లోను ఇదే పద్ధతి. డి.పి.సి. కూర్చున్న తరువాత ట్రిబ్యునల్ జడ్జిమెంట్ అని హైకోర్టు, సుప్రీం కోర్టుల జడ్జిమెంట్స్ అని, తరువాత సుప్రీం కోర్టు స్పెషల్ లీవు అని, ఒక చిన్న ఆర్డర్ ఇస్యూ చేసే క్లర్క్ కానీ, ఒక చిన్న ఇంజనీర్ కానీ మొత్తం చీఫ్ ఇంజనీర్‌ను, ముఖ్యమంత్రిని, మంత్రిని కన్‌ఫ్యూజ్ చేసే పరిస్థితి ఇవాళ సెక్రటేరియట్‌లో వున్నది. కాబట్టి ఖచ్చితమైన పద్ధతిని ఎవాల్వ్ చేయండి. ఆరు సూత్రాల పథకం క్లోజ్ అవుతుంది. దానిని అవకాశంగా తీసుకుని చాలా అన్యాయం జరుగుతూ వున్నది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను ఇష్టం వచ్చినట్లు అమెండ్ చేస్తున్నారు. కాబట్టి ఒకటి సజెస్ట్ చేస్తున్నాను. విద్యాధరరావుగారు అన్న ఈ అంశంతో బాటు మిగతా దానికి ఒక పాలసీని ఎవాల్వ్ చేయండి. ఎప్పటికి ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీం కోర్టు మీద ప్రభుత్వం డిపెండ్ కాదల్చుకుంటే ప్రమోషన్స్ ఏమీ జరగవు. కాబట్టి నేను మనవిచేసేది అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్‌లో ఒక భాగంగా ముఖ్యమంత్రిగారు దీనికి ఒక పాలసీని ఎవాల్వ్ చేస్తే తప్ప న్యాయం జరగదు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో చిక్కులు వున్నాయి. దానిని గురించి ఒక మీటింగ్ పెడితే బాగుంటుంది. ఏ విషయం ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):– అనేక సంవత్సరాల నుంచి తెలంగాణా ప్రాంతంలో వున్న డెప్యూటీ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్స్ ప్రమోషన్ విషయంలో ప్రభుత్వం పక్షపాత వైఖరి అవలంభించినదని చాలా తీవ్రమైన ఆరోపణ వున్నది. ముఖ్యంగా 58 మంది డెప్యూటీ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్స్, ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్స్‌కు ప్రమోషన్ ఇచ్చే విషయంలో గౌరవ మంత్రివర్యులు మూడు రోజుల క్రితం డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీని కూర్చోబెట్టి ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్స్‌గా ప్రమోషన్ ఇవ్వడానికి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. తరువాత ఈ డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా ఇంజనీర్–ఇన్–చీఫ్ కొండలరావు ఇంజనీర్స్ అందరిని మొబలైజ్ చేసి తెలంగాణా ప్రాంతానికి వచ్చిన ప్రమోషన్స్‌ను ఆపించడం జరిగింది. మంత్రిగారు ప్రమోషన్స్ ఇవ్వడంలో చిత్తశుద్ధి ప్రవర్తించిన దాని మీద మేము అభినందిస్తున్నాము. కానీ రాజకీయపరమైన వ్యవహారలతోబాటు వాళ్లు అధిగమించి తెలంగాణా ప్రాంతంలో జరిగిన డెప్యూటీ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వడంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నది. తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నది ఆరు సూత్రాల పథకం ప్రకారం తెలంగాణా జోన్‌లో వున్న ఇంజనీర్లకు ప్రమోషన్ ఇవ్వడంలో ఈ ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుంటుందో స్పష్టమైన జవాబు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ల ప్రమోషన్స్ విషయంలో ఏమి చర్య తీసుకుంటారో తెలపాలి. అలస్యాన్ని నివారించి తెలంగాణా ప్రాంత ఉద్యోగులకు విశ్వాసం కలిగించే బాధ్యత ప్రభుత్వం పైన వున్నది.

శ్రీ కె· విద్యాధరరావు:- మీరు 58 మంది ఖాళీగా వుండకూడదని ఇన్‌ఛార్జిగా పెట్టారు· మేము కాదనడం లేదు· తప్పు లేదు· సంతోషం· కానీ హాట్ బర్నింగ్ లేకుండా కోటా సిస్టం ఎవాల్వ్ చేశారు· 37 1/2 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్, 62 1/2 శాతం ప్రమోటీస్ అని ప్రపోర్షనేట్‌గా టెంపరరీగా ప్రభుత్వం ఇచ్చిన దానిలో కూడా కొంత మంది డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కు ఇచ్చినట్లయితే ఇవాళ బాధ వుండేది కాదు గదా? ఎందుకు రూల్స్ వయొలేట్ చేశారు? తరువాత సుప్రీం కోర్టు జడ్జిమెంట్ లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ అన్నారు· అన్ని డిపార్టుమెంట్స్‌లో అన్యాయం జరిగింది కానీ ఈ పంచాయతీ రాజ్ డిపార్టుమెంట్‌లో హరిజనులకు అన్యాయం జరిగిందని 1992వ సంవత్సరంలో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది· దాని ప్రకారం 1993వ సంవత్సరంలో ఎవాల్వ్ చేసిన దానిని కాదనడం లేదు· ముగ్గురికి చేశారు· కానీ అదే సమయంలో ఇన్ని సంవత్సరాలు ఆగి కేవలం రెండు నెలల లోపలే చేశారు· అలా చేసినప్పుడు అయినా ఆ ప్రపోర్షనేట్ మెయిన్‌టైన్ చేసినట్లయితే ఇవాళ ఎవరికి ఇబ్బంది వుండేది కాదు· ఈ అనుమానాలు, రీజనల్ ఫీలింగ్స్‌కు తావు లేకుండా పోయేది· మీరు కేవలం 58 మందికి ప్రమోషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- వీళ్ల ప్రాబ్లం సొల్యూషన్‌కు ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి తమరి ఛాంబర్‌లోనో, ఎక్కడనో మీటింగ్ పెట్టి చర్చించండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు విద్యాధరరావుగారు 58 మందికి ప్రమోషన్స్ ఇచ్చి అడ్‌హాక్‌గా అరేంజ్ చేసిన దానికి అభ్యంతరం లేదన్నారు· చాలా సంతోషం· కృతజ్ఞతలు· I will tell you what the pattern we have adopted.

(అంతరాయం)

శ్రీ పి· ఇంద్రారెడ్డి:- అధ్యక్షా····

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- ప్రాంతీయ సమైక్యతా రాష్ట్రంలో ఎలా ఎవరికి న్యాయం చేస్తారో చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:- ఇదెక్కడి సమస్య· ఆయన సమాధానం చెబుతూ వుంటే చెప్పనియ్య కుండా అడుగుతారు· మీలో మీరే కోటా సిస్టం అనీ, రీజనల్ అని అడుగుతూ వుంటే సమాధానం ఎలా వస్తుంది? మీరు అడిగేది మీకే తెలియడం లేదు· ఆయన లేచి సమాధానం చెబుతూ వుంటే చెప్పనియ్యని వాళ్లుగా సిద్ధపడుతున్నారు· కూర్చోండి· ఇప్పుడు సమాధానం కూడా ఎందుకు చెప్పాలి? అవసరం లేదు· మీరే మాట్లాడుతూ వుండండి· క్వశ్చన్ అడగడం మీరే సమాధానం చెప్పడం మీరే·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రారెడ్డిగారు, 9·20 రఘుమారెడ్డిగారు వ్యక్తపరచిన ఆవేదన విషయంలో నేను వారితో మనవిచేసేది ఏ ప్రాంతానికి ఉ·

అన్యాయం కలుగనివ్వము. దీనిలో తెలంగాణా అని కానీ, రాయలసీమ అని కాని లేకపోతే కోస్తా అని కానీ ఎలాంటి అభిప్రాయభేదాలకు తావు ఇవ్వకుండా చట్టబద్ధంగా, నియమ బద్ధంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఎక్కడా ఒక్క పొల్లు కూడా ప్రక్కకు పోకుండా ప్రమోషన్స్ ఇవ్వడానికి లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ కానీ, ఎస్.క్యు.టి. క్రింద వచ్చిన సర్వీస్ కమీషన్ వాళ్ళు కానీ వీళ్ళందరికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే స్పెషల్‌గా హైపవర్ కమిటీని కాన్స్టిట్యూట్ చేశామని మనవిచేస్తున్నాను. ఇప్పటికే కమిటీ సమావేశమయింది అని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. కమిటీ ఇచ్చిన రిపోర్టును దృష్టిలో పెట్టుకుంటూ డి.పి.సి.ని పిలుస్తాము. and all the grievances of everybody including that of the direct recruitees also will be considered. Promotions will be given accordingly. Nobody will be done injustice. గౌరవ సభ్యులు విద్యాధరరావుగారు ఒక అంశంలో 10 సంవత్సరాల నుంచీ ప్రమోషన్స్ లేవని అవేదన వ్యక్తపరచిన దానితో అంగీకరిస్తూ అడ్‌హాక్ అరేంజ్‌మెంట్స్ 58 మందికి చేయడం కరెక్టు. దానికి అభ్యంతరం లేదనే దానికి నిజంగా నేను కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ 9524-ఎస్ (218).

శ్రీ కె. విద్యాధరరావు:- సర్, సర్....

మిస్టర్ స్పీకర్:- మీరు ఏదయినా ఒక నిర్ణయానికి రావాలి కానీ ఒక క్వశ్చన్ మీదనే 30 నిమిషాల సమయం తీసుకున్నా తెగదు.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను సింపుల్ క్వశ్చన్ అడిగాను.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇదే అడుగుతూ వుంటారు. కూర్చోండి. మిగతా మెంబర్స్ కాదా. వాళ్ళకు ఛాన్స్ అవసరం లేదా? మీ మనస్సులో నా మీద ఎప్పుడయితే అపోహ ఏర్పడుతుందో అప్పుడు మీ క్వశ్చన్ రానివ్వనని వుండవచ్చు. I can say this such.

శ్రీ కె. విద్యాధరరావు:- 58 మందిలో కోటా సిస్టం ఎందుకు పెట్టలేదని అడిగాను. 58 మందికి ఇచ్చినందుకు నేను ఎప్పుడు అభ్యంతరం పెట్టలేదు. మీరు ఇచ్చారు. 37 1/2 శాతం డైరెక్టు రిక్రూటీస్, 62 1/2 శాతం ప్రమోటీస్ అని డిపార్టుమెంట్‌లో జి.ఓ. ఇష్యూ చేశారు. ఆ ప్రకారమే ఇన్‌ఛార్జ్ ఆ ఒక్కరిని పెట్టివుంటే హార్టు బర్నింగ్ వుండేది కాదు. 58 మంది ప్రమోటీస్‌కే ఇచ్చారు. ఒక్క డైరెక్టు రిక్రూటీను కూడా ఇన్ చార్జ్‌గా పెట్టలేదు. It it not creating bad taste, I said. దానికి ఔను, లేక కాదు అనే సమాధానం చెబితే కూర్చుండే వాడిని. అది చెప్పరు. మేము ఏదో తప్పు అడిగామని బాధపడతారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా,....

మిస్టర్ స్పీకర్:– మీ లీడర్‌కే రిగార్డ్ ఇవ్వకపోతే ఎట్లా? మీ లీడర్ మీకు ఇవ్వాలి, మీ లీడర్ నిల్చున్నప్పుడు మీరు కూర్చోవాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, నేను మరల మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఈ అడ్‌హాక్ అరేంజ్‌మెంట్స్ విషయంలో జోనల్‌వైజ్ సీనియారిటీ తీసుకున్నాము. జోనల్ వైజ్‌గా స్క్రీనింగ్ కమిటీ ఇచ్చిన లిస్ట్ వున్నది. దాని ప్రకారం సీనియారిటీ తీసుకుని వేకెన్సీలను సీనియర్స్‌తో ఫిలప్ చేశాము. ఇది అడ్‌హాక్ అరేంజమెంట్ ఒక్కటే అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ 58 పోస్టులలో కూడా నేను చెప్పిన విషయాలు వాస్తవం. డైరెక్ట్ రిక్రూటీస్, లిమిటెడ్ రిక్రూటీస్ అనే సమస్య ఉత్పన్నం కాదు. అక్కడ సీనియర్స్ ఎవ్వరయితే వుంటారో వాళ్ళను అలాగే సీనియర్ ఒకటి, రెండు, మూడు, నాలుగు ఇలా పది వేకెన్సీలు వుంటే స్క్రీనింగ్ కమిటీ లిస్ట్ ప్రకారం మొదటి పది మందికి ఇన్‌ఛార్జిగా అడ్‌హాక్ అరేంజ్‌మెంట్ తప్ప వేరేమి లేదు. వాళ్ళు ఇచ్చిన రిప్రజెంటేషన్ మీద గవర్నమెంట్ సర్క్యులర్ ఇచ్చినది. రిక్రూట్‌మెంట్ ఇంత శాతం, అంత శాతం అంటున్నారు. ఆ ఇష్యూలో సుప్రీం కోర్టు ఇంతవరకు కొన్ని అభిప్రాయాలు జడ్జిమెంట్‌లో వ్యక్తపరిచింది. ఆ జడ్జిమెంట్‌ను దృష్టిలో వుంచుకుంటే గవర్నమెంట్ ఇచ్చిన కన్సిడరేషన్స్-They are in accordance with the Supreme Court decision. A Committee has been constituted which is doing its job already. That will consider all these aspects and it will give its report. I can assure all the Members that no injustice will be done to anybody. Strictly rules will be adhered to.

## నెల్లూరులో సహకార స్పిన్నింగు మిల్లు

*9524– శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):– చేనేత, జౌళి పరిశ్రమాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరులోని సహకార స్పిన్నింగు మిల్లు నష్టాలతో నడుస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానికగల కారణాలేవి;

(ఇ) సదు మిల్లును ఆధీనకరించే ప్రతిపాదన ఏద్వైనా ఉన్నదా?

చేనేత, జౌళి పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ పి. వీరన్న):– (అ) అవునండి.

(ఆ) యంత్రాలు చాలా పాతబడిపోయి, అధ్వాన్న స్థితిలో ఉండుట, తక్కువ వినియోగ సామర్థ్యం, ప్రతికూల మార్కెట్ పరిస్థితులు, తగినంత నిర్వహణ మూలధనం లేకపోవడం, విద్యుత్‌కోత మొదలయినటువంటి కారణాలచేత ముఖ్యంగా ఈ మిల్లులకు నష్టాలు వస్తున్నాయి

(ఇ) 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద నెల్లూరులోని జిల్లా సహకార శాఖ అధికారి విచారణ జరిపారు సదరు విచారణలో, ఈ మిల్లుకు స్వయంపోషక శక్తి లేదని నిర్ధారించి, దానిని మూసివేయడానికి చర్యలు తీసుకో వలసిందని సూచించారు

శ్రీ జె కె రెడ్డి - అధ్యక్షా, ఇది సహకార స్పిన్నింగ్ మిల్లు. మంత్రిగారు జవాబులోనే చెప్పారు Due to poor obselete condition of the machinery, adverse market conditions, lack of sufficient working capital, power cut, etc. నష్టాలు వచ్చే దానికి కారణాలు ఏమిటనేది చెప్పారు కానీ మరల ఇ లో చెప్పారు An Enquiry under Section 51 of Andhra Pradesh Cooperative Societies Act. నష్టాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారా అంటే డి సి ఓ గారు విచారణ చేసి ఆ మిల్లు మూసివేయమని రికమెంట్ చేశారనే రిప్లయ్ మాకు ఇక్కడ ఇస్తారు ఇందులో చాలా కుట్ర జరుగుతూ వున్నది నెల్లూరు టౌన్‌లో మిల్లు వున్నది ఎసెట్స్ వ్యాల్యూ బాగా వున్నది దానిని ఏదో ఒక రకంగా నష్టాల ఊబిలోకి నెట్టి ప్రభుత్వంవైపు నుంచి ఎలాంటి సహాయం అందకుండా చేసి ప్రయివేట్‌పరం చేయాలనే దురుద్దేశ్యం దీని వెనుక వున్నది దీనికి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేయాలి ఈ మిల్లు పరిస్థితి తెలుపుతూ, దీనిని పునరుద్ధరించాలని, మిషన్స్ పాతవి అయిపోయాయి అని, మోడర్నైజేషన్‌కు డబ్బు కావాలని వర్కింగ్ క్యాపిటల్ కావాలని ముఖ్య మంత్రిగారికి, మంత్రిగారికి వినతి పత్రాలు ఇచ్చాము. శ్రీలంక కాందిశీకుల కోసం కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఈ మిల్లు పెట్టడం జరిగింది. మంత్రిగారు అప్పుడు చేనేత పరిశ్రమ ఛైర్మన్‌గా వున్నారు మరల ఇప్పుడు ఈ శాఖ మంత్రిగా వచ్చారు ఈ మిల్లు పూర్వా పరాలు అన్నీ కూడా వారికి క్షుణ్ణంగా తెలుసు. తెలిసి కూడా దానిని ఎలా బ్రతికించాలనే ప్రయత్నం చేయకుండా ఈ రకమైన సమాధానాలతో మమ్మల్ని తృప్తి పరిస్తే ప్రజలు మాత్రం ఊరుకోరు దీని పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయి పునరాలోచన చేయాలి. ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు ఈ మిల్లును ప్రయివేట్‌పరం చేయము, దీని పునరుద్ధరణకు ప్రభుత్వం సహాయం చేస్తుందని ముఖ్యమంత్రిగారి నుంచి హామీ కోరుతున్నాను దయచేసి మంత్రిగారు వివరంగా సమాధానం చెప్పాలి మిల్లు పరిస్థితి అధ్వాన్నం అయిపోతోంది.

శ్రీ పి. వీరన్న (మహబూబ్‌నగర్).- అధ్యక్షా, ఇది నిజమే శ్రీలంక కాందిశీకుల కొరకు 1971వ సంవత్సరంలో 12 వేల కదుర్లతో, రూ 82 లక్షల 60 వేలతో ఈ మిల్లు స్థాపించడం జరిగింది ఆ తరువాత 1972వ సంవత్సరంలో 25 వేల కదుర్లవరకు చేయడం జరిగింది. మోడర్నైజేషన్ ఈనాటి వరకు జరగలేదు. ఎందుకంటే మధ్య, మధ్యన కొద్ది,

గోపో్ప మోడర్నైజేషన్ జరిగినా తరువాత చాలా రోజుల వరకు మోడర్నైజేషన్ చేయక మిల్లు యంత్రాలు పాతబడడం, దాని కెపాసిటీ యుటిలైజేషన్ పడిపోవడం, పర్ స్పిండల్ యార్న్ పడిపోవడం ఆ విధంగా జరిగింది. ఆ తరువాత 1990వ సంవత్సరంలో ఒక ప్రతిపాదన తీసుకువచ్చి ప్రభుత్వపరంగా డబ్బులు మంజూరుచేసి సెంట్రల్ ఫైనాన్సింగ్ ఏజెన్సీ ద్వారా ఈ డబ్బు అదనంగా వాళ్ల తరఫునుంచి మంజూరు చేయమని కోరుతూ ఆ తరువాత కొన్ని రోజులకు ఆ ఇంట్రెస్టు రేటు 11 శాతం నుంచి 20 శాతంకు పోవడం, ఆ తరువాత కాస్టు ఆఫ్ ప్రాజెక్టు పెరగడం మూలంగా వారు డ్రాపౌట్ కావడం జరిగింది. కాని ఇవాళటి వరకు కూడా డబ్బు శాంక్షన్ అయింది. పి.డి. అకౌంట్‌లో ఆ మిల్లు కోసం పెట్టడం జరిగింది. ఇప్పుడు కూడా మిల్లు క్లోజ్ చేయము, క్లోజ్ చేయడానికి ప్రతిపాదనలు ఏమీ లేవు. స్పష్టంగా వుండాలనే ఆలోచనతో ఆ డి.సి.ఒ.గారు రిపోర్టు ఇవ్వడం మూలాన జవాబు చెప్పడం జరిగింది. ఇవాళటివరకు మిల్లు నడుస్తున్నది. 1993వ సంవత్సరం డిసెంబర్ నెలలో ప్రభుత్వం వారికి ఫెడరేషన్ ద్వారా ప్రతిపాదనలు పంపడం జరిగింది. రూ. 4 కోట్లు ఇస్తే పూర్తిగా మోడర్నైజేషన్ జరగడానికి అవకాశం వున్నదని పంపిన ప్రతిపాదనలు పెండింగ్‌లో వున్నాయి. సాధ్యమయినంత వరకు ఈ కర్మాగారం నడపించడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రయత్నాలు చేస్తున్నది.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ వర్కింగ్ క్యాపిటల్ లోపం వల్ల, విద్యుత్ కోత వలన, సరైన మార్కెట్ లేనందువలన మిల్లు మూసివేయడం జరుగుతూ వున్నదని డి.సి.ఒ.గారు రిపోర్టు ఇచ్చారన్నారు. వర్కింగ్ క్యాపిటల్ అంటే ప్రభుత్వం ఇవ్వాలి. గతంలో కూడా తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఈ నూలు మిల్లులు అన్నిటికి విద్యుత్ కోత విషయంలో ఎగ్జంప్షన్ ఇచ్చి విద్యుత్ కోత లేకుండా నడిపించిన పరిస్థితి వున్నది. ఇవ్వాళ రాష్ట్రంలో ఉన్నటువంటి 9.30 ఉ.
నూలు మిల్లులన్ని కూడా పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరగడం లేదు. దీనికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఈ మిల్లును మోడర్నైజేషన్ చేయడానికి మీరు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారా? కేంద్ర ప్రభుత్వానికి 1988లో ప్రతిపాదనలు పంపితే మోడరన్నైజేషన్ చేయడానికి అంగీకరించారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి పంపి దాని ఆమోదం తెచ్చి మిల్లును లాభాలలోకి తీసుకురావడానికి మీరు ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. వీరన్న:– ఈ మోడర్నైజేషన్ కొరకు ఆల్‌రెడీ ప్రతిపాదనలు పంపించడం జరిగింది. కాని ఇవ్వాళ మెషిన్స్ పూర్తిగా పాతవి కావడం మూలాన కెపాసిటీ యుటిలైజేషన్ పూర్తిగా పడిపోయింది. ఇవ్వాళ 64.8 మాత్రమే కెపిసాటీ ఉండడం రైటాఫ్ పర్ గ్రామ్ పర్ స్పిండల్ ఉండడంల్ల అది కూడా యార్న్ యుటిలైజేషన్ కూడా పడిపోయింది. ఎందుకంటే ఆధునీకరణ చేయకపోవడంవల్ల అది నష్టాలలో నడుస్తున్నది. మోడర్నైజేషన్ కొరకు మేము చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– ఎంతసేపూ అధ్యక్షా, మీరు మంత్రులు, ఈ 5 గురు సభ్యులకే అవకాశం వస్తున్నది. సప్లమెంటరీస్‌కు మాకు అవకాశం ఇవ్వడం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారు మీరే సమయం తీసుకుని నన్ను అంటే ఎలా? ఇంద్రారెడ్డికి కూడా రాలేదు. Your floor leaders are responsible. మీరు మీ పార్టీ లీడర్సును అడగండి. ఇప్పుడు మీరు మీ నాయుడుగారిని కూర్చోబెట్టండి. వెనక ఉన్న వాళ్ళకు కూడా అవకాశం ఇవ్వాలి.

(ఇంటరప్షన్స్)

మీరు ఏమి మట్లాడుతున్నారో ఆ భగవంతునికి కూడా అర్థం కాదు. మీలో అంతా స్వార్థం నిండి వున్నారు. If anybody makes a complaint against the House....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఎవరు మాట్లాడారు. మొత్తం ఫ్లోర్ లీడర్స్, స్పీకర్‌గారు, మంత్రులు తప్ప ఎవరూ మాట్లాడ లేదు.

మిస్టర్ స్పీకర్:– మీరు మీ ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగు పెట్టుకుని కోప్పడండి. మీరు మాకు ఎందుకు ఇవ్వడం లేదని. కాని మీరు, రఘుమారెడ్డి మాట్లాడే దానిలో భగవంతుడు కూడా మెచ్చడు. మీరేమిటంటే ఫ్లోర్ లీడర్స్‌ను అడగలేక చెప్పలేక మంది మీద చెబుతున్నారు. The Speaker or the House is not at all responsible. Your Floor Leaders are responsible if they don't tell.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా 9.30 నిముషాలలో నేను మాత్రం ఒక్క సెక్షన్‌కూడా లేవలేదు. ఈ సెకండ్ లోనే లేచాను. నాకు ఏమీ సంబంధం లేదు. గంటా ఒక్కనిముషంలో ఒక్క సెకండ్ కూడా ఖర్చు పెట్టలేదు. ఇప్పుడు కూడా ఒక్క నిముషమే తీసుకుంటాను. మనసుంటే మార్గం ఉంటుంది. ఆ మనసు క్లోజ్ చేయడానికి ఉందా? లేకపోతే ఓపెన్ చేయడానికి ఉందా? ప్రభుత్వ లక్ష్యం ఏమిటో తెలిస్తే అర్థం అవుతుంది. మిల్ క్లోజ్ చేయదలచుకున్నప్పుడు పాత మెషిన్స్, ఈ భారతదేశంలో మార్కెట్ సరిగా లేదు పవర్ కట్ ఉంది, లేకపోతే పెట్టుబడి లేదు అని మామూలుగా చెప్పేది చెబుతున్నారు. దీనిని మోడర్నైజేషన్ చేయడానికి ఉందా లేదా అని ఆఖరిలో అడిగారు. కేవలం ఒక్క డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఆఫీసర్ రికమండేషన్ మీద మిల్లు క్లోజ్ చేయడానికి కావలసిన ప్రతిపాదనలు తయారుచేశారు. ఇప్పుడు రన్ చేస్తుండవచ్చు. కాని అది పర్మనెంట్‌గా రన్ చేయడానికి జె.కె. రెడ్డిగారు అడిగిన ప్రశ్న – నెల్లూరు మిల్ రన్ కావాలి. కార్మికులకు పని కల్పించాలి. ఉత్పత్తి లక్ష్యం పెంచాలి. దానిని మోడర్నైజేషన్ చేయడానికి పెట్టుబడి పెట్టడానికి ఆలోచన చేస్తారా? ఆ మిల్ మోడర్నైజేషన్ చేయడానికి, పవర్‌కట్ లేకుండా ఉండడానికి ఏమయినా సహాయం చేసి నడుపుతారా, లేదా, చెప్పండి సర్.

శ్రీ పి. వీరన్న:– మోడర్నైజేషన్ కోసం తప్పకుండా చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం. దానికి గాను రూ. 1.62 కోట్లు ఖర్చుతో దానిని రిపేర్ చేసి నడిపించేదానికి ప్రయత్నం చేస్తూ వచ్చాము. 1992లో ఐ.ఎఫ్.సి. వాళ్ళు వాళ్ళ వాటా వంతు ఇవ్వడానికి నిరాకరించడమే కాకుండా వయబిలిటీ కాకుండా ఏర్పడింది. ఇంటరెస్టు రేటు 11 శాతం నుంచి 20 శాతం పెరగడం జరిగింది. ఇవ్వాళ 20 శాతం రేటుకు ఇంటరెస్టుకు అప్పు తెచ్చి పెడితే ఆ మిల్లు

ఎన్నో స్పేసలు ఇన్వెస్టు చేసినా నష్టాలలోకి రావడం జరుగుతుంది కాబట్టి ఈ ప్రభుత్వం రూ. 406 లక్షలకు ప్రతిపాదనలు పంపింది. అది ప్రభుత్వం వారి కన్సిడరేషన్‌లో ఉంది. తప్పకుండా దానిని నడిపించాలని మోడర్నైజేషన్ చేయాలని, దానిని లాభాలలోకి తేవాలనే ప్రభుత్వ ధ్యేయం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్....

మిస్టర్ స్పీకర్:- మీరు వాళ్ల కంప్లయింట్ వినడం లేదు. విద్యాసాగర్ - మీరే అన్ని మాట్లాడుతున్నారు, మాకు ఛాన్స్ రావడం లేదు అంటున్నారు. మీ ఫ్లోర్ లీడర్స్ ఎవరయినా ఆఖరి వాళ్లకు ఛాన్స్ ఇవ్వకుండా పోతారు. ఆఖరిలో కూర్చున్న వాళ్లకు ఛాన్స్ రావాలి కదా?

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- సర్....

మిస్టర్ స్పీకర్:- వారు మాట్లాడగా మీరు లేస్తే వారేమీ అనుకోవాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇందులో ఒక కామెంట్ వచ్చింది. అది దురదృష్టం. ఫ్లోర్ లీడర్స్ ఆర్ రెస్పాన్సిబుల్ ఫర్ దిస్ అని అనాల్సి వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- అదృష్టవశాత్తు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అది అదృష్టమో దురదృష్టమో కాని - అది మా దురదృష్టం. ఫ్లోర్ లీడర్స్ మీకు మా యొక్క రెస్పెక్టివ్ పార్టీస్ చెప్పారు. ఆ లెటర్సు ప్రకారం మీరు ఫ్లోర్ లీడర్స్‌ని రికగ్నైజ్ చేశారు. ఫ్లోర్ లీడర్స్ యొక్క డెసిషన్ అధ్యక్షా, ప్రతి యొక్క పార్టీ దానికి బ్రైండ్ అయి ఉంటుంది. నా పార్టీ సభ్యులైన, సి.పి.ఐ. కాని, టి.డి.పి. కాని మరే పార్టీ సభ్యుడు కాని అంటే It is discipline in the Party, which we will look after. కాని దయచేసి మీరు మాత్రం కామెంట్ చేయకండి. Because we are not responsible. We will take care of.

మిస్టర్ స్పీకర్:- నో విద్యాసాగర్, మీ మెంబర్స్ మమ్ములను అంటే మేము ఏమి చేయాలి? వాట్ యీస్ యువర్ రెస్పాన్సిబిలిటీ?

Sri Ch. Vidyasagar Rao:- We will take action. We are not helpless. సర్, ఈ క్వశ్చన్‌లో మీరు బాగా అర్థం చేసుకున్నాక యు కెన్ గివ్ ఏ డైరెక్షన్ టు ది గవర్నమెంట్. మా బాధ ఏమంటే ఈ ప్రశ్నలో సారాంశం వచ్చిందా, లేదా ఒక్కసారి ఆలోచించాలి. ఈ మిల్లు క్లోజ్ కావడానికి రీజన్స్ జె.కె. రెడ్డిగారు అడిగారు.

మెషనరీ బ్యాడ్ కండిషన్ కాని లో వోల్టేజీ కాని, వర్కింగ్ క్యాపిటల్ కాని (అ) లో సమాధానం ఉంది. (ఇ) లో Whether there is any proposal to modernise the said Mill అంటే ఎస్ ఆర్ నో అని ఏదయినా ఇవ్వాలి కదా? I request the Hon. Speaker to persue the answer to question (ఇ). There is no answer for that. Deliberately he has taken an opportunity. ఈ క్వశ్చన్. జె.కె. రెడ్డి వేశారు కాబట్టి దానిని అవకాశంగా భావించి సెక్షన్ 51 ప్రకారం ఏ.పి. కోఆపరేటివ్ సొసైటీ యాక్ట్‌లో వున్న దాని ప్రకారం దీనిని క్లోజ్ చేయడానికి సజెస్ట్ చేశారు కాబట్టి ఆలోచిస్తామని మంత్రిగారు అంటారు. ఒకవేళ సెక్షన్ 51 అధికారం ఉంటే ఈ రోజు రాష్ట్రంలో వున్న అన్ని మిల్స్ క్లోజ్ అవుతాయి. అసలు ఇండస్ట్రీకి సంబంధించి How can Section 51 of the Cooperative Societies Act be invoked? What is this answer? అధ్యక్షా, సంబంధిత అధికారులు శాసనసభకు జవాబు ఇచ్చే ముందు సమస్యయొక్క ప్రాధాన్యత గుర్తించాలి. కాందిశీకులకు సంబంధించినది. సిలోన్ కాందిశీకులు బర్మా రీపాట్రియేట్స్ కాని కరీంనగర్‌లో స్పిన్నింగ్ మిల్స్‌లో వున్నారు. ఇవన్నీ కూడా సెక్షన్ 51 ప్రకారం ఎంక్వయిరీ ఆఫీసర్ అంటే రాష్ట్రంలో ఉన్న అన్ని మిల్స్ క్లోజ్ అవుతాయి. మీరు సెక్షన్ 51 ను ఎలా ఇన్‌వోక్ చేస్తారు? అసెంబ్లీలో చర్చ వచ్చినా మీరు అంత ఈజీగా అధికారులు కాని సంబంధిత మంత్రిగారు కాని తీసుకుంటే ఎలా? Do you want to depend upon a particular officer and want to close this? మంత్రిగారు (ఇ) కి ఇచ్చిన జవాబు సరయినది కాదు. సత్యదూరమయినది. Whether there is any proposal to modernise the said Mill? మీరు మోడర్నైజేషన్ చేస్తారా? చేస్తే ఎప్పుడు చేస్తారు? ఏ విధంగా చేస్తారు? చెప్పండి. కాని ఈ సెక్షన్ 51 భవిష్యత్తులో కార్మికులకు అన్యాయం జరుగుతుంది కాబట్టి ఈ ఆన్సర్ రీకన్సిడర్ చేయాలి. You must take action against the concerned officials who have given this answer.

శ్రీ పి. వీరన్న:- గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారం ఈ స్పిన్నింగ్ మిల్ కోఆపరేటివ్ సొసైటీ యాక్ట్ క్రింద ఉంది. కోఆపరేటివ్ యాక్ట్‌లో సిస్టం ఏమంటే ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ వస్తే ఫైనాన్షియల్ ప్రొజెక్షన్స్ ఏమయినా వస్తే, మెషినరీ అవకతవకలు జరిగినా, ఏ కార్యక్రమాల్లో అవకతవకలు జరిగినా కూడా అది 51 ఎంక్వయిరీ వేసి దానిని స్టడీ చేసి వారి నుంచే రిపోర్టు తీసుకోవడం జరుగుతుంది. దాని ప్రకారంగా ఇవ్వాళ నష్టాలలో నడుస్తున్నది. మెషినరీ కండిషన్స్ బాగాలేవు. దానివల్ల 51 ఎంక్వయిరీ వేయవలసిన అవసరం ఏర్పడింది. 51 ఎంక్వయిరీ వేసి దానిమీద రిపోర్టు తెచ్చి ఆ రిపోర్టులో అధికారులు ఇచ్చిన విషయాల్లో ఫైనాన్షియల్ ప్రొజెక్షన్ కొరకు ఫర్దర్‌గా ఎంత నడిపినా నష్టాలలో వస్తుందన్నది వారు రిపోర్టు మాత్రం ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టు ఇచ్చినంత మాత్రాన ఫైనల్ కాదు. దీనికి ప్రభుత్వం స్పందించి మోడర్నైజేషన్ కోసం రూ. 406 లక్షలకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. దానికి గాను ప్రభుత్వపరంగా వాటా ధనంగా కొంత డబ్బు ఉంది. ఆ డబ్బుని అలాగే పి.డి. అకౌంట్‌లో పెట్టడం జరిగింది. ఇప్పుడు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఐ.ఎఫ్.సి.ఐ., ఐ.డి.బి.ఐ. కాని ఇతర సంస్థలు

ముందుకు వచ్చి అప్పు ఇస్తామంటే రూ. 406 లక్షలు వాటా ధనంగా ప్రభుత్వపరంగా పెట్టి ఫైనాన్షియల్ ఏజెన్సీ ద్వారా ఆ డబ్బు శాంక్షన్ చేసి నూటికి నూరు శాతం మేము మోడర్నైజేషన్ చేస్తామని ఈ సభా ముఖంగా చెబుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– ఈ స్పిన్నింగ్ మిల్స్ విషయంలో మేము కూడా ప్రశ్న వేస్తే అడ్మిట్ కాలేదు. శ్రీకాకుళం జిల్లా నర్సంపేట – శలివాహన కోఆపరేటివ్ మిల్లుకు 1981లో భవనం వెంకట్రామరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా శంఖుస్థాపన చేసిన మాట వాస్తవం కాదా? ఒక ఆర్గనైజింగ్ కమిటీ వేసి రూ. 10 లక్షలు షేర్ క్యాపిటల్ వసూలుచేసి బ్యాంకులో డిపాజిట్ చేసినది వాస్తవం కాదా? ఇప్పటికి 12 సంవత్సరాలయింది. దీని మీద ఏం చర్య తీసుకుంటున్నారు? ల్యాండ్ ఉంది. కలెక్టరుకు మెమొరాండం పంపారు దీని గురించి. ప్రభుత్వం ఏదో ఒకటి చెప్పాలి. చేస్తారా, లేదా? చేస్తామంటే ఆందోళన చెయ్యబోయేది విరమించుకుంటారు? ప్రకటించాలి. 9.40 ఉ.

శ్రీ పి. వీరన్న:– ఈ కోఆపరేటివ్ స్పినింగ్ మిల్లుకు ప్రాజెక్టు రిపోర్టును ఆనాడే తయారు చేశాము. ఎస్.సి.డి.సి.కి ఫైనాన్స్ కోసం పంపాము. కానీ ఇంత వరకూ శాంక్షన్ చెయ్యలేదు. ఆ రిపోర్టు గురించి కావాలంటే, వారికి వ్యక్తిగతంగా పాస్ ఆన్ చేస్తాను.

శ్రీ కె.వి. నర్సిరెడ్డి (గురజాల):– మన రాష్ట్రంలో సహకారరంగంలో ఉన్నటువంటి నూలు మిల్లులన్నీ ఇంచుమించు నష్టాలతోనే నడుస్తున్నాయి. దీనికి గాను సమర్థవంతమైన అధికారులను ఎం.డి.లుగా వేసి, లేదా పర్సన్–ఇన్–ఛార్జిగా వేసి చూడవలసిన అవసరం ఉంది. మా గుంటూరు జిల్లాలో ఎడ్లపాడు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు – సత్తెనపల్లిలో ఉంది. అక్కడ కూడా నష్టాలతో నడుస్తోంది. మన రాష్ట్రంలో గల అన్ని కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లాస్‌లో నడవకుండా ప్రభుత్వం చర్యతీసుకుంటుందా? సక్రమంగా రన్ అయ్యేలా చేసి, మాడ్రనైజ్ చేసి, బాగుచేసే అవసరం ఎంతైనా ఉంది. నిపుణుల కమిటీ వేసి, లాస్‌లో నడిచే వాటిని బాగుచేయడానికి, ఇకముందు సరిగ్గా నడపడానికి అవసరమైన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ పి. వీరన్న:– గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారం అన్ని స్పిన్నింగ్ మిల్స్ నష్టాలలో లేవు. కొన్ని వున్నాయి. అందుకు కారణం ఆధునీకరణ చెయ్యలేకపోవడం వల్ల, కెపాసిటీ యుటిలైజేషన్ లేకపోవడం వల్ల నష్టాలతో నడుస్తున్నాయి. వాటిని అధిగమించి, పని చేయించే ప్రయత్నం చేస్తున్నాము. ఎఫిషియెంట్ ఆఫీసర్స్‌ని వేస్తాము. స్పిన్నింగ్ మిల్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. దాని క్రింద టెక్నికల్ ఆఫీసర్స్ చూస్తున్నారు. సాధ్యమైనంత వరకూ నష్టాలు రాకుండా చూస్తాము.

మిస్టర్ స్పీకర్:– 51 ఎంక్వయిరీ క్రింద తీసుకున్న యాక్షన్ లేదు. అది అయిపోతుంది.

శ్రీ పి. వీరన్న:— శ్రీ వెంకటేశ్వర స్పిన్నింగ్ మిల్స్ కోఆపరేటివ్ యాక్ట్ క్రిందకు వస్తుంది. దీనికి క్లోజ్ చెయ్యడం లేదు. నడిపించే ప్రయత్నం చేస్తున్నాము. ఆధునీకరణ చేసి, చెయ్యాలి. ఆ ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ జె.కె. రెడ్డి:— ఆన్సర్ రాలేదు. ఇది తీవ్రమైన సమస్య. రిప్లయ్‌లో లేదు. 51 ఎంక్వయిరీ వేశారా, ఎందుకు, మిస్‌ఎప్రాప్రియేషన్ ఉందా? దేని మీద యాక్షన్ తీసుకుంటారు? ఈ 51 ఎంక్వయిరీ ఈ రిప్లయ్‌లో రాకూడదు. మేము అడిగిన దానికి ఇర్రెలవెంట్. డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ఎందుకు పోతాడు? ఏదయినా మిస్‌ఎప్రాప్రియేషన్ ఉంటే 51 ఎంక్వయిరీ క్రింద చర్య తీసుకోవాలి. అది కాదు ఇక్కడ. మోడర్నైజేషన్‌కు సంబంధించి ఉంది. దీనికి ప్రపోజల్ ఉందా అంటే దానికి చెప్పలేదు. మంత్రిగారికి భాగస్వామ్యం ఉందేమోనని అనవలసి వస్తుంది.

మిస్టర్ స్పీకర్:— ఆ విధంగా మీరు చెప్పడానికి లేదు.

శ్రీ జె.కె. రెడ్డి:— ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చే ప్రపోజల్ గత నాలుగు సంవత్సరాలుగా ఉంది. మంత్రిగారు బలి కావద్దు. స్పష్టంగా హామీ ఇవ్వాలి. దీనిని రివైవ్ చేస్తాము, మోడర్నైజ్ చేస్తాము, ఫండ్స్ శాంక్షన్ చేస్తాము అని స్పష్టంగా హామీ ఇవ్వాలి. క్లోజ్ చెయ్యడం లేదు. ప్రయివెటైజేషన్ చెయ్యడం లేదని, నిధులు ఇచ్చి, చేస్తామని స్పష్టంగా హామీ ఇవ్వాలి. మీరు మా రెస్క్యూకి రావాలి. ఈ రకంగా రాంగ్ ఆన్సర్స్ ఇవ్వడం భావ్యం కాదు.

శ్రీ పి. వీరన్న:— 51 ఎంక్వయిరీ మిస్‌ఎప్రాప్రియేషన్‌కు మాత్రమే కాదు. సిక్‌నెస్ ఉంటే కూడా యాక్ట్ ప్రకారం ఫైనాన్షియల్ పొజిషన్ ఏ రకంగా ఉంది అనే దానికి ఎంక్వయిరీ చేస్తారు.

శ్రీ జె.కె. రెడ్డి:— డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ఎక్స్‌పర్ట్ కాదు. ఎక్స్‌పర్ట్ కమిటీని పంపమని అడిగాము.

(సమాధానం లేదు)

**అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి**

219—

*9237— శ్రీ కె.వి. నర్సిరెడ్డి (గురజాల):— గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనావృష్టి ప్రాంతాల అభివృద్ధికొరకు రెండు భారీ పథకాలను అమలు చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఇందు నిమిత్తం 3,300 కోట్ల రూపాయలను ఏర్పాటుచేయడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించిందా;

(ఇ) అయినచో సదరు పథకాలు ఏఏ ప్రాంతాలలో అమలుచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది;

(ఈ) ఆ పథకాలు ఎప్పుడు అమలు చేయబడతాయి?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీమతి ఎం. లక్ష్మీదేవి):– (అ) అనావృష్టి పీడిత ప్రాంతాల కార్యక్రమం, సమగ్ర బంజరు భూముల అభివృద్ధి కార్యక్రమం – ఈ రెండు కార్యక్రమాలు ఇదివరకే అమలులో వున్నాయండి.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె.వి. నర్సిరెడ్డి:– మన ముఖ్యమంత్రిగారు వెనుకబడిన ప్రాంతాలు, అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు సహాయం కోరి సుమారు రూ. 1200 కోట్లతో ప్పెలెట్ ప్రాజెక్టు తయారు చేశామని అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. ప్రపంచ బ్యాంకుకు నిధుల కోసం పంపడం జరిగిందా? ప్రభుత్వం ఏ విధంగా చర్య తీసుకుంటు ంది?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– ప్రపంచ బ్యాంకుతో సంబంధం లేదు. రెవిన్యూ స్పైడ్ ఉండి ఉంటుందనుకుంటాను. రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా డి.పి.ఎ.పి. స్కీము, వేస్టు ల్యాండ్ డెవలప్‌మెంట్ స్కీములు తప్ప, ప్రపంచ బ్యాంకుతో సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెం. 220 (9412) యీజ్ పోస్ట్‌పోన్డ్.

## హైదరాబాదు చుట్టూ లోపలి, వెలుపలి రింగురోడ్ల పని

221–

*9309– సర్వశ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ), వి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం), బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):– రోడ్లు, భవనాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ నగరం చుట్టూ వెలుపలి, లోపలి రింగురోడ్లకు సంబంధించిన పనులు ప్రస్తుతం ఏ దశలలో వున్నవి; అవి ఎప్పటిలోగా పూర్తి అవుతాయి;

(ఆ) సదరు పనులకు, ఇప్పటివరకు చేసిన బడ్జెట్ కేటాయింపు వివరాలు ఏవి?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. పురుషోత్తమరావు):- (అ) ఇన్నర్, ఇంటర్మీడియట్ రింగురోడ్ల నిర్మాణం తుది దశలోవుంది. వాటిని 1994 ఆకరు నాటికి పూర్తిచేయడమవుతుంది.

(ఆ) బడ్జెటు కేటాయింపుల వివరాలు ఈ విధంగా వున్నాయి:

| | కేటాయించిన గ్రాంట్లు ఇన్నర్ రింగురోడ్డు (రూ. లక్షలలో) | ఇంటర్మీడియట్ రింగురోడ్డు (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1989—90 | 12·00 | —— |
| 1990—91 | 15·00 | 25·00 |
| 1991—92 | 110·50 | 0·01 |
| 1992—93 | 245·00 | 1·00 |
| 1993—94 | 100·00 | 80·00 |
| | 482·50 | 106·01 |

9·50 ఉ. ఏది ఎట్లా వున్నా, ఈ సంవత్సరం డిసెంబరు వరకు రెండు రోడ్ల నిర్మాణం పూర్తి అవుతుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదుకు ఇన్నర్ మరియు ఇంటర్మీడియట్ రింగ్ రోడ్ల చాల ప్రాముఖ్యం గల రోడ్లు. ట్రాఫిక్ కంజక్షన్ తొలగించడానికి పై రెండు రోడ్ల నిర్మాణం చేపట్టారు. మీకు వాటిని డిసెంబరు నాటికి పూర్తి చేస్తామంటున్నారు. కాని ఓల్డ్ సిటీ ప్రాంతంలో చాంద్రాయణగుట్ట వరకు రోడ్డు బాగుంది. చాంద్రాయణగుట్ట నుండి మళ్లీ జూబ్లీ హిల్స్ వరకు వచ్చే రోడ్డులో మధ్యన గ్యాప్స్ ఉండి, రోడ్డు బాగోలేదు. జూబ్లీహిల్స్ నుండి కల్వకుర్తి రోడ్డుకు పోవాలన్నా, లేక అక్కడ నుండి కర్నూలు రోడ్డుకు పోవాలన్న ఓల్డ్ సిటీ రేచ్ కాకుండా పోవడానికి ఏ రోడ్డు అయితే చేశామో అది పూర్తి కాలేదు. దానిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? తరువాత, ఇంటర్మీడియట్ రోడ్డు కాకుండా అవుటర్ రింగ్ రోడ్డు ప్రపోజల్కూడా ఉంది. దాని గురించి సర్వే జరిపారా? కాకపోతే సర్వే ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? ఆ రోడ్డును ఎప్పుడు పూర్తి చేస్తారు? ఎందుకంటే హైదరాబాద్ నగరం చుట్టుప్రక్కల నాలుగైదు మున్సిపాలిటీలు

ఏర్పడ్డాయి· ఈ మున్సిపాలిటీలకు అవతల అవుటర్ రింగ్ రోడ్డు ఉంటే, ట్రాఫిక్ కంజక్షన్ లేకుండా హైదరాబాద్ నగరంలోకి సక్రమంగా వాహనాలు రావడానికి వీలుంటుంది· ఈ రింగ్ రోడ్ల నుండి కొన్ని వాహనాలను మాత్రమే బయట నుంచి ఎలౌ చేస్తే, హైదరాబాద్‌లో కనీసం నడవడానికి వీలుండే పరిస్థితి ఏర్పడుతుంది· హైదరాబాద్‌ను మరో కలకత్తా మాదిరిగా కాకుండా, మూడు రింగ్ రోడ్లను ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? చంద్రాయణ గుట్ట ప్రాంతంలో ఉన్న ఈ రోడ్డును ఎప్పుడు పూర్తి చేసి, కర్నూలు, మహబూబ్‌నగర్ పోయే వాళ్లకు, అదే విధంగా నాగార్జునసాగర్ నుండి డైరెక్టుగా జూబ్లీహిల్స్‌కు గానీ, ఏయిర్ పోర్టుకు గాని వచ్చే మార్గాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ టి· పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఈ ఇన్నర్ రింగ్ రోడ్డు పొడవు 52 కి·మీ· ఈ రోడ్డు ఉప్పల్ జంక్షన్ నుండి మొదలై, ఎల్·బి· నగర్, సంతోష్‌నగర్ జంక్షన్, చాంద్రాయణగుట్ట, మహదేవరపల్లి, కాటేధన్, శివరాంపల్లి, రాజేంద్రనగర్, రేతి బౌలి, మెహదీపట్నం, మాసాబ్‌టాంక్, పంజగుట్ట, ఏయిర్ పోర్టు, ప్యారడైజ్, తార్నాక, హబ్సిగూడ జంక్షన్ కలుపుకొంటూ, మరల ఉప్పల్ జంక్షన్‌ను కలుస్తుంది· ఇందులో కేవలం 9·8 కి·మీ· దూరం తప్పించి, మిగతా 46·4 కి·మీ· అంతా రమారమి నాలుగు లైన్ల వెడల్పు చేయబడింది· మహదేవరపల్లి నుండి రాజేంద్రనగర్ వరకు ఉన్న 5·6 కి·మీ· రోడ్డులో ప్రస్తుతం మిక్సింగ్ క్లీంగ్ పని జరుగుతున్నది· బహుశా జూన్-జూలై నెలల్లో పని పూర్తి అవుతుంది· నేను కూడ స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేసాను· ఆ పని పూర్తి అవుతుంది· తరువాత ఇంటర్‌మీడియెట్ రోడ్డు గురించి వారు చెప్పారు· ఆ పని కూడ జూన్-జూలై వరకు పూర్తి అవుతుంది· తరువాత అవుటర్ రింగ్ రోడ్డు గురించి అడిగారు· దాని వివరాలు తెలుసుకొని మీకు పంపిస్తాను·

Mr. Speaker:- Q.No. 222 (9545) is postponed at the request of the Minister and Member.

### రొయ్యలపై అమ్మకం పన్ను రద్దు

223-

*9558- సర్వశ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం), డి· చినమల్లయ్య (ఇందుర్తి), సి· విఠల్‌రెడ్డి (నర్సాపూర్), కె· భిక్షం (బూర్గంపహాడ్) :- వాణిజ్య పన్నుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో రొయ్యల అమ్మకంపై అమ్మకపు పన్ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానివల్ల లబ్ధిపొందే వ్యక్తుల సంఖ్య ఎంత?

వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ కుడుపూడి ప్రభాకరరావు) :- (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మన రాష్ట్రంలో రొయ్యల అమ్మకంపై అమ్మకపు పన్ను ఎంత వస్తున్నది? మత్స్య కార్మికులకు ఈ విక్రయ పన్నును మినహాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదా? మంత్రిగారు దయచేసి చెప్పుతారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- అధ్యక్షా, ఆదాయం సుమారు 10 కోట్ల రూపాయల వరకు ఉంటుంది అని అనుకొంటున్నాం. కాని జి.ఒ.ను ఫిబ్రవరి రెండవ తేదీన ఉపసంహరించుకోవడం జరిగింది. కొన్ని ఫిషర్‌మెన్ అసోసియేషన్స్ నుండి, బోట్ ఓనర్స్ ఎసోసియేషన్స్ నుండి రిప్రజెంటేషన్స్ వచ్చిన తరువాత, ప్రభుత్వం పర్చేజ్ టాక్స్ నిమిత్తం ఫిబ్రవరి 2వ తేదీన తాత్కాలికంగా స్టే చేయడం జరిగింది. బిగ్ కంపెనీ ఆపరేటర్స్ నుండి పన్ను వసూలు చేయడానికి ఆస్కారం ఉందేమో ఆలోచించమని కమీషనర్ ఆఫ్ ఫిషరీస్‌ను కోరడం జరిగింది. కారణం ఏమిటంటే, ఈ రోజు రొయ్యల ఎక్స్‌పోర్టు అన్నది గోల్డ్ మైనింగ్‌లాగా ఒక పెద్ద బ్రహ్మాండమైన బిజినెస్ జరుగుతున్నది. ఒక కిలో రొయ్యలను రూ. 400 వరకు ఫిషర్‌మెన్ దగ్గర నుండి కొంటున్నారు. వారు దానిని ప్రాసెస్ చేసి, ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. ఈ వేళ కోస్తా జిల్లాల్లో కొన్ని వేల వేల ఎకరాల్లో, నెల్లూరు జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు రొయ్యల పెంపకం చేపట్టారు. కొన్ని పెద్ద పెద్ద కంపెనీలు కొన్ని వేల ఎకరాల్లో ఈ బిజినెస్ చేస్తున్నారు. కాబట్టి అటువంటి పెద్ద కంపెనీల నుండి కొంత ఇన్‌కమ్ తీసుకోవలసిన అవసరం ఉందనే ఉద్దేశ్యంతో ఫిషరీస్ కమీషనర్‌కు రెఫర్ చేశాం. వారి దగ్గర నుండి మాకు ఇంకా రిపోర్టు రాలేదు.

Mr. Speaker:- Q.No. 224 (9256) is postponed at the request of the Member. Q.No. (9474) is postponed at the request of the Member.

(Interruptions)

I do not want to deviate from the principle. Please resume your seat.

## అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన

Mr. Speaker:- I have received a notice from Sarvasri K. Vidyadhara Rao, P. Nageswara Rao, B. Venkateswara Rao, Ibrahim-Bin-Abdullah Masquati and M. Omkar and 25 other Members for leave to move the motion of No-cofidence in the Council of Ministers. I request those members for leave being granted to rise in their seats.

(At this juncture, Hon'ble Members belonging to T.D.P., C.P.I., C.P.M., A.I.M.I.M. and M.C.P.I. stood in their seats and count was taken)

Mr. Speaker:- The Members who are in favour of leave being granted for moving the No-confidence Motion are more than 1/10th of the total membership of the Assembly. The leave is granted.

Sri K. Vidyadhara Rao:- Sir, since leave is granted permit us to move the motion.

Mr. Speaker:- No it is not necessary. B.A.C. will take decision. After the day follows the motion will be taken up.

Sri K. Vidyadhara Rao:- Sir, you see how serious the Government is about the Assembly.

Mr. Speaker:- There is procedure. I have to follow the procedure. The motion will be decided by the B.A.C. tomorrow by 11.00 a.m. Now, 304.

(At this stage several Hon'ble Members from the Opposition Benches were requesting for raising Zero-Hour matters).

I will permit the Zero-Hour if you create a good atmosphere in the House.

## సభా కార్యక్రమము

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా, మొన్న 22.3.94న పశ్చిమ 10.00 ఉ.
గోదావరిజిల్లా గణపవరం మండలం పొడ్కర్వర్రులో దాదాపు 3 వేల మందికి తక్కువ కాకుండా వుండే వెలమపేటలో వారు ఒక చిట్‌ఫండ్‌లాగా ఒక చిట్ వేసుకుని నెలకొకసారి దాని ద్వారా వచ్చే డబ్బుతో వారి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఆ పాటలో ఒకరు చీటీ పాడేరు. మరొకరు కొంత డబ్బు కట్టవలసి వుంది. నేను పాడుకున్నాను, కాబట్టి నువ్వు కట్టాల్సిన డబ్బు కట్టేస్తే బాగుంటుందని అనడంతో, మాటా మాటా పెరిగి చిన్న ఘర్షణ అక్కడ జరిగింది. ఆ ఘర్షణలో నేను కట్టేదేమిటని సొమ్ముకట్టవలసిన వ్యక్తి అన్నాడు. ఘర్షణ జరిగింది. పోలీసు స్టేషనకు వెళ్లి కంప్లయింట్ యిస్తాం కట్టకపోతే. అని వారు వెళ్లే సందర్భంలో కొందరు పెద్దమనుషులు పోలీసు స్టేషనుకు వెళ్లవద్దని, మనం కూర్చుని మాట్లాడుకుందామని అనడం జరిగింది. అలా ఆపేక, డబ్బు కట్టని వాళ్లు పోలీసుల దగ్గరకు వెళ్లి ఏం చెప్పారో గాని, కానిస్టేబుల్సు లూనా మీద మద్యం సేవించి వచ్చి, ఎవడురా డబ్బుకట్టమని డిమాండు చేస్తున్నారట, అంటే తన చేతిలో వున్న లాఠీ తీసుకుని ఒక వ్యక్తిని చితకగొట్టారు. ఫోటోలు చూడండి. తమద్వారా హోం మినిస్టర్‌గారికి పంపిస్తున్నాను. అతనిని చితకబాది, యిష్టం వచ్చినట్లు పేలుతూ ఏమీ తెలియని ఒక వైశ్య కుర్రాడిని కూడా బాదుతూ వుంటే అక్కడి స్త్రీలు కలుగచేసుకుని తెల్లవారు ఝామునే లేచివచ్చి, చెత్తకింద కొడుతూ స్వైరవిహారం చేస్తున్న అతనిని, ఇంత తెల్లవారుఝామున 3 గంటలకు వచ్చి యిలా చేయడం న్యాయం కాదని, ఉదయం వచ్చి అడగవచ్చునని అడ్డుకున్నారు. పోలీసులు ఉపయోగించిన భాష చాలా అన్‌పార్లమెంటరీగా వుంది. మీరు అంతా డిబేచర్సు. మీరు అలాగే పైకివచ్చారు. ఈ పేట సంపాదన అంతా దాని మీదే. మీ కళ్లు పైకి పోయాయి. అంటూ అతడు యిష్టం వచ్చినట్లు అవమానకరంగా మాట్లాడితే స్త్రీలంతా విజృంభించి, మొన్న 22వ తేదీ 6 గంటలకు సర్కిల్ యిన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ వున్న పోలీసు స్టేషనను ముట్టడించి రాస్తారాకో పెట్టారు. ప్రత్యేకించి ఆడవారంతా కలిసి ధర్నా చేసి అక్కడ స్థంభించేశారు. నేను మొన్న ఎవరో చనిపోతే, సభకు రాలేక, ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది. వెళ్లేక ఆ జరుగుతున్న సీను చూస్తే ఎటువంటి

అవాంతరాలు జరుగుతాయో అని నాకు కూడా అనిపించింది. మొత్తం పోలీసు స్టేషనును ముట్టడించారు. నేను సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను అడిగితే, అతను యిద్దరం కలిసి పరిష్కరించుదామని, ముందుకు పోనీయవద్దని సౌమ్యంగా చెప్పాడు. దౌర్జన్యం చేసిన వ్యక్తిని వెంటనే సస్పెండ్ చేయాలని స్త్రీలు ప్రత్యేకంగా డిమాండు పెట్టారు. అతనిని అక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ చేయడమో, లేక సస్పెండ్ చేయడమో నా పరిధిలో పూర్తిగా సహకరిస్తానని నేను మాట యివ్వడం జరిగింది. సి.ఐ., నేను కలిసి ఒప్పించి, అతనిని తీసుకొచ్చి క్షమాపణ చెప్పించడం జరిగింది. కాని సి.ఐ. అతనిని అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తానని, లేక సస్పెండ్ చేయిస్తానని అనడం చేత ఉద్యమం విరమించి మీ మీద వుండే గౌరవం కొద్దీ తగ్గారు. కాని మరల పోలీసు స్టేషనును ముట్టడించే పరిస్థితి కలగచేయకుండా వెంటనే చర్య తీసుకుని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన మాట ప్రకారం అతనిని సస్పెండ్ చేయడమో, ట్రాన్స్‌ఫర్ చేయడమో చేస్తే సోదరీమణులు సంతోషిస్తారు. ఇక ముందు ఆ పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని హోం మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- సభ్యులు శ్రీ శివరామరాజుగారు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్య తీసుకుంటాం.

శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ (సుజాతనగర్):- ఈ రోజు కడప జిల్లాలో అఖిలపక్ష నాయకత్వంలో రైతులు, కార్మికులు కష్టజీవులు మహిళలు అనేకమంది కలెక్టరు కార్యాలయం ముందు ధర్నాచేసి, వారి స్థానిక సమస్యలే కాకుండా రాయలసీమ సమస్యల పైన పెద్ద పోరాటాన్ని సాగిస్తున్నారు. ముఖ్యంగా ఘండికోట, గాలేరు, నగరి ప్రాజెక్టు ఏప్రిల్ నెలలోగా ప్రారంభించాలని, అందుకోసం బడ్జెట్ కేటాయింపులో 50 కోట్లకు తగ్గకుండా, తెలుగుగంగ పథకం ద్వారా మద్రాసుకు నీళ్ళు, సీమలోని 3 లక్షల 27 వేల ఎకరాల సాగు ఏక కాలంలో యివ్వాలని, కె.సి. కెనాల్ ఆధునీకరణ వివక్షతకు గురి కాకూడదని, కడప జిల్లాకు నిధులు పెంచి, పూర్తి చేయాలని, ఈ కోరికల సాధనకు అఖిలపక్ష పోరాటాన్ని సాగిస్తూ, ప్రజలు పట్టుదలతో దీనిని సాధించాలని వున్నారు. దీనిపైన మనవిచేసేదేమంటే, రాయలసీమలో ఆ గండికోట రిజర్వాయరు, గాలేరు నగరి కట్టినట్లయితే ఆ ప్రాంతం సుసంపన్నంగా వుండటానికి వీలుంటుంది. తిండి లేక గందరగోళంగా తయారై, గ్రామ కక్షలతో, హత్యా రాజకీయాల మధ్యన కరువు సీమగా మారిన సంగతి మీకు కూడ తెలుసు. ఈ పరిస్థితి ఎలా వుందంటే శతకోటి దరిద్రాలకు అనంతకోటి బుద్ధులన్నట్టు వుంది. నిన్నటి దాకా అక్కడ కడప, కడప అంటూ గోలగా వుంది. కడప సీమలో ఆయుధాలు, గ్రామ కక్షలు, ఒకరి తిండిని మరొకరు గుంజుకునే పరిస్థితి. ఒక పరమనెంట్ బేసిస్ మీద అక్కడ క్షామనివారణ పథకాలు ప్రారంభించి, కరువు అణచి వేయకుంటే అనేక యిబ్బందులు కలిగే పరిస్థితి వచ్చింది.

పి. నాగేశ్వరారవు:- నీళ్ళు అందిస్తే పనిపాటలలో వుండి, ఈ అరాచకాలు అన్నీ పోతాయి.

శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ:- జాతి ఉత్పత్తులలో వారిని నిమగ్నం చేయాలి. ఎడారిగా భూములను వుంచడానికి వీలు లేదు. డబ్బును కేటాయించవలసిందిగా కోరుతూ కడపలో దిగ్బంధం చేస్తున్నారు. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. రోశయ్యగారున్నారు. ఈ విషయం గురించి తీసుకోవలసిన జాగ్రత్తలకు హామీ ఇవ్వాలి. గాలేరు, నగరి ప్రాజెక్టు విషయంలో ప్రతిఏటా 10 కోట్లు అంటున్నారు గాని 10 లక్షలు కంటే ఎక్కువ ఖర్చు కావడం లేదు. సత్వరం ఈ కార్యక్రమాలను యుద్ధప్రాతిపదిక మీద అమలుపరిచి క్షామం నుంచి వారిని బయట వేయడానికి ప్రభుత్వ తపన వుండాల్సిన అవసరం వుంది. ఈవేళ పెద్ద ఎత్తున దిగ్బంధం చేసి కలెక్టరేట్ ముట్టడి జన సమీకరణ చేస్తున్నారు. నిన్న, మొన్న మనం వార్తలు చూస్తున్నాం. ఆ ప్రాంతం రణరంగంగా మారిపోవడానికి ఆర్థిక సంక్షభమే కారణం. ఈ ఆర్థిక సంక్షోభం నుంచి బయటకు వేయాలంటే వారు కోరిన గండికోట, గాలేరు నగరి ప్రాజెక్టును, అదే విధంగా 50 కోట్ల రూపాయల కేటాయింపు, తెలుగుగంగ ద్వారా మద్రాసుకు త్రాగునీరు, మొత్తం 3 లక్షల 27 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలి. ఇవన్నీ స్కీమల్‌టినీయస్‌గా ఇవ్వవలసిన అవసరం ఉంది. కె.సి. కెనాల్‌కు 10.10 ఉ.
ప్రాంతీయ వివక్షత లేకుండా, నిష్పక్షపాతంగా నిధులు కేటాయించడం లేదు. ఆ కార్యక్రమాలు చేపట్టడం లేదు. అందుకు తమద్వారా నివేదిస్తున్నాను. దయచేసి ఈ విషయంలో సానుభూతిగా ఆలోచించి ఏదయినా ప్రకటన చేస్తే వారి ఆందోళన తొలగి న్యాయం జరుగుతుందని కొంత ఉపశమనం కలుగుతుందని తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ టి. పెంచలయ్య (కోడూరు):- ప్రజలందరికీ ఇన్‌కన్వీనియంట్‌గా ఉంది సార్.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- నేను నోట్ చేసుకున్నాను. ఇరిగేషన్ డిమాండ్ చర్చకు వస్తుంది. దానికి సమాధానం చెప్పటప్పుడు గౌరవసభ్యులు రజబ్ అలీగారు చెప్పిన విషయం గురించి నేను వివరంగా మాట్లాడుతాను.

శ్రీ టి. పెంచలయ్య:- దయచేసి నాకు అవకాశం ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. లేకపోతే మీరు రాసి పంపండి.

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):- స్పీకర్ సార్, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలంలోని గొల్లవాని తిప్ప, సి.ఏ.డి. వారి ఎల్.జి. పాడు, ఎనముదుర్రు, దిరుసు మర్రు, దెయ్యాలదిబ్బ, నాయుడు పాలెం. అట్లాగే నరసాపురం మండలంలోని పెద మైను మర్రు లంక, మర్రితిప్ప, దర్భరేవు, దామనదీవి, ఎల్.బి. చర్ల, మొగల్తూరు మండలంలోని పేరుపాలెం, కాళిపట్నం, ముత్యాల పల్లి ఈ గ్రామాలలో సుమారు 10 వేల ఎకరాల బంజరు భూమిని అక్కడి బడా భూస్వాములు, వ్యాపారస్థులు, లెక్చరర్లు, రాజకీయ నాయకుల ప్రాబల్యంతో ఆ భూములను ఆక్రమించుకొని రొయ్యల చెరువులు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని చోట్ల త్రవ్వారు. అక్కడ స్థానికంగా వున్న పేదవారు కూడా ఏదో ఒకరకంగా ఆక్రమించుకొని 1కి రెండు ఎకరాలు చేసుకున్న వాళ్ల

యున్నారు. ఇది కాక గోదావరిలోని నీ లంక పెరుగుదల భూములను కూడా ఆక్రమించు కుంటున్నారు. ఈ భూమిని ఇదే విధంగా విడిచిపెడితే ఈ పదివేల ఎకరాలు ప్రభుత్వానికి దక్కదు. పేదలకు దక్కదు. కాబట్టి ఈ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని 1, 2 ఎకరాలు ఆక్రమించుకొన్న పేదవారికి హక్కు కల్పించే వారికి పంచాలి. కాబట్టి రెవిన్యూ శాఖామాత్యులు వెంటనే ఆ జిల్లా కలక్టరుకు నోటీసు పంపి ఆ భూములను కాపాడాలని, అక్కడి హరిజన, మత్స్యకారులకు, బలహీనవర్గాలకు వారు ఆక్రమించుకొన్న 1, 2 ఎకరాలకు స్వాధీనం ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.కె. బేగ్:- నోట్ చేసుకున్నాను.

**Mr. Speaker:- Please pass it on to the Minister concerned, to take action....**

**Sri M.K. Baig:- I will pass on this to the concerned Minister.**

డాక్టర్ ఆర్? రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):- సార్, ఇది హోం మినిస్టరుగారికి సంబంధించిన విషయం. అసెంబ్లీలో సగం కేసులు హోం మినిస్టరుగారికి సంబంధించినవే వుంటాయి. సభ్య సమాజం తలవంచుకొనే విధంగా ఈరోజున పోలీసు డిపార్ట్‌మెంట్ ప్రవర్తిస్తున్నది. పోలీసు డిపార్టుమెంటు మీరు తలవంచుకొనే విధంగా ప్రవర్తిస్తున్నది. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లా దౌలతాబాద్ మండలంలోని చంద్రికల్లు గ్రామం మీద పోలీసులు దాడిచేసి విచక్షణారహితంగా పురుషులను కాకుండా స్త్రీలను మాత్రమే కొట్టడం జరిగింది. 20వ తేదీ మధ్యాహ్నం వాళ్ళు తప్పతాగి డి.ఎస్.పి., సి.ఐ., ఎస్.ఐ. 15 మంది కానిస్టేబుల్స్ ఆ గ్రామానికి వెళ్ళి, గ్రామంలో వున్న పురుషులకు సెపరేట్ చేసి పారిపొమ్మని చెప్పి స్త్రీలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారి చీరలు పైకిఎత్తి ప్రైవేటు పార్ట్స్ మీద కొట్టడం జరిగింది. కొంతమంది స్త్రీలు భయానికి దాక్కుంటే, రూఫ్ పగులగొట్టి బయటకు లాక్కొనివచ్చి కొట్టడం జరిగింది. ఆ దాడిలో గాయపడ్డ వ్యక్తులు శ్రీమతి మహబూబ్ బీ 70 సంవత్సరాల ముదుసలి. శ్రీమతి చంద్రమ్మ 60 సంవత్సరాలు, చందూబాయి, స్థానిక పోస్టాఫీసు బి.పి.ఎం.గారి భార్య. ఆశమ్మ ఈమె హరిజనురాలు, గ్రామసర్పంచి భార్య. ఇంకా శ్రీమతి లక్ష్మీదేవి. ఈ విధంగా 30 మంది స్త్రీలు పోలీసు దాడిలో గాయపడ్డారు.

ఈ సంఘటన పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి అధ్యక్షా, చంద్రికల్‌లో వేణుగోపాల్ అనే డైలీవేజ్ వర్కర్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో వున్నాడు. ఒకరోజు ప్రక్క గ్రామస్థులు వచ్చి మోటారుకు పవర్ కనక్షన్ ఇవ్వమని అతనిని తీసుకువెళ్ళారు. సాయంత్రానికి అతను చనిపోయాడని కబురు వచ్చింది. గ్రామస్థులు అక్కడికి వెళితే శవాన్ని దౌలతాబాద్ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళినట్లుగా తెలిసి అక్కడికి వెళ్ళారు. అక్కడి హెడ్ కానిస్టేబుల్ శవాన్ని తీసుకువెళ్ళమని ఒత్తిడి తెచ్చి ఆ శవాన్ని వాళ్ళకు ఇచ్చిపంపడం

the same thing. During Ramzan time we were able to get little power, but immediately after Ramzan there has been power cut for about 2, 3 hours. When the people are dialing the Sub-Station people, they are not replying to them. If there is power cut proposed, there should be announcement in the newspapers that the timings of the power cut are such and that there would not be an electricity supply then, so that the people can make alternative arrangements. Even if the student try to study under the lamps, they cannot use kerosene also because it is in shortage. There are crores of mosquitoes in the City. I do not know why the Government is not taking any action. Sir, there is break-down of transformers. Sir, earlier the Power Minister was here and he gave an assurance that he would take necessary steps. But he has not taken any steps in this regard. Even now he is not available in the House. Sir, because of power cut the water pumping system is being affected. The water supply staff are saying that they are helpless and electricity supply is suddenly interrupted.

Sri M.K. Baig:- Noted, Sir.

Sri Mohd. Virasat Rasool Khan:- Why is the Power Minister not present in the House, Sir? Noted.... Noted.... Nothing will happen by that.

شری ابراہیم بن عبداللہ مسقطی (یاقوت پورہ): ۔ نرسمہا ریڈی صاحب سے گذارش ہے کہ محض الکٹریسٹی برابر سپلائی نہ ہونے کی وجہ سے پمپنگ نہیں ہورہا ہے جس کی وجہ سے پانی برابر سپلائی نہیں کیا جارہا ہے۔ اولڈ سٹی کے اندر [illegible] ہوتا ہے پانی نہیں مل رہا ہے۔

شری ڈی۔ نرسمہا ریڈی: ۔ الکٹریسٹی انجینئرس کو ہدایت دے دیئے۔

شری ابراہیم بن عبداللہ مسقطی: ۔ جہاں پر پمپنگ کا کام ہوتا ہے وہاں پر لائیٹ نہیں ہونے کی وجہ سے وہ لوگ پمپنگ نہیں کر پارہے ہیں۔ جس کی وجہ سے پانی سپلائی نہیں ہو رہا ہے۔

శ్రీ [illegible] ([illegible]):- అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఈ వర్గం కులానికి సంబంధించిన వారు చాలా గ్రామాలలో చాలా మంది వున్నారు. వారందరూ నా నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోనూ, హైదరాబాదులోనూ కూడా [illegible] [illegible] బి.సి. [illegible] ఎస్.సి.లలో చేర్చాలని కోరారు. వారిని [illegible] నుండి [illegible] వేరే [illegible] మన రాష్ట్ర ప్రభుత్వానికి లేదు, కేంద్ర ప్రభుత్వానికి [illegible] తమద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- [illegible] గారు చెప్పిన [illegible] విషయాన్ని [illegible] మంత్రిగారు నోట్ చేసుకుంటారా

శ్రీ కె. రంగారావు:- అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను.

శ్రీ కె. రత్నాకరరావు:- తమరు అడగవద్దని అన్నారు కాబట్టి కూర్చున్నాను.

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, ఇది విషాదకరమైన విషయం. హైదరాబాదు నడిబొడ్డున, అంబర్‌పేటలో 28.12.91 న జరిగిన జర్నలిస్టు గులాం రసూల్‌ను, ఆయన స్నేహితుడు విజయ ప్రసాదరావును పోలీసులు హత్య చేశారు....

Mr. Speaker:- That has already been taken into consideration.... This is Zero Hour.

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- ఒక్క నిమిషం చెప్పనీయండి. నేను నా ప్రొటెస్టును తెలియచేస్తున్నాను. విచారణ కమిటీ రిపోర్టు వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- ఏది మాట్లాడాలో, ఏది మాట్లాడకూడదో తెలియకుండా మాట్లాడితే నేను చెప్పేను. కమిటీ రిపోర్టు మీద మాట్లాడకూడదు. మీరు ఇంకొకటి రెయిజ్ చేస్తే నేను చాన్స్ ఇస్తాను. దాని మీద ప్రొటెస్టు ఉండదు కనుక మీరు తెలుసుకుని రండి. మీరు నా ఇష్టం వచ్చింది మాట్లాడతాను అంటే ఎట్లా, ఎలా చేయాలి?

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- (పోడియం వద్దకు వచ్చారు) నేను వాకౌట్ చేస్తున్నాను, నాకు ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఉండదు. బాధ్యతారాహిత్యమైన మాటలు ఎప్పుడూ కన్‌సిడర్ చేయబడవు. ఏదైనా కొన్ని సూత్రాలు ఉంటాయి. సూత్రాల ప్రకారం రాకపోతే మిమ్మల్ని నేమ్ చెయ్యాలి.

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- సూత్రాలు తప్పించి మాట్లాడలేదు నేను.

మిస్టర్ స్పీకర్:- నేను రూల్‌కు వ్యతిరేకంగా పోయినా ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాను. ఒక రిపోర్టు వచ్చింది కనుక నేను జీరో అవర్‌లో మాట్లాడతాను అంటే, I will suspend you for the total session also.... I don't mind.... దీని మీద నాకు సంబంధం లేదు.

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- చేయండి.

మిస్టర్ స్పీకర్:- ఈ రిపోర్టు వచ్చిన దాని మీద ఒక శాసనసభ్యునికి ఏది జీరో అవర్‌లో మాట్లాడాలో తెలియకపోతే ఎట్లా? నాకు లేదా సింపతీ? మీకే ఉందా?

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- మీరు ఆ రకంగా బెదిరిస్తే, బెదిరిపోయే వాడిని కాను. మీరు సస్పెండ్ చేయండి, నాకు బాధలేదు.

మిస్టర్ స్పీకర్:– నేను బెదిరించను, నేను రూల్ ప్రకారం పోతాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– నాకు ఒక్క నిమిషం ఛాన్స్ ఇవ్వండి, నేను వాకౌట్ చేస్తున్నాను. నాకు ఒక్క సెకండ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– దీనిమీద ఇవ్వబడదు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– నేను వాకౌట్ చేస్తున్నాను. నాకు ఒక్క నిమిషం ఇవ్వండి.

(అంతరాయం)

(శ్రీ బి. వెంకటేశ్వరరావు మాట్లాడబోయారు)

మిస్టర్ స్పీకర్:– (శ్రీ బి. వెంకటేశ్వరరావు వైపు చూస్తూ) మీరు అయితే ఒక్క నిమిషం ఇస్తారా? మరి మీరు ఎట్లా సపోర్టు చేస్తున్నారు? రిపోర్టు వచ్చింది, రిపోర్టు ప్లేస్ చేశారు. తెలిసి మాట్లాడకూడదు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– నేను వాకౌట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– వాకౌట్ చేసుకోండి, ఇప్పుడు చెప్పారు కదా? మీరు డీవియేట్ అయ్యారు కదా అని నేను కాకూడదు. నేను కొన్ని సూత్రాల ప్రకారం నడవవలసిన వాడిని. మీరు వాకౌట్ చేసినా, ఏమి చేసినా చెయ్యండి. మీరు అన్నీ తెలిసినట్లు మాట్లాడకూడదు. రెండవది నా ఇష్టం వచ్చినట్లు మాట్లాడనియ్యకుంటే పోడియం వద్దకు వెళతాను అని పోడియం వద్దకు రావడం ఒక తప్పు. మీరు వెళ్లి కూర్చోండి. జీరో అవర్‌లో కమీషన్ ఇచ్చిన రిపోర్టు మీద మాట్లాడకూడదు. (శ్రీ ఎన్.వి. కృష్ణయ్య మాట్లాడబోయారు) నేను వినను. నేను చెప్పేది మీరు వినాలి. మీరు చెప్పింది నేను వినాలి అంటే మీరు మీ సీట్లో కూర్చుంటారు, కూర్చోండి.

(శ్రీ ఎన్.వి. కృష్ణయ్య తన స్థానంలోకి వెళ్లి కూర్చున్నారు)

10.30 ఉ. మీరు కూర్చున్నందుకు (ఎన్.వి. కృష్ణయ్య) సంతోషం.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– అధ్యక్షా, తమరి దృష్టిని ఆకర్షించదల్చుకున్నాను. ఈ బడ్జెట్‌ను పరిశీలించడానికి, బడ్జెట్‌పై చర్చ జరపడానికి దాదాపు నెలన్నర సమావేశ పరచారు. ఈ నెలన్నరా దాదాపు కేవలం డిమాండ్‌లమీద చర్చించి వాటి మంజూరు కోసం 18 రోజులు చట్టపరంగా కేటాయించబడింది. కానీ దురదృష్టవశాత్తు ఈ రోజువరకూ 16 రోజులు గడచిపోయినాయి. తరువాత కేవలం మూడు డిమాండ్‌ల మీదే ఓటింగ్ జరిగింది. 37 డిమాండ్లు ప్రవేశపెడితే ఇంకా 34 డిమాండ్ల కాగితాలు ఎత్తి చూడలేదు. ఒక్క మాటా మాట్లాడలేదు. మంచి చేయడానికి, చర్చించడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఈ సభను

సమావేశపరచిన ఉద్దేశ్యాన్ని అక్కడ తమరుకానీ, ప్రభుత్వంకానీ ఎవరూకూడా దీనిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. విధినిర్వహణలో లోపం జరుగుతోంది. కర్తవ్యాన్ని అందరూ మర్చిపోతున్నారని అంటున్నాను. వీటిని ప్రక్కనపెట్టి కేవలం హత్యలు, అవినీతి, మానభంగాలు, దొంగతనాలు, కత్తులు, కఠారులపైన కాలయపాన చేస్తున్నాము. దాదాపు నెలా వారం గడిచినా ఇంకా వాటి పైన చర్చించుకుంటున్నాము. ఇవి రోజూ జరుగుతున్న విషయాలే. ఏ రాష్ట్రంలో అయినా, దేశంలో అయినా, మొత్తం ప్రపంచంలోనూ జరుగుతూ ఉంటాయి. వాటి గురించి ఇంతకాలయాపన ఈ సభలో చేస్తున్నాము అంటే ఎంత న్యాయం చేస్తున్నామనేది పరిశీలించుకునేందుకు ప్రజల సమస్యలను ఎంతమేరకు చర్చిస్తున్నామనేది, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ డబ్బును అందనారూపంలో ఆదాయవ్యయాలను ముందుపెట్టింది ఎంతవరకూ సమంజసంగా ఉన్నాయో లేదో అనే వాటిని ఏ విధంగా చర్చించి సరిదిద్దాల్సిన అవసరం ఉంది, ఏ సలహాలు ఇవ్వవలసిన అవసరం ఉందనే మాట పట్టించు కోవడం లేదు. ఎవ్వరూ విధిని నిర్వహించడం లేదు. అన్ని విషయాలనూ ప్రక్కకుపెట్టి జీరో అవర్ లేకుండా 304 లేకుండా, కాల్ అటెన్షన్ లేకుండా మిగిలిన నాలుగైదు రోజులయినా బడ్జెట్‌పైన డిస్కషన్ చేయడానికి అవకాశం కల్పిస్తే సంతోషం.

మిస్టర్ స్పీకర్:— నర్సిరెడ్డిగారు నేను మిమ్ములను అప్రిషియేట్ చేస్తున్నాను. మీరు అన్నదానితో నేను ఏకీభవిస్తాను. మిగతావారు ఏకీభవిస్తే ఇంతకన్నా మంచి ఇంకేమిటి.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఏకీభవించడం, ఏకీభవించకపోవడం వేరే విషయం. తమ ఆదేశాలను అందరూ పాటించాలి. అప్పుడే ఈ సభ సక్రమంగా నడపించబడుతుంది. ఒకవేళ ఆ విధంగా సభను జరుపుకోలేకపోతే ప్రభుత్వం కూడా వారి ఇష్టానుసారంగా వ్యవహరించ డానికి అవకాశం కల్పించినవారమవుతాము. ప్రభుత్వాన్ని కూడా చెక్ చేయవలసిన బాధ్యత సభపై ఉంది. ఈ సభ మర్చిపోతోంది. ప్రభుత్వాన్ని అదుపులో ఉంచాలంటే ప్రజల కోర్కె మేరకు వారు పిపాలను సాగించాలంటే మనం స్పందించవలసిన అవసరం ఉంది. తగిన సలహాలు ప్రభుత్వానికి ఇవ్వవలసిన అవసరం ఉంది. దానిని కాదని రోజూ జరుగుతున్న విషయాలను సమావేశాలు ఉన్నప్పుడూ, లేనప్పుడూ ఈ ప్రపంచంలో అంతా జరిగే విషయాలపై కాలయాపన చేస్తున్నాము. అది సరయినది కాదు. దేశ రాష్ట్ర అభివృద్ధి కోసం మాట్లాడి, ఈ సమావేశంలో సమయాన్ని సద్వినియోగం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:— సమాధానం చెప్పవలసినది నేనా?

శ్రీ సి. నర్సిరెడ్డి:— తమరూ, అపోజిషన్‌వారు, మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్ చెప్పాలి. ఇంకా చెప్తాను. మన పత్రికలలో విలేఖరులు ఇక్కడ జరిగిన దూషణలు, బూతులు, సంఘటనలకు ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నారో అదే విధంగా ఇక్కడ జరగాల్సిన విషయాలు జరగాలని అనడానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. దయచేసి పత్రికల వారిని పిలిపించి ఇక్కడ సక్రమంగా ఎవరయితే ప్రవర్తించారో వారు, విధి నిర్వహణలో ఎవరయితే లోపిస్తారో వారిని గురించి పత్రికలలో పెద్దగా వ్రాయకుండా ఇక్కడ న్యాయంగా జరగాల్సిన చర్చలకు మాత్రమే ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతూ, దయచేసి పత్రికలవారిని

చిలిచి ఒక సమాచారం ఏర్పాటుచేసి అల్లరి చేసే వారి విషయం పత్రికలలో వ్రాయకుండా ఉండాలని చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- గౌరవ నర్సిరెడ్డిగారు చెప్పింది వాస్తవం. వారు ఇక్కడ నుండి అక్కడకు మారిన తరువాత ఈ ఆలోచన వారికి వచ్చింది. ఇక్కడ ఉన్నప్పుడు వచ్చి ఉంటే చాలా ఉపయోగంగా ఉండేది.

శ్రీ నర్సిరెడ్డి:- నేను ఎక్కడకు మారినా నా భావనలో ఎలాంటి మార్పులేదు. నేను అక్కడ ఉన్నప్పుడూ ఇదే మాట చెప్పేవాణ్ని, ఇప్పుడూ ఇదే చెబుతున్నాను....

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అసలు భావనలో మార్పు రాకుంటే ఇక్కడ నుండి అక్కడికి ఎలా మారుతారు?

మిస్టర్ స్పీకర్:- నర్సిరెడ్డిగారు చెప్పింది కరెక్టు. పత్రికలవారు, మీరు, వారు అందరూ పాటిస్తే మంచిదే.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- డిమాండ్స్ చర్చకు రాకుండా పోతున్నదనే మాట యదార్థము. దానికి కారణం కూడా నర్సిరెడ్డిగారిని ఆలోచించమని కోరుతున్నాను. సభ ముందు వచ్చిన చర్చలో అంతకన్నా తీవ్రమైనవి ప్రతీరోజూ కోట్లాది కోట్ల రూపాయల డబ్బు గల్లంతు అవుతోంది, దారుణ దస్కాలు జరుగుతున్నాయి. ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోంది. ఇటువంటి విషయాలను దృష్టికి తీసుకురావడం జరిగింది తప్ప ప్రధానంగా కేవలం డిమాండ్లు చర్చించాలని కానీ, అవి చర్చించడానికి ప్రభుత్వపక్షం కూడా కొంత సహకరించవలసిన అవసరం ఉంది. చెప్పకొట్టుకునే కార్యక్రమాలు చేసి పోగొట్టుకున్నాము తప్ప ప్రభుత్వపక్షం సౌమ్యంగా సమాధానాలు చెబితే ఇంతవరకూ క్లిప్ షేప్ చేసుకునేవారం. ప్రతిపక్షంకి కూడా ఇదివరకు ప్రతిపక్ష అనుభవం లేదు. కానివారిని చూసి ప్రతిపక్షం వారు నేర్చుకున్నారు. వారు అనుసరించిందే వీరు చూసినదానిని బట్టి ఇది ఇలా సాగడానికి కారణం అయ్యింది. ఇదే కాలంలో పార్లమెంటులో చాలా డిమాండ్లు గురించి కిరికిర్చైన విషయం తమ దృష్టికి వచ్చింది. ఇలా కాకుండా ఉండాలంటే అధికారపక్షం, ప్రతిపక్షం రెండూ సంయమనం పాటించవలసిన అవసరం ఉంది. దానితోబాటు ఈ ప్రశ్నలకు, మిగతావాటికీ సవ్యమయిన జవాబులు వస్తే ఈ గొడవ రాదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- నర్సిరెడ్డిగారు కోరారు. మీరెందుకు చెపుతున్నారో అర్థం కావడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాకు మొదట హక్కు వుంది. నర్సిరెడ్డి నాదగ్గర నుండి వెళ్లారు. చాలా మంది బాడీ ప్రెజెంట్ మైండ్ ఆబ్సెంట్ అని అంటారు.

కానీ నర్సిరెడ్డిగారే. Body is absent from me, but mind is with . . .
నేను ఆశించినది ఏమంటే, నర్సిరెడ్డి ఇక్కడను వెళ్ళిన తర్వాత రోశయ్యగారిని కన్విన్సు చేసి సమర్థవంతమయిన చర్చలు చేయిస్తారని ఆశిస్తే, ఆయన విఫలమయ్యారు. కులం పేర్లు, గుణం దృక్పాలన్నిటిను ఇక్కడ నుండి పోయినాకూడా నర్సిరెడ్డి విఫలమయ్యారు. వారిమీద సింపతిగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి సరయిన బడ్జెట్ కేటాయింపు లేదు, ప్రత్యామ్నాయ చర్యలు లేకపోవడంవల్ల ఒక పద్ధతంగా కార్యక్రమంలో చర్చలు కాకుండా జరిగే. ఉదాహరణకు నిన్న జరిగిన చర్చ గురించి చెబుతాను. శంకరరావుగారికి కాంగ్రెసు వారే చెబుతాను. 7 గంటల వరకూ చర్చ చేశాము. దీని గురించి, పర్యవసానాలు వ్యాంక్ష సందర్భం జరిగింది. శాసనసభలో బడ్జెట్‌లో చాలా నిర్లక్ష్యత ఉంది. ఒక పథకం ప్రకారం చర్చలు కాకుండా ప్రభుత్వమే చేస్తోంది. దాంట్లో నర్సిరెడ్డిగారు ఇప్పటికయినా రోశయ్యగారికి సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- జీరో అవర్ అంటే మెంబర్స్ ఏదయినా రైజ్ చేయడం, ప్రభుత్వం నోట్ చేసుకుని చర్య తీసుకోవడం సాంప్రదాయం. ఆ సాంప్రదాయానికి విరుద్ధంగా నర్సిరెడ్డిగారు ఒక పాయింట్ రైజ్ చేస్తే, రాఘవరెడ్డి, విద్యాసాగరరావు జవాబు చెప్పడం, దీనికిబట్టి ప్రభుత్వం ఏమి చేయగలుగుతుంది, ఎంత చిత్తశుద్ధితో కార్యక్రమాలను నడిపించాలన్న మహానుభావులు మీరు నడిపిస్తారో లేదో అనేది అర్థమవు తుంది. జీరో అవర్‌లో ఎక్కడ ఉందండి. వారు మెన్షన్ చేస్తే రాఘవరెడ్డిగారు లేచి 10-4 మాట్లాడడం మీరు లేచి మాట్లాడడం ప్రభుత్వాన్ని మాట్లాడనీయకుండా చేయి అడ్డం ఉ. పెట్టడం ఈ సాంప్రదాయం ఏమిటో నాకు అర్థము కావడం లేదు. కావున దయచేసి....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రజా సమస్యలను....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రజా సమస్య కాబట్టి జీరో అవర్‌లో కొన్ని అంశాలపై నోట్ చేసుకొని ప్రభుత్వ పక్షనుంచి మేము చర్యతీసుకొనే అవకాశం ఉంటుంది. శ్రీ నర్సిరెడ్డిగారు రైజ్‌చేసినా మేము చర్యతీసుకొనే అవకాశం లేదు. ఇది మీ ఒకళ్ళ చేతుల్లో ఉంది కాదు, వారు చెప్పేది మీకు తృప్తికరమైన సమాధానం. ప్రశ్నలు వారు వేసినట్లే సమాధానం వారే వ్రాసి పంపిస్తే చదవడానికి వీలు ఉంటుందేమో పరిశీలిస్తాము. అప్పుడు మీకు తృప్తి కలగవలసినదే తప్ప ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం అరమరికలు లేకుండా చెప్పి మీతో సహకరించి మరి ఒక అంశం రైజ్ చేస్తే ఆ అంశంతోబాటు మేము కూడా సర్దుకు పోవడానికి సాధ్యం కావడం లేదు. ఇది జీరో అవర్ అంశం కాదు, కాక పోయినప్పటికీ చర్య ఏదైనా తీసుకోవలసి వస్తే తమరే తీసుకోవాలి.

شری ابراہیم بن عبداللہ مسقطی: — جناب اسپیکر صاحب ہمارے ۴-۳ جو لنگر حوض کے واقعہ کے تعلق سے دیئے
تھے وہ کب ڈیلا ہے۔

مسٹر اسپیکر: — وہ پیر کے روز آئیگا۔

شری ابراہیم بن عبداللہ مسقطی: — آپ نے ۴-۳ کو منظور کیا تھا۔ وہ پیر کے روز بحث کیلئے لائیں تو مناسب ہوگا۔

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- స్పీకర్‌సార్, ఇప్పుడు రోశయ్యగారి ఆరోగ్యం బాగాలేదు. హైపర్‌టెన్షన్‌తో ఆయన బి.పి. రైజ్ అయిపోయింది, మళ్ళీ ఆవేశం తెచ్చుకొంటున్నారు, ఆరోగ్య శాఖ మంత్రి పరిస్థితే ఈరకంగా ఉంటే మా పరిస్థితి ఏమిటి అధ్యక్షా. కాబట్టి వారు ఆరోగ్యంగా ఉండాలి, కాబట్టి ఆయన రెస్టు తీసుకోవడం మంచిది అని విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న ఆయన లేరు, అయినా అసెంబ్లీ జరిగింది, మీరేమీ ఆవేశపడకండి, మీ ఆరోగ్యం కాపాడుకోండి.

శ్రీ కె. రోశయ్య:- చంద్రబాబునాయుడి సూచనని నూటికి నూరు పాళ్ళ ఆమోదిస్తున్నాను, ఆమోదము చేసి మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను, నాకు కలిగిన అస్వస్థత ఒక రోజు పాటు, నీకు కలిగిన అస్వస్థత అట్లా కాదు, యుగ యుగాలుగా ఉండేటట్టుగా ఉంది.

మిస్టర్ స్పీకర్:- మీరు ఎంజాయి చేస్తే హ్యూమర్ చేయండి, కానీ హ్యూమర్ ఎంజాయిమెంట్‌ని టిప్‌కు తీసుకుపోకండి....

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అవసరమైతే ఈవినింగ్ సెషన్ పెట్టండి ఆ డిమాండ్స్‌పై డిస్కస్ చేయండి, సార్, అది పరిశీలించండి, రెండు రోజులకు అయితే అవుతుంది, లేకపోతే పోతుంది.

మిస్టర్ స్పీకర్:- ఈవెనింగ్ తీసుకొందాము కానీ, ఈవినింగ్ పెట్టుకొంటే మరి మ్యాచెస్, అని పెట్టుకున్నాము, పెట్టుకొందామంటే యు సెండ్ ది పిటిషన్ అండ్ లెట్ అస్ స్టార్ట్ 304....

పి. అరుణమ్మ (గజపతినగరం):- అధ్యక్షా, ఇది విద్యాశాఖ మంత్రిగారికి సంబంధించినది. విజయనగరం జిల్లాలో 350 తెలుగు పండిట్ పోస్టులు ఖాళీగా వున్నాయి, 1989 నుంచి ఇప్పటివరకు ఒక్క పోస్టు భర్తీచేయలేదు. అప్పర్ ప్రయిమరీ, ఎలిమెంటరీ, హై స్కూల్స్‌లో తెలుగు పండిట్ పోస్టులు భర్తీచేయనందున చాలా దీనావస్థలో ఉన్నాయి. మీరు ఇమ్మీడియట్‌గా దానిపైన చర్యతీసుకోవాలని, వెంటనే పోస్టులను భర్తీచేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ టి. వెంకయ్య అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభాసమక్షంలో వుంచిన పత్రము

Chairman:- All the papers are deemed to have been laid on the Table of the House.

G.O.Ms.No.38, Rev. (C.T.II) dated 18.11.1994

A copy of amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 issued in G.O.Ms.No.38, Rev. (C.T.II), dt. 18.1.1994, as required under Section 39(4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం

## "సింగూర్ ప్రాజెక్టు క్రింద భూములకు నష్టపరిహారం చెల్లింపుపై శ్రీ కె. వి. నటరాజన్ విచారణ గురించి"

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, చాలా సంతోషం నాకు, శ్రీ కుడుపూడి ప్రభాకరరావుగారు ముఖ్యమంత్రిగారి తరఫున, ముఖ్యమంత్రిగారు సంతకం చేసినప్పటికి, మాకు ఈ 304 క్రింద నోట్ ఇచ్చారు. సింగూర్ ప్రాజెక్టు ల్యాండ్ అక్విజిషన్ విషయంలో అవకతవకలపైన ఈ సభలో జరిగిన చర్చవల్ల సి.ఎల్.ఆర్.సి. ఎంక్వయిరీకి వేయడం, ఆ ఎంక్వయిరీ ఫైండింగ్స్ కొంతవరకు వారియొక్క స్టేట్‌మెంట్‌లో పొందుపరిచారు. ఆఖరుకి ఒక మాట అన్నారు, నాకు ఎందుకో అనుమానం వచ్చింది మళ్లా. అన్నీ అంగీకరించిన మూలాన సి.ఎల్.ఆర్. రిపోర్టు బేస్ చేసుకొని చర్య తీసుకొంటున్నాము కాబట్టి సి.ఎల్.ఆర్. రిపోర్టు టేబుల్ పైన ప్లేస్ చేసే అవసరం లేదన్నారు, నేను ఒకటి స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను, మీరన్నీ అంగీకరించి సి.ఎల్.ఆర్. రిపోర్టు ప్రకారం చర్యలు తీసుకొంటున్నారు, మరి ఆ ముసుగు ఎందుకు అని అడుగుతున్నాను. సి.ఎల్.ఆర్. రిపోర్టు టేబుల్‌పై పెడితే ఏమి కొంపలు కూలిపోతాయా, అవకాశం ఊడి క్రింది పడిపోతుందా? ఎందుకు ఈ అనుమానం అని అడుగుతున్నాను. అందులో ఈ అనుమానానికి తావు ఒకటి ఉంది. ఈ సభాముఖంగా వారి దృష్టికి తేదలచుకొన్నాను, నాకు ఆయన ఇంటిగ్రిటీపై పూర్తి విశ్వాసం ఉంది. సి.ఎల్.ఆర్. రిపోర్టు ఏద్వైతే బేస్ చేసుకొని మీరు స్టేట్‌మెంట్ ఫైల్ చేశారో, అవకతవకల గురించి మీరు అంగీకరించడం జరిగింది. కానీ దయచేసి మీ జవాబు చెప్పేప్పుడు వారు ఒక కరెప్టు ఆఫీసరని అనవచ్చు అని భావిస్తున్నాను. గతంలో చూసాము: ఇదే సభలో ఇదే జిల్లాకి చెందిన, ఇదే ప్రాంతానికి చెందిన ఒక శాసన సభ్యునిపై ఆరోపణలు వచ్చినప్పుడు ఆ రిపోర్టు ఆధారముగా చేసుకొని మీరు యాక్షన్ తీసుకొన్నారు, రిపోర్టు ఆధారంగా మీ కమీషనర్ ఆఫ్ ఎక్సైజ్ కూడా కొంతమంది ఆఫీసర్లను సస్పెండ్ చేయడం ఆ ఆర్డర్‌లోనే పొందుపరిచారు. ఆర్.డి.ఓ. రిపోర్టు, కలెక్టర్ రిపోర్టు ఆధారముగా కానే, మంత్రిగారు ఆ అధికారే లంచగొండి అన్నారు, దాని పర్యవసానము ఏమంటే ఆ ఎం.ఎల్.ఏ. కుటుంబ సభ్యులు వారి నాయకత్వంలో ఆర్.డి.ఓ.ని చితక బాదారు. Today we are losing the confidence cf the administration...

అందుచేత తమరు స్టాండ్ తీసుకోవద్దు అని విజ్ఞప్తి చేస్తూ సి.ఎల్.అర్. రిపోర్టు ప్లేస్ చేయడం ఎంతైనా అవసరం ఉంది. మీకు ధైర్యం లేకపోతే తమరు అనుమతి ఇప్పిస్తే I am prepared to circulate 294 copies of the C.L.R. report in this House. ఎందుకంటే సి.ఎల్.అర్. రిపోర్టులో ఉన్న ముఖ్య అంశాలు The Minister tried his level best co camouflage them. సి.ఎల్.అర్. రిపోర్టు అని వాస్తవాలు బైటకు రాకుండా తప్పుదోవ పట్టించడానికి విశ్వ ప్రయత్నం చేశారు. ఇది మంచి పద్ధతి కాదు అని ప్రభుత్వానికి చెపుతున్నాను. ఇప్పటికే అనేక ఆరోపణలు వచ్చాయి. ఇన్ని వాస్తవాలు అంగీకరిస్తూ అవకతవకలు స్పష్టముగా మీరు చెప్పారు, అన్ని అవకతవకలు జరిగాయనీ, మీ స్టేట్‌మెంట్ అంతా అవకతవకలు అంగీకరించడము జరిగింది. అటువంటప్పుడు స్థానిక శాసనసభ్యునికి నారాయణఖేడ్ ఎం.ఎల్.ఎ. శ్రీ కృష్ణారెడ్డిగారిపై రెండవ పేజీ దగ్గర నుంచి వాల్యూమ్ ఒకటి దగ్గరనుంచి వాల్యూమ్ రెండులో ఆఖరి పేజీ వరకు ఈ కృష్ణారెడ్డి, ఎం.ఎల్.ఏ. కి - Total involvement in all the frauds committed.... అనిచెప్పి స్పష్టముగా వాల్యూమ్స్ అన్నిటిలో ఉంది. మీరు అటువంటప్పుడు ఆ స్థానిక ఎం.ఎల్.ఎ.ని ఎందుకు కాపాడుతున్నారు, ఎందుకు ఆయనను మరుగునపెడుతున్నారు. మొన్న గంజాయి గురించి వచ్చింది. బోరంచ ఆయన సొంత గ్రామము అక్కడ ఆయన సొంత భూముల్లో గంజాయి పండిస్తున్నారు, మీరు రెయిడ్ చేశారు? ఫొటోల ఆధారంగా ఆయన భూమి ప్రక్కన ఉన్న టెంపుల్ కనబడు తున్నదని చూపించితే, వీడియో టేప్స్ ఉన్నాయంటే ఆర్.డి.ఓ. ఫ్యాక్ట్స్ ఇస్తే, వి.ఎ.ఓ. రిపోర్టు ఇస్తే ఆ ఎం.ఎల్.ఎ.కి ఏమి సంబంధము లేదన్నారు. ఆ భూమి వేరే వారికి కౌలికి ఇచ్చాము అన్నారు, ఆ కౌలుకిచ్చిన వారు పండిస్తున్నారని అన్నారు. ఇది ఎంత వరకు సమంజసం అని అడుగుతున్నాను. అదే విధంగా ఈ రిపోర్టులో ఏదైతే ఉందో అది కేవలం రెండు గ్రామాలలో ఎంక్వయిరీ చేయడం జరిగింది. మన్నూర్ మండలంలోని దాను వాడ అనే గ్రామం, న్యారికల్ మండలంలో హుస్సేన్‌నగర్ అనే గ్రామం ఈ రెండు గ్రామాలలో ల్యాండ్ అక్విజేషన్ సందర్భంగా విచారణ చేస్తే 19 అవార్డ్సులో 14 లక్షల రూపాయలు అతను బేనామీ పేర్లతో, తన అనుచర్ల పేర్లతో నాకు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఈనాడు
10.50 ఆయన ఏదైతే స్టేట్‌మెంట్‌ని సి.ఎల్.ఆర్.గారు రికార్డ్ చేశారో, ఆ స్టేట్‌మెంట్ ఆధారంగా మీకు
ఉ. స్పష్టంగా ఈ మొత్తం 13 లక్షల 77 వేలు అంటే దాదాపు కొంతమంది దగ్గర 8 శాతం, కొంత మంది దగ్గర 10 శాతం దౌర్జన్యంగా, అధికారులను బెదిరించి, హైకోర్టు జడ్జిమెంటుకు వ్యతిరేకంగా, ఆయన పేర ఆయన అనుచరుల పేర ఈ అవార్డులను పొందుపరచడం, ఇల్లీగల్ డ్రాఫ్టు క్రింద కాంపెన్సేషన్ తీసుకోవడం జరిగింది. మనం శాసనసభ్యులం అయిన వెంటనే ఇక్కడ ఓత్ తీసుకుంటాము. We will abide by the Constitution, we will respect constitution, we will uphold the constitution and laws of the land. Now, here is a M.L.A., who has violated the Constitution of India, the laws of the country. And I

would like to know first of all, how this Government is shielding him. He should be disqualified forthwith. If he does not; the Speaker has to Order. Speaker has to move a motion through the Legislative Affairs Minister, because of the repeated confirmation by the various Enquiry Officeirs about his involvement in illegal grab, violation of the Constitution, violation of the laws of the country. కనుక వెంటనే డిస్క్వాలిఫై చేయాలి. చట్టపరంగా ఆయనను అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేయాలి. మరి అలా ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. అంటే కమీషనర్ ఎంక్వయిరీ సి.ఎల్.ఆర్. రిపోర్టును ప్లేస్ చేయలేదు. మీరు అందులో విషయాలేమైనా మార్చబోయారా? ఈ రెండు గ్రామాలేగాక, మరో 8 గ్రామాలలో కూడా అటువంటి అవకతవకలే జరిగాయి. వాళ్లను అరెస్టుచేసి, రిపోర్టును సబ్మిట్ చేయాలని కలెక్టరు ఆదేశాలు యిస్తే, కలెక్టరు లెటర్ రాస్తే, సి.ఎల్.ఆర్. రాస్తే, దానిమీద ప్రభుత్వం ఎటువంటి చర్యతీసుకోలేదు. కలెక్టరు లెటర్ రాసి 2 సంవత్సరాలు పైబిలుకు అయినా, యింతవరకు సమాధానం లేదు. అది ఎందుకు యివ్వలేదని అడుగుతున్నాను. Because the involvement of this M.L.A. in other villages will be exposed, the involvement of this M.L.A. in the illegal grab in other villages will be surfaced. First let him place the C.L.R. report on the Table. ఈయన ఎన్ని లక్షలు స్వాహా చేశారన్నది బయటికి వస్తుంది అన్న భయంతో కలెక్టరు ఎంక్వయిరీ తెప్పించకుండా, మీ ప్రభుత్వం వెనుకబడుతున్నది. ఆ ఎం.ఎల్.ఏ. తన పలుకబడి, బలముతో ఈ ఎంక్వయిరీ జరుగకుండా ఆపుతున్నారు. ఇటువంటి విషయాలు ఆ సి.ఎల్.ఆర్. రిపోర్టులో వున్నాయని దానిని పెట్టనీయకుండా చేయడం సమంజసం కాదు. Let us discuss this issue. That will be more appropriate. Sir, I would like to have a Ruling on this. Otherwise if it is not prepared, I will have to proceed with the copy I have on the C.L.R. Report. దయచేసి తమరు రూలింగ్ యివ్వండి. లేకపోతే నేను సి.ఎల్.ఆర్. రిపోర్టును కోట్ చేస్తే అది వాల్యూడ్ కాదు. He will say it is not valid. Either is places C.L.R. Report or I go para wise, page wise, volume wise and quote the C.L.R. Report so that I can bring to the notice of the Government how this Government has miserably failed, how this M.L.A. is involved, how the officers involved, have totally violated the rules and regulations of the land. How they have not acted upon. why action is not being taken upon? I can only project by quoting C.L.R. report.

ఛైర్మన్:- ముగించండి.

శ్రీ కె. విద్యాసాగరరావు:- నేను సమాధానం అడగాలి. నేను ఇంకా కంప్లీట్ చేయలేదు. మరొకసారి తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. నేను 304 మోషన్ మూవ్ చేస్తూ మొత్తం చెప్పాలి. అంటే నేను సి.ఎల్.ఆర్. రిపోర్టును కోట్ చేయాల్సి వుంటుంది. మీరు ఆ రిపోర్టును ప్లేస్ చేస్తారా? చేస్తే సంతోషం. లేకపోతే కాపీలు పంపమంటే పంపుతాను. లేకపోతే దానిని ఆధారంగా చేసుకుని నేను మాట్లాడతాను. తమరి పర్మిషను అడుగుతున్నాను. ఛైర్ పర్మిషన్ యిస్తారా? తమర ఆ కాపీస్‌ను చూసి నేను మాట్లాడ వచ్చని రూలింగ్ యివ్వండి.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- ఇది యిలా కొనసాగుతూ పోతే, ఎప్పుడు మినిస్టరు తన సమాధానం చెపుతాడు. క్లారిఫికేషన్స్ మీకు ఎప్పుడు వస్తాయి. కనుక మీరు మంత్రిగారు తన సమాధానం చెప్పిన తరువాత డౌట్స్ ఏవైనా వుంటే క్లారిఫై చేసుకోండి. 304 మీరు రైజ్ చేశారు.....

(అంతరాయం)

ఒక గౌరవ సభ్యుడు:- తమరు రూలింగు ఇవ్వండి.

ఛైర్మన్:- రూలింగ్ క్వశ్చన్ కాదు. I will give Ruling or I will ask Mr. K. Vidyadhara Rao to continue. Why do you interefere? నేను ఎలవ్ చేయను.

Sri K. Vidyadhara Rao:- I resume that the Minister and the Chair have permitted me to quote from the report, which I have. Because the Minister does not want to send. I will send you Volume I and Volume II of the Report of Commissioner of Land Revenue, Hyderabad subitted to the Government in August, 1990. 1990లో ఈ అవకతవకల గురించి మీ దృష్టికి తీసుకువస్తే, దానిపై చర్చ జరిగి సి.ఎల్.ఆర్.ను ఎంక్వయిరీకి పంపించారు. 1990లోని రిపోర్టు వచ్చింది. 1991లో దానిని గూర్చి అడిగితే దానిని పరీక్షించాలన్నారు. 4 సంవత్స రాలు అయినా దీనిని గూర్చి ఏమీ మాట్లాడడం లేదు. మేము మళ్ళీ అడగడం జరిగింది. 304కు అవకాశం వచ్చింది. ఇది రైతులకు సంబంధించిన విషయం. రైతులు ఎంతో మంది మోసపోతున్నారు. ప్రభుత్వం చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు, అవినీతిని ప్రోత్స హిస్తున్నారు, వారికి మద్దతునిస్తున్నారు. ఆ విషయాలను మీరు గమనించాలి. మీరు గమనిస్తే, మసూర్ మండల్, ధన్వార్ గ్రామంలోని పరిస్థితి చూస్తే స్పష్టంగా తెలుస్తుంది.

Now who is the beneficiaty as per the C.L.R. Report? Sir, you will be surprised Mr. P. Krishna Reddy, M.L.A., Narayankhed awarded against the High Court Judgement.... Sir, here is a High Court Judgement I am sending it to you. In the High Court of Andhra Pradesh, Hon'ble Justice Sri K. Rama Swamy's Judgement. In the case between Special Deputy Collector, Land Acquisition, Unit I, Srisailam Project, Kolapur at Mahboobnagar, Petitioner Vs Balaiah and others, Respondent - C.N.P.No.14295/83, dt. 29.12.1983. హైకోర్టు జడ్జిమెంటు స్పష్టంగా వుంది. మీరు....

(అంతరాయం)

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- ఇప్పుడు తమరు ఈ 304 కొరకు ఎంత టైము యిస్తారు? ఇంకా యిప్పటికి డిమాండ్స్ మీద చర్చ జరగలేదు. ఇంకా చాలా డిమాండ్స్ వున్నాయి. ఇప్పటికి ఒకటి మాత్రమే పూర్తి అయింది. 304 ఇరిగేషన్ డిమాండు వుంది. ఎంత సేపు దీనిమీద మాట్లాడతారు? ఒక్కరే గంటసేపు మాట్లాడుతూ పోతే ఎలా?

(అంతరాయం)

ఛైర్మన్:- అతను 10.45 కి మొదలుపెట్టారు. It is almost 18 minutes. Please bear with him. I will allow him.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను టైమ్ ఎందుకు తీసుకొంటున్నాను అంటే 11.00 ఉ.
నేను కోట్ చేయాలి. సి.ఎల్.ఆర్. రిపోర్టు పెడితే ఇంత టైము నాకు అక్కరలేదు. సి.ఎల్.ఆర్. రిపోర్టు ఎప్పుడైతే పెట్టలేదో....I have to explain to the members what is in C.L.R. Report. How fraud is committed. How the Government is sheilding. చెప్పాలి కాబట్టి టైమ్ పడుతుంది. Why don't you place C.L.R. Report? అదే విధంగా చూడండి. కృష్ణారెడ్డి నారాయణఖేడ్, 1988లో దనుర్వవాడా ల్యాండు ఎక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలక్టర్ అవార్డు పాస్ చేశారు. అందులో మిడిల్‌మెన్ క్రింద Though, he had no interest as an Advocate, he had not even filed claim petition. అందులో వాల్యూమ్ 2లో క్లియర్‌గా ఉంది. కృష్ణారెడ్డి ఎం.ఎల్.ఏ. స్టేట్‌మెంట్‌లో ఉంది. I have confidence in my clients. That is why I have not filed the claim petition. When there is no claim petition, the Advocate cannot be included in the Award who is not interested in the land

acquisition. హైకోర్టు జడ్జిమెంటు క్లియర్‌గా ఉంది. తమరికి పంపించాను. అటువంటి దాంట్లో where he is benefitted to the tune of Rs. 1,98,790/- అదే విధంగా ఆయన స్టేట్‌మెంట్‌లో ఉంది. వీరారెడ్డి is appearing on his behalf Mr. Veera Reddy, Advocate is Junior to Mr. P. Krishna Reddy, M.L.A. This is the biggest fiction. వీరారెడ్డి జూనియర్ అడ్వకేట్ ఆఫ్ కృష్ణారెడ్డి, ఎం.ఎల్.ఏ., ధర్మారెడ్డి సన్ ఆఫ్ కృష్ణారెడ్డి అని చెప్పి ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసర్ దగ్గర కృష్ణారెడ్డి సర్టిఫై చేస్తున్నాడు. ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసర్ స్టేటుమెంటులో ఉంది. వాల్యూమ్ రెండులో ఎం.ఎల్.ఏ. ఖాదవల్లి ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఉంది. ఎం.ఎల్.గారు వచ్చి ధర్మారెడ్డి నాకు కొడుకు అని చెప్పి సర్టిఫై చేయగా నేను ఆయన పేర ఎవార్డు ఇచ్చాను. When the Commissioner of Land Revenue goes and enquiries, there is no person such as Mr. Dharma Reddy existing. వాడు నా కొడుకు అని చెప్పి after he took charge as M.L.A. కొడుకులేని వారు కొడుకుగా సృష్టించుకొని....

Chairman:- Enquiry by Sri K.V. Natarajan into the payment of compensation for lands under Singuru Project.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారికి తెలుసు. సి.ఎల్.ఆర్. రిపోర్టు కోట్ చేయమంటారా. సి.ఎల్.ఆర్. రిపోర్టులో ఒక మాట చెబుతాను. I presume that you have permitted. That is why I am going. సి.ఎల్.ఆర్. రిపోర్టులో లేనిది ఒక మాట చెప్పమనండి. పేజి 22-23 వాల్యూమ్ ఒకటిలో చూడండి. అట్లాగే పేజి 7 వాల్యూమ్ రెండులో చూడండి. ఖాదరిల్లో ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసర్ స్టేట్‌మెంటులో ఎం.ఎల్.ఏ. వచ్చి నాముందు సర్టిఫై చేశారు సి.ఎల్.ఆర్. రిపోర్టులో ఉంది కావాలంటే పేజీలు వెరిఫై చేసుకోండి. ఈ విధంగా ధర్మారెడ్డి తన స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, నారాయణఖేడ్‌లో ఎకౌంటు ఓపెన్ చేసి అదే రోజున When a man like Mr. Dharma Reddy does not exist.... ఎవరి చేతనో ఫాల్స్ ఎకౌంట్ ఓపెన్ చేశాడు, అదే రోజు డ్రా చేయడం జరిగింది. ఇంతకంటే క్రైమ్ ఉంటుందా? మీన్ వ్హైల్.... హౌస్సేన్ నగర్, జ్ఞానకల్ మండలం here the Award was issued after he was sworn as a Legislator. Here the same procedure took place. Same way of including him as beneficiary in the land acquisition ordered by the Special Deputy Collector and Deputy Tahsildars. ఏ విధంగా ఒత్తిడిచేసి మోసం చేసి ఆయన పేరు ఇన్‌క్లూడ్ చేయించుకొంటే Is it not the violation of the constitution? I would like you to guide me. When it is violation of the constitution, how he

is not included and prosecuted? మంత్రిని నేను అడుగుతున్నాను. దీని మీద ఈ విధంగా 13 లక్షల 77 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంట్ కోట్ చేశాను. ఈ విధంగా క్లియర్‌గా ఉందో బెనిఫిషరీస్ are those who have no interest in the thing or Advocates cannot be included in the Order. ఇంకోటి ముఖ్యంగా గ్రామాల్లో there was compromise between the land owners and the land Acquisition Officers and the rate was fixed so that there was no question of middle man coming into the scene at all. ఇక్కడ అడ్వకేటు విషయం ఎందుకు వచ్చింది నాకు అర్థం కావడం లేదు. గ్రామస్థులు ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు కాంప్రమైజ్ అయి ఒక నిర్ణయానికి వచ్చి ఒక ఎవార్డు ఇస్యూ చేశారు. వారు ఎప్పుడు వచ్చారు అని నేను అడుగుతున్నాను. కృష్ణారెడ్డి పేరు పెట్టుకొని అనుచరలు పేరు చెప్పి డబ్బు డ్రా చేయడం జరిగింది. ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని నేను అడుగుతున్నాను. మీరు జవాబు లోపల పేరు పెట్టలేదని అడుగుతున్నాను. ఆయన పేరు సి.ఎల్.ఆర్. రిపోర్టులో లేదు. ఆయన పేరు దాచి పెట్టడానికి వాళ్లు సి.ఎల్.ఆర్. రిపోర్టు టేబుల్ మీద పెట్టలేకపోయి నారు. క్లియర్‌గా సి.ఎల్.ఆర్. రిపోర్టులో ఆయా నేరం చేసిన అధికారులు మీద చర్య తీసుకోమని అంటే మీరు ఏమి చేసారు. అసలు నేరం కమిట్ చేసింది ఎవరు. The fellow who gives the Award is the main culprit, i.e, Special Deputy Collector. ఆయన బ్రతికి ఉండగా ఆయన మీద కేసు పెట్టకుండా మీ ఎం.ఎల్.ఏ. చెప్పినట్లు చెప్పి ప్రభుత్వాన్ని మేనేజ్ చేసి పాపం అమాయకులు క్రింద ఉన్న డెప్యూటీ తహశీలుదార్లు మీద చర్య తీసుకొంటారా? మీరు కేసు ఫైలుచేస్తే వాళ్లను సస్పెండ్ చేస్తే వాళ్లు ట్రిబ్యునల్‌కు వెళితే మీ ప్రభుత్వం వాళ్లను కాంటాక్టు కూడా చేయకుండా immediately they were reinstated. అసలు ఎవరైతే సూత్రధారులు ఉన్నారో వాళ్లను వదిలిపెట్టి ప్రక్కన ఉన్న అమాయకులైన డెప్యూటీ తాసిల్‌దార్ల మీద చర్యతీసు కొంటారా. అమాయకులు అనను నేను they are forced to comply with the Special Deputy Collector and the M.L.A. Of course, they are also bound by the Rules. They are culprits but when you initiate action the main fellow should also be booked. అదే విధంగా కోర్టులో భూమికి అవార్డు 13 వేలరూపాయలు ఫిక్సు చేశారు. ఇవాళ ఎవార్డు క్రింద 16,500 రూపాయలు ఇచ్చారు. Is it not loss to the Government? అసలు అధికారులతో రైతులు 15 వేల రూపాయల వరకు కాంప్రమైజ్ అయితే ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు అవార్డు ఇచ్చినప్పటికి 16,500/- క్రింద మీరు ఇచ్చారు. మీరు ఒప్పుకున్నారు. What is the action you have taken against the Officers? ఇంత జరిగింది. ఎంక్వైరీ కండక్టు చేసారు. మీరు ఇచ్చిన జవాబులో చూడండి. Based on the Enquiry Report, Joint Collector

...rdered enquiry into the irregularities of the Officers. Charge Memos were issued to the Special Deputy Collector and two Deputy Tahsildars and enquiry was completed against the three delinquent Officers and Report submitted to the Government in 1991. The Government after carefully examining the matter in detail and in view of the fact that no financial loss occurred to the Government, finally dropped further action issuing severe warning to the three delinquent Officers to be careful in the future. అది మీరు ఆలోచించండి. They dropped all actions against the Officers. ఎందుకు డ్రాప్‌చేశారో అండి ఆఫీసర్ మీద చర్యతీసుకొని ఎం.ఎల్.ఏ.ను వదిలి పెట్టారు. వాళ్ళు మీ మెడ పట్టుకొంటారనా They charges are serious. I would like to know from you and Hon'ble Minister Mr. K. Prabhakara Rao that these charges are not the thing which you have accepted in your statement which you have furnished to the House. Interpolation in the Awards was done after approval of the draft Awards by Joint Collector, resulting in unjustified, anauthorised modification and payment to ersons who had no interest in land and acquisition. ఇంటర్ పోల్యూషన్ చేస్తే ఇంతకంటే పెద్ద నేరం ఏముంటుంది. Unauthorised approval of the draft Award was done by the Joint Collector which contained the names of the middle men and Advocates. Payments were made even in disputed cases without deposting the amounts in the Courts. The cheques were revised in the name of Awardees cancelling the cheques issued in the name of District and Session Judges which becomes tampering with draft Award already approved by the Joint Collector. Payments were made without indentifying the awardees properly. మీరు కోర్టులో వాళ్ళ దానికి Irregular mode of payment of compensation was followed. Contrary to instructions, some middle men and Advocates have received compensation without justification or without claims at almost uniform rates of 8-10%. ఇవి అన్నీ మీరు
11.10 ఉ. ఒప్పుకొన్నారు. ఇంతకంటే సీరియస్ నేరము ఏమి ఉంటుంది. టాంపరింగ్ అన్నారు, ఫోర్జరింగ్ అన్నారు, అన్నీ మీరే చెప్పారు. కాని యక్షను డ్రాప్ చేసామని అన్నారు. ఇప్పుడే శ్రీ నర్సిరెడ్డిగార్లు లేచి మేము చాలా కాలయాపన చేస్తున్నాము, లంచగొండి ఆరోపణలు

చేసి,చర్చలు జరగడానికి అవకాశం లేకుండా చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షంగా మేము చేయవలసింది ఏమిటని అడుగుతున్నాను ఈ సభను. Are we not to act? When this Government is totally submerssive and emerged in corruption.... ఈటిలో మీరు కూరుకొని పోయి ఉంటే, మీరు చేసిన అవకతవకలను మేము రికార్డెడ్‌గా బైటకు తీసుకొని వచ్చి చూపిస్తున్నాము. గతంలో ఆరోపణలు చేయడం సహజమే కాని ఇప్పుడు with recorded documents we are telling. అయినా మీరు ఎటువంటి చర్య తీసుకోవడం లేదు.

Sri Kudupudi Prabhakara Rao:-...

(Interruptions)

I myself sat for ten years in that seat. ఈ ఎలిగేషన్లకు, వాటికి ఎంత టైం కేటాయిస్తారు. ముఖ్యమైన సబ్జక్టులకు డిమాండ్లకు ఎంత టైం కేటాయిస్తారు. How about other important Demands?

Sri K. Vidyadhara Rao:- I would like a ruling from the Chair. For those allegations supported by documents and agreed by you....

(Interruptions)

Sri Kudupudi Prabhakara Rao:- We have several other Demands. మీరు ఎంతసేపు – 5 గంటలు ఎలిగేషన్లలో కాలక్షేపం చేద్దామా? ప్రతి డిమాండులోను అనేకమైన లాప్సెస్ ఉండవచ్చు, కనస్ట్రక్టివ్ సజెషన్స్ ఉండవచ్చు. వాటి గురించి అనేక విషయాలు మాట్లాడే అవకాశం ఉంది. అందుచేత దీనిని పరిమితం చేసుకొని మాట్లాడండి. కోర్టులో ఆర్గ్యుమెంటు చేసినట్లు ఈ ఒక్క ఇస్యూమీద ఆర్గ్యుచేస్తే How do you proceed.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు చూడండి. ఈ ప్రభుత్వంయొక్క పని తీరు చూడండి. సి.ఎల్.ఆర్. రిపోర్టులో స్పష్టంగా చెప్పడం జరిగింది. పేజి 34లో ఉంది. As per the recommendation of the C.L.R. in his report at page 34, the C.B.C.I.D. officials have registered a case in Cr.No. 28/92 before the 9th Munsif Magistrate City Civil Court.

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం : "సింగూర్ ప్రాజక్టు క్రింద భూములకు నష్టపరిహారం చెల్లింపుపై శ్రీ కె.వి. నటరాజన్ విచారణ గురించి."

20.6.1992లో సి.బి.సి.ఐ.డి. వారు క్రయిం నంబరు 28/92 క్రింద కేసు రిజిస్టరు చేసారు. రిజిస్టరు చేసి They have also filed on F.I.R. in the Court of Ninth Metropolitan Magistrate, Hyderabad. నేను మంత్రిగారికి కూడా చూపించాను. 20.6.1992 నుంచి 24.3.1994కు ఎన్ని మాసాలు అయింది. ఇంతవరకు ఛార్జిషీటు ఫైలు చేయలేదు. కేసు ఫైలు చేసిన దానిలో కూడా అమాయకులందరినీ పెట్టారు. దామోదరం, స్పెషల్ డెప్యూటీ కలెక్టరు. అతను చనిపోయాడు. మహమ్మద్ ఖాదర్ అలీ, స్పెషల్ డెప్యూటీ కలెక్టరు, లాండు అక్విజిషను, సింగూరు ప్రాజక్టు, అజీమ్, డెప్యూటీ తహసిల్దారు, ఇస్మాయిల్ బేగ్, డెప్యూటీ తహసీల్దారు, ప్రభాకరరావు, ఇన్ఛార్జి జాయింట్ కలెక్టరు, రామస్వామి, జాయింట్ కలెక్టరు, సత్యనారాయణ, జాయింటు కలెక్టరు అండ్ అదర్స్ అన్నారు. Why the M.L.A. is not named? Is it not an ulterior motion when he is the prime beneficiary of all these activity. In C.L.R. report they said.... టోటల్ ఇన్‌వాల్వమెంట్ మీ ఎమ్.ఎల్.ఏ. దగ్గర ఉంది. లేనివి కూడా దొంగ సంతకాలు పెట్టి ఫోర్జరీ చేసి డబ్బు డ్రా చేసారని ఉంది. మీ ఆఫీసర్సు కూడా స్టేట్‌మెంట్స్ ఇచ్చారే. ఈ విధంగా దోచుకొని తిన్నాడని, ఈ విధంగా సూచేత నేరాలు చేయించాడని ఒప్పుకున్నారే. మీరు వారి పేరు ఎందుకు పెట్టలేదు. ఇంతవరకు మీరు ఛార్జిషీటు ఎందుకు ఫైలు చేయలేదు? Just because you want to shield your M.L.A. How can he continue as M.L.A. That fellow is involved in cheating the exchequer, cheating the public and involved in forged documents. ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే దౌర్జన్యంగా కొట్టిస్తారండి. మీరు వారిని బలపరుస్తారండి. నిన్న గాక మొన్న జరిగితే ఎంతమందిని అరెస్టు చేసారు ఇంతవరకు. వారి కొడుకులను అరెస్టు చేసారా? Have you seized the vehicles? What am I to say? అదే విధంగా మీరు చూడండి. తరుజాత సి.ఎల్.ఆర్. స్పష్టంగా చెప్పారు. అమాయక ప్రజల దగ్గరనుంచి ఈ విధంగా రెండు గ్రామాలలో దాదాపు 14 లక్షలు స్వాహా చేసారు, అది రికవరీచేసి ఎవరిది వారికి చెల్లించాలని ఇచ్చారు. We have some sincere officer. We do have sincere officers. సి.ఎల్.ఆర్. రిపోర్టు ప్రకారం రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద నోటీసులు తయారుచేసారు – అందరికీ సెర్వుచేసి వసూలు చేద్దామని. ఇక్కడినుంచి మళ్ళీ ఫోను. ఎవరి దగ్గరనుంచి అని అంటే మళ్ళీ కోపాలు వస్తాయి నేను ఆ మాట అనను. రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద నోటీసులు తయారుచేశాక, సి.ఎల్.ఆర్. రికవరీ చేయమని ఆదేశాలు ఇచ్చాక, కలెక్టరుకు ఆదేశాలు ఇచ్చాక ఎందుకు నోటీసులు సెర్వు చేయలేదని అడుగుతున్నాను. Action is being taken అన్నారు. 4 సంవత్సరాలు తరువాత మీరు రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద నోటీసులు తయారుచేసారు. అధ్యక్షా, అది మీ దగ్గరకు పంపిస్తున్నాను. నోటీసులు తయారుచేసి కూడా సెర్వు చేయలేదు. What should I say? What the Minister should say for this? Sri

Kudipudi Prabhakara Rao will not say anything for this non-sense. He is a man of integrity. ఇవన్నీ జరుగుతున్నాయి. మీకు తెలియకుండా జరుగుతున్నాయి. పాపం - సమాధానం చెప్పడానికి శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారు ఇన్‌ఛార్జి అయ్యారు. అది వారి దురదృష్టం. మీకు తెలియకుండా వాస్తవంగా ఎవరికైతే దీనిలో బాధ్యత ఉందో వారు ఆరోపణలు అన్నీ పేరు పెట్టి పిలవడం కాదు. ఏమి అనుకుంటాగు. what the people will surmise ? ఈ విధంగా మీరు ఒకటిమూడండి. అవార్డ్సులో ఇల్లీగల్‌గా సంబంధం లేనివారి పేర్లు మీరు పెట్టారు. అడ్వకేట్లుపెట్టారు. ఈ అడ్వకేట్లు క్లెయిం పిటీషన్సుకూడా పడవేయలేదు. క్లెయిమ్ పిటీషన్సుపడవేస్తే వారి దగ్గర వసూలుచేసే అవకాశం ఉంది, వారికి ఇచ్చే అవకాశం ఉంది. అది కూడా ఇవ్వడానికి వీలులేదు Even if they claim petition as per the new rules.... ఈ విధంగా మీరు చేసారా? వారు రికార్డ్సు టాంపర్ చేసారని మీరే ఒప్పుకున్నారు. ఇంటర్‌పొలేటెడ్ అని మీరు ఒప్పుకున్నారు. హయ్యర్ స్పెడ్ లాండు ఎక్విజిషను పే చేసారని ఒప్పుకున్నారు. లేని కొడుకులు ఉన్నట్లుగా ఫోర్జరీచేసి డబ్బు డ్రా చేసారు, ఎవార్డ్సు ఇప్పించారు అని ఒప్పుకున్నారు. బెనిఫిసరీస్ ఎమ్.ఎల్.ఏ. అని ఒప్పుకున్నారు. What is the action you are going to take? వీరు తీసుకున్నటువంటి యాక్షను ఏమిటో ఒకసారి చూడండి. ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో? Based on the suggestions of the Enquiry Officer, District Collector, Medak has been requested to take action by filing civil suits against the middlemen/ Advocates numbering 22 who were paid an amount of Rs. 13.78 lakhs though no interest existed on the land acquired, in consultation with the District Judge and Government Pleader.... అది అయ్యాక ఫైనల్‌గా They said 'the district Collector, Medak is being is being directed to expedite the action in filing civil suits and recovering the amount paid to be middlemen/ Advocates who had no interest on the land acquired in question. In view of the above action taken by the Government there is need to place the enquiry report of Commissioner of Land Revenue on the Floor of the House - అన్నారు. Here is a criminal involvement of the M.L.A. and the Special Deputy Collector, by certain land acquisition officers.ఇంత క్రిమినల్ ఇన్‌వాల్వమెంట్ ఉంటే మీరు క్రిమినల్ కేసు గురించి ఎక్కడైనా ఒక మాట చెప్పారండి. ఎమ్.ఎల్.ఏ. పేరు ఎత్తకపోయినా we will prosecute those involved అనిఅంటే మేము తృప్తి చెందేవారం. Collector is being asked to expedite in recovering the money. మీరు కళ్ళు మూసుకుని ఉంటే మేము మీకళ్ళు దృష్టికి

తీసుకొని వచ్చే 4 సంవత్సరాలు మీరు మాట్లాడకుండా కూర్చొని ఇప్పుడు ఎక్స్‌పిడైట్ చేస్తామని అంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం చెప్పండి. That is why me demand is to immediately arrest and prosecute this legislator who is involved in raising Ganja, in cheating and violating all the laws of the country and cheated the common and looted to the extent of Rs. 14 lakhs in two villages. The case has to be enquired into and all those who are supposed to have perpetuated in aiding this M.L.A. should be held responsible and action taken. I am asking judicial enquiry. ఎందుకంటే జుడిషియల్ ఎంక్వయిరీ అంటే There is no value for judicial enquiry. I want to know from the Minister and the Government whether it is going to prosecute the Legislator who is found fault and that he is involved in all the crimes like cheating, tampering of records etc. నటరాజన్ ఎవరు ఆయన చరిత్ర కూడా – ఆర్.డి.ఓ. మీద వేసిన ఆరోపణ కూడా – మరల ప్రభాకరరావుగారు లేస్తే ప్రమాదముంటుంది. Natarajan is a person of high integrity and whom people have accepted and pointed as Chief Secretary. ఆయన్ను రిటయిర్ అయినా కూడా, మరల ఇటువంటి విజిలెన్సు కమీషన్ ఎంక్వయిరీ ఆఫీసరుగా వేసి, ఆయన్ను పెట్టుకొన్నారు. ఇటువంటి అధికారి ఆ రిపోర్టు ఇచ్చినప్పుడు ఎం.ఎల్.ఏ. మీద ప్రభుత్వము చర్య తీసుకోకపోతే You should direct the legislative affairs Minister to immediately disqualify the Legislator.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– స్పీకర్ సార్.....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఎవరుపడితే వారు ఇర్రెగ్యులర్‌గా వుండేది. పార్టీల వరుసలో, ఎప్పుడూ ఇలాగే తీసుకోవలెనని కోరుతున్నాను. మీరు చెప్పేది రూలింగ్‌గా భావిస్తాము.

**Chairman:-** As long as I sit here, I will follow.

**Sri P. Nageswara Rao:-** We wish you should always sit here.

శ్రీ సిహెచ్. విద్యాశాగరరావు:- స్పీకర్ సార్, విద్యాధరరావుగారు చాలా విషయాలు చెప్పారు. నేను రిపీట్ చేయను. తోటి శాసనసభ్యులు కృష్ణారెడ్డి వ్యక్తిగత కక్షతో గాని, లేకపోతే తెచ్చిన మోతాదును గురించిగాని నేను మీ ముందు చెప్పడానికి సిద్ధంగా లేను. గంజాయి కేసు అన్న సందర్భంలో వచ్చింది. ఇది సెపరేట్ కేసు. It is a separate case. It is no way connected with this 304 అది సబ్జెక్టు వేరుగా వుంది. ఈ క్వశ్చన్ ఎల్.ఏ.క్యూ. నెం. 4655 చంద్రబాబునాయుడుగారు లేవదీసినప్పుడు, అప్పుడున్న ముఖ్యమంత్రిగారు దీన్ని యాక్సెప్ట్ చేశారు. ఎంక్వయిరీకి ఆదేశించడం జరిగింది. కె.వి. నటరాజన్ ఇంత జరిగిన తరువాత....

(ఇంటరప్షన్స్)

గత సమావేశములో చంద్రబాబునాయుడుగారు స్టార్డ్ క్వశ్చన్ వేశారు. (క్వశ్చన్ నెం. 4655) దీన్ని ఆధారంగా ఎంక్వయిరీ వేయడం, కె.వి. నటరాజన్ రెండు వాల్యూమ్స్ రిపోర్టు ఇచ్చారు. అతను చాలా కష్టపడి రిపోర్టు ఇస్తే, కె.వి. నటరాజన్‌గారికి శిక్ష పడింది. ప్రభుత్వపరంగా మీరు ఏవిధంగా స్పందించారు? అనే అంశాన్ని ఇక్కడ చూడాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వము వచ్చినంతమాత్రాన ఒక అడ్వకేట్‌ను జైలుకు పంపాలని, అతన్ని డిస్క్వాలిఫయ్ చేయాలని చెప్పడం లేదు. ప్రభుత్వము ఒక శాసనసభ్యుడిపై రిపోర్టు వచ్చినప్పుడు, దాన్ని ఏవిధంగా సీల్‌చేసి, సభకు తప్పుడు సమాచారాన్ని అందించడానికి ప్రయత్నము చేశారన్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వపరంగా వచ్చిన రిపోర్టులో జనరల్‌గా రిపోర్టు ఇచ్చారు. ఇందులో మొత్తం 22 మంది అడ్వకేట్స్‌గాని, మిడిల్‌మెన్ గానీ, వారు అక్రమంగా కాంపెన్‌సేషన్ ఎమౌంట్‌ను కాజేశారని 13 లక్షల 77 వేల వరకు ఆ ఎమౌంట్ వుంటుందని, దానిని ఏవిధంగా రికవరీ చేస్తామనేది స్పష్టంగా చెప్పకుండా, దానికి ఎవరు అర్హులు ఎవరికి ఆ డబ్బులు చెందాలి? అది తెలియకుండా, We are going to recover the amount. నటరాజన్ రిపోర్టు అయిన తరువాత, కొన్ని రెకమండేషన్స్ వారు చేశారు. శాసనసభ ముందు నటరాజన్ రిపోర్టు పెట్టకపోతే, 304లో కూడా విస్తృతమైన చర్చ జరిగే అవకాశము లేదు. ఒక శాసనసభ్యుడు అడ్వకేట్‌గా వున్నటువంటి క్రిష్ణారెడ్డి మీద ఫయిండింగ్స్ చాలా స్పష్టంగా వున్నాయి. అక్రమంగా డబ్బులు చెల్లించడం జరిగింది. అంతేకాకుండా రిపోర్టులో తప్పుడు సమాచారం ఇచ్చారు. అసలు ప్రభుత్వానికి ఎలాటి నష్టము కలగదు. 15 వేల ఎకరాలకు డబ్బు ఇవ్వవలసి వుండగా, 16 వేల ఎకరాలకు డబ్బులు ఇచ్చినట్లు ఒక సందర్భంలో చెప్పడం జరిగింది. ల్యాండ్ లార్డ్స్, ప్రభుత్వము కాంప్రమైజ్‌కు వచ్చినట్లయితే, అడ్వకేట్ అవసరమే వుండదు. ఇక్కడ భూమిని కోల్పోయిన వారు నష్టపోయారు. ఇందులో క్రిష్ణారెడ్డిగారికి వచ్చినప్పుడు తన కొడుకు ఫిక్టిషియస్ పేరు మీద అతను డబ్బు తీసుకొన్నారు. ఇందులో ఒక సెంటెన్స్ చదువుతాను - He has committed offences like fraud, cheating and criminal misappropriation of the amount but the

C.B.C.I.D. Officials have not filed the charge-sheet. మీరు రిపోర్టు అంతా సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చినప్పుడు, ఇందులో వున్న లక్షలాది రూపాయలు కమీషన్ వున్నాకూడా యూజ్‌చేసి, అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుడు కాబట్టి, సి.బి.సి.ఐ.డి. వారు కిష్టారెడ్డి పేరు ఎఫ్.ఐ.ఆర్.లో లేకుండా చేశారు. రికవరీ కాకుండా చేశారు. ఇది చాలా స్పష్టంగా కనబడుతుంది. వెంటనే ప్రభుత్వము బేసింగ్ ఆన్ దిస్ రిపోర్టు సి.బి.సి.ఐ.డి.కి, చార్జిషీట్ ఫయిల్ చేశారు. కొంత మంది అడ్వకేట్స్, మిడిల్‌మెన్ మీద కేసు పెట్టినట్లు 304లో కూడా వుంది. ఇంటర్‌ప్రిటేషన్ మీద వుంది. He is not standing as accused inspite of this report. కోర్టు ఎవిడెన్స్ అదంతా చూచిన తరువాత, స్పీకర్‌గారు బార్ కౌన్సిల్‌కు ఇంటిమేట్ చేయాలి. బేసింగ్ ఆన్ దిస్, ప్రయిమాఫేసీ వుంది. ఫ్రాడ్ చేసినట్లుగా వుంది. కాబట్టి.... about the character not only as a legislator and as an advocate of the bar council....

(Interruptions)

మీరు చిన్నచిన్న అధికారుల మీద చర్యతీసుకున్నారు. ఒక అధికారి చనిపోయారు. మిగతా అధికారుల మీద చర్యతీసుకుంటారు. ఖచ్చితంగా వారి మీద వెంటనే కేసు నమోదుచేయాలి. కాంపెన్‌సేషన్ ఇల్లీగల్‌గా కాజేశారు. సంబంధించిన ఎం.ఆర్.ఓ. కార్యాలయాన్ని ఎంక్వయిరీ చేయించండి. కొన్ని కొన్ని సందర్భములలో అడ్వకేట్‌తో చెప్పించే సంప్రదాయం వుంది. ఫ్రాడ్ అయిన తరువాత హైకోర్టు నుండి చీఫ్ జస్టిస్ ప్రతి జిల్లాకు ఆదేశాలు పంపి, అడ్వకేట్ పేరుతో చెక్ వుండటానికి వీలులేదు ఇండివిడ్యువల్‌కు ఇవ్వాలని ఇదివరకే వచ్చాయి. చీఫ్ జస్టిస్ ఆదేశాలకు భిన్నంగా ఇక్కడ జరిగిందంటే అధికారులు కలిసిపోయారన్నది కనబడుతున్నది. డబ్బు రికవరీ చేసి, ల్యాండు వాళ్ళకు డబ్బు ఇవ్వాలని రిపోర్టులో వుంది. వెంటనే డబ్బు ఇప్పించాలి, కమిటీ రిపోర్టు సభ ముందు పెట్టాలి. ఆ రిపోర్టు ఇప్పుడు అందరి దగ్గర వుంది కాని, ఫార్మల్‌గా అందరికి రిపోర్టు ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వము తరఫున ఏదయితే రిపోర్టు వుందో అది సభ ముందు పెట్టకపోతే శాంటిటీ లేదు. శాంటిటీ వున్నటువంటి రిపోర్టు లేకుండా దాన్ని సప్రెస్ చేస్తే, ప్రభుత్వానికి కూడా శాంటిటీ లేదు. అది గుర్తించుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టుకు సంబంధించి 640 ఎకరాలు మెదక్ జిల్లాలో ముంపుకు గురయింది. రెండు గ్రామాలల్లో, సుమారు ప్రభుత్వ సమాధానము ప్రకారం రూ. 1,44,76,000లు నష్టపరిహారంగా ఇచ్చారు. ఇందులో అవకతవకలు జరిగాయనే అభిప్రాయంతో శాసనసభలో ప్రశ్న వచ్చిన తరువాత, సి.ఎల్.ఆర్. గారిని ఎంక్వయిరీకి పంపారు. ప్రభుత్వము ఒప్పుకుంటున్నది. భూమి వాల్యుయేషన్
11·30 చేయడంలో హైస్కేల్డ్ వెళ్ళారని వారి రిపోర్టులో ఒప్పుకున్నారు. మిడిల్ మెన్‌కు, ఎవరైతే మధ్య దళారీలు వున్నారో వారికి నష్టపరిహారం తీసుకోడానికి వీలులేదు. అయినా సరే

రూల్స్‌కి ఎగెనెస్ట్ మిడిల్ మెన్‌కి నష్టపరిహారం ఇచ్చారు. ఇది అంతా బ్యాంకుక్ ఇవ్వ వలసినటువంటి డబ్బు కూడా చెల్లించకుండా దుర్వినియోగం చేసినటువంటి పరిస్థితి ఒప్పు కుంటున్నారు. ఇట్లా ఏడెనిమిది అంశాల మీద ప్రభుత్వం ఒప్పుకుంది సి.ఎల్.ఆర్. రిపోర్టు. తరువాత వారు చెప్పేది చూస్తే ఆశ్చర్యం కలుగుతూ ఉంది. నేను చదివి వినిపిస్తాను. Report submitted to Government vide letter dated 19.9.91. Government after examining the matter in detail and in view of the fact that no financial loss occurred in view of the fact that no financial loss occurred to Government, finally dropped further action issuing severe warning to the three delinquent officers to be careful infuture.' ఇవన్నీ ఒప్పుకున్నది ఒక ఎత్తు. ఈ ఒక్క మాట ఒక ప్రక్కన పెట్టి ఫైనాన్షియల్ లాస్ లేదని చెప్పేశారు. అందుకని ఫ్యూచర్‌లో జాగ్రత్తగా ఉండమని వారన్ చేస్తారు. సి.ఎల్.ఆర్. రిపోర్టుకి అర్థం ఏమిటండి? తుంగలో తొక్కవచ్చు. You are not honouring the report of the Commissioner for Land Revenue. If you are accepting in toto....ఏ పేరా ఎందుకు వ్రాయాలి. ఫైనాన్షియల్ లాస్ లేదాండి? ఆ ముందు ఫైండింగ్స్‌కి దీనికి సంబంధం ఏమిటి? అట్లాగే ఇంకొక పేరాలో Based on the suggestions of the Enquiry Officer, District Collector, Medak has been requested to take action by filing civil suits against the middlemen/Advocates numbering 22 who were paid an amount of Rs. 13.78 lakhs though no interest existed on the land acquired.... ఆ భూమి తీసుకున్నటువంటి, సంబంధము లేనటువంటి వారికి సుమారుగా రూ. 13.78 లక్షలు పే చేశారు. అయినా ఫైనాన్షియల్ లాస్ లేదంటున్నారు, వదలిపెట్టండి. Who are these 22 persons. వీరు పేరులు చెప్పడానికి ఇష్టపడక పోవడం పేర్లు అంటే భయపడుతున్నారు. ఎందుకండీ భయం? మీ పార్టీకి సంబంధించిన, అధికారపార్టీ ఎమ్.ఎల్.ఏ. . ఉన్నాడని చెప్పరా; బియాండ్ డౌట్ సి.ఎల్.ఆర్. రిపోర్టు మీకు పంపించారు వాల్యూమ్స్ । అండ్ టు కూడా Through you I am demanding Sir, as to who are these 22 persons? నా దగ్గర కూడా లిస్టు ఉంది. చదవమంటే చదువుతాను, అయినా వద్దండి. I don't want to waste your time. ఇందులో డైరెక్ట్‌గా కిష్టారెడ్డిగారు, నారాయణఖేడ్ ఎమ్.ఎల్.ఏ. గారికి పే చేసినది రూ. 1,98,790. ఆయన జూనియర్ అడ్వకేట్‌కు రూ. 2,11,172 పే చేశారు. ధర్మా రెడ్డి, ఫికు్య్రవస్ సన్ ఆఫ్ కృష్టారెడ్డికి రూ. 53,170 పే చేశారు. అంటే బియాండ్ డౌట్ అధికార పార్టీలో ఉన్నటువంటి, అత్యున్నత పదవుల్లో ఉన్నటువంటి వారు ఇందులో ఈ డబ్బు దుర్వినియోగం అయిన దానిలో బాధ్యతవహించవలసిన అవసరం ఉంది. నేను ఎక్స్‌పెక్టు చేశాను. ఎందుకంటే Congress has got some culture. వెనుకటికి

పండిట్‌జీ ప్రధానిగా ఉన్న కాలములో ప్రతాప్‌సింగ్ ఖైరాన్ మీద విమర్శలు వచ్చాయి, అవినీతి విమర్శలు. ప్రక్కకు పెట్టి ఉమ్మడి పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయనను రిజైన్ చేయమని అడిగారు. నేను ఎక్స్‌పెక్ట్ చేశాను. దీర్ఘకాలిక రాజకీయ అనుభవం ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు వచ్చారు, ఇంత ఓపెన్ ఫైండింగ్ వచ్చిన తరువాత అయ్యా మీరు రిజైన్ చేయమని చెప్పవచ్చు కదండి, పార్టీ నుంచి రిమూవ్ చేయవచ్చు కదండి. ఇదే సి.ఎల్.ఆర్. రిపోర్టును మనము ఆమోదిస్తే ఆయన డిస్‌క్వాలిఫికేషన్‌కి గురికావాలి. ప్రభుత్వ డబ్బును తాను పొందడానికి అర్హత లేనటువంటి డబ్బును సుమారు రూ. 4 లక్షలు ఆయన, ఆయన జూనియర్ కలిసి తీసుకున్నారు. ఇంతకంటె దుర్వినియోగం ఏమి కావాలి? ప్రభుత్వ డబ్బును అన్యాక్రాంతము చేసినటువంటి మనిషి ఒక పదవిలో ఉండడానికి ఎట్లా అర్హులు? ఆ పార్టీ అయినా తీసివేయాలి లేకపోతే మనము రిజల్యూషన్ అయినా పాస్ చేయాలి. ఇటువంటి వారు డిస్‌క్వాలిఫై కావాలి. If they are sincere they would hav gone to that extent. కాని వారు సిన్సియర్ కాదు. ఎందుకంటే ఆఖరు పేరాలో ఏమి చెపుతున్నారు అంటే 'In view of the above action taken by the Government there is no need to place the enquiry report of Commissioner of Land Revenue on the Floor of the House.' ఏమి సివిల్ సూట్‌కి పొమ్మని. ఇంక ఏమీ లేదు. వారన్ చేస్తారు. It is an open secret. ఇప్పుడు మీ దగ్గరకు వచ్చింది. ఎందుకంటే వారు అంతా పెద్దలు. మీ మధ్యన మా మధ్యన ఆ రిపోర్టు పెడితే ఎంత హాయిగా ఉండేది. మీరు ఏమి దాచడానికి ప్రయత్నం చేస్తున్నారు? ఈవేళ దాచే సమస్య లేదు. Because it is an open secret.... కాపీలు బయటకు వచ్చాయి. మా దగ్గరకు కూడా వచ్చాయి. సర్క్యులేట్ అవుతూ వున్నాయి ఈ సభలో, ఎందుకండీ పంతాలు? ఇప్పుడయినా సరే అఫిషియల్ రిపోర్టు ప్లేస్ చేయండి. మీకు వేరే రకమైన అభిప్రాయం లేకపోతే. ఈ రూ. 1.44 కోట్లలో ఎక్కువ భాగం దుర్వినియోగం అయింది. పర్సెంటేజీలు మీకు కూడా తెలుసు. నాకు కూడా తెలుసు. కనస్ట్రక్షన్ వాటిల్లో 5 శాతం 10 శాతం వాటికి వీటికి ఖర్చుల క్రింద మిస్‌లేనియస్ ఏవో లంచాలుగా తీసుకుంటారు. కాని మిడిల్‌మెన్ హ్యాకోర్టు ఆర్డర్ ప్రాకారంగా తీసుకోవడానికి వీలులేదని జడ్జిమెంటు ఉన్న తరువాత మీరు మిడిల్‌మెన్‌కి ఎట్లా పే చేశారు? బ్యాంకుల ద్వారా పోవాలి ఆ డబ్బు. మీరు కేష్ ఎట్లా ఇచ్చారు? Everything is irregular. అంటే చాలా మంది కొల్యూడ్ అయి చేసినటువంటి పరిస్థితి కనిపిస్తోంది. నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. వారికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడయినా అఫీషియల్ రిపోర్టు పెట్టమంటున్నాను. అనఫిషియల్‌గా మా దగ్గర రిపోర్టులు వున్నాయి. Page to page we stand by it and even then I demand.... మీ ఆఖరి పేరా బాగాలేదు. మీ చిత్తశుద్ధిని శంకించవలని వస్తోంది. Do you want cover the facts? 22 పేర్లు ఏమిటో బయటపెట్టాలి. అందులో మీ ఎమ్.ఎల్.ఏ. ఉంటే ఏమి ఏక్షన్ తీసుకుంటారు చెప్పవలసిన అవసరం ఉంది.

ఈ డబ్బును రాబట్టడం కోసం సివిల్ సూట్స్ కాకుండా వారికి ఏమైనా అస్థులు ఉంటే వాటిని జప్తుచేసి ఈ ప్రభుత్వ డబ్బును రాబట్టడానికి ప్రయత్నం చేస్తే న్యాయం చేసిన వారము అవుతాము. లేకపోతే పదేపదే ఇటువంటి కుంభకోణాలు జరుగుతూ ఉన్నాయి. Day in and day out we are bring one after another..... అందుకని ఈవేళ చివరకు మాకు వేరే మార్గం లేక We also want to move the no confidence motion against the Government. బాధతో, మాకు ఏమీ ఇది లేదు ఈ ఐదారు నెలలలో కొంప మునిగిపోయేది ఏమీ లేదు వారు పరిపాలనచేస్తే. కాని ఇట్లా రోజు ఇటువంటి కుంభకోణాలతో ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం అవుతూ ఉంటే చూస్తూ కూర్చున్నటువంటి పరిస్థితి చూస్తే ఒక క్షణం కూడా ఈ ప్రభుత్వం పరిపాలించ డానికి వీలులేదనే మేము తీర్మానం కూడా పెట్టాము. Even at this...మీద్వారా నేను కోరుతున్నాను. గవర్నమెంటు డబ్బును రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. ఆ ఎమ్.ఎల్.ఏ.ను డిస్క్వాలిఫై చేయాలి. మీ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి. సి.ఎల్.ఆర్. రిపోర్టు మన ముందు పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Chairman:- Now the House adjourned for tea-break.

(The House then adjourned at 11.38 a.m.)

(సభ తిరిగి గం. 12.17 ని.లకు సమావేశమైంది)

(శ్రీ టి. వెంకయ్య అధ్యక్ష స్థానంలో వున్నారు)

<u>304 నిబంధన క్రింద అంశము :</u> (కొనసాగినది)

**"సింగూరు ప్రాజెక్టు క్రింద భూములకు నష్టపరిహారం చెల్లింపునకు సంబంధించి శ్రీ కె. వి. నటరాజన్‌చే విచారణ".**

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టుయొక్క భూములకు నష్టపరిహారం విషయంలో నాకంటే ముందు మాట్లాడిన సహచరులు చాలా విషయాలు చెప్పారు. నేను ఆ వివరాల్లోకిపోను. క్లుప్తంగా కొన్ని పాయింట్స్ మాత్రం సభముందు ఉంచుతాను. ముఖ్యంగా సింగూరు ప్రాజెక్టు క్రింద 8 గ్రామాలనుంచి చాలా అక్రమాలు జరిగాయని వచ్చిన కంప్లెయింట్స్‌ను ఆధారంచేసుకొని చంద్రబాబునాయుడుగారు ఎల్.ఎ.క్యు.నెం. 4655 ను వేశారు. మాకు కూడా అక్కడ అక్రమాలు జరిగాయని రిపోర్ట్స్ వచ్చాయి. ఆ విషయాన్ని గురించి ఆనాడు ప్రస్తావించినప్పుడు చీఫ్ మినిస్టరుగారు

అంగీకరించి ఒక కమీషన్‌ను నియమించారు. ఆ కమిషన్ థరో ఎంక్వయిరీచేసి అక్కడ జరిగిన అక్రమాలపై రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టును సభముందు ఉంచడానికి ప్రభుత్వానికి ఎందుకు భయమో మాకు అర్థం కావడంలేదు. రిపోర్టు వచ్చి చాలా కాలం అయినా ఎందుకని ప్రభుత్వం ఈ విషయాన్ని దాటవేస్తున్నదో అర్థం కావడంలేదు. పత్రికలలో వస్తాయి, అనధికారంగా వస్తాయి కాని సభముందు పెట్టడానికి ప్రభుత్వం వెనుకంజ వేస్తోందంటే మేరు తప్పుచేస్తున్నారన్న విషయం స్పష్టంగా తెలిసి ఎవరేమనుకొన్నా అనుకోనీ, మేము ఎందుకు అంగీకరించాలన్న భయంతో దాటవేస్తున్నారన్నది నా అభిప్రాయం. 8 గ్రామాలకు సంబంధించి కంప్లైయింట్స్ వస్తే కేవలం రెండు గ్రామాలలో మాత్రం విచారించమన్నారు. బోరంచ, కోడూరు, బొమ్మాడ, సిర్పూరు వగైరా 8 గ్రామాలలో జరిగాయి. 8 గ్రామాలలో రెండు గ్రామాలు మాత్రమే విచారించాలని గవర్నమెంటు ఆర్డర్ వేసింది. ఆ రెండూ, న్యాల్కర్ మండలంలో హుస్సేన్‌నగర్, తరువాత మనూర్ మండలంలో దస్వార్ గ్రామం యీ రెండు గ్రామాలు విచారణ జరిపి రిపోర్టు యివ్వాలని చెప్పింది. ప్రభుత్వం తరఫున యిచ్చినటువంటి వివరాలు కనుగొన్న సందర్భంలో కొన్ని, అక్రమాలు జరిగాయని తెలిసింది. అదనపు పేమెంటు యిచ్చారని తెలిసింది. అర్హులు కానివారికి కూడా ఇచ్చారు అని వారు యిచ్చిన తెలుగు, ఇంగ్లీషు నోట్‌లో ఆ విషయాలు అంగీకరించారు. అసలు ఎవరు దానికి బాధ్యులు? అక్రమాలకు పాల్పడింది ఎవరు? అక్రమాల్లో భాగస్థులు ఎవరు? వారి పేర్లు చెప్పడానికి ఎందుకు – చాలమంది పేర్లు, నాకంటె ముందు సహచరులు చెప్పారు. పత్రికల్లో కూడా వచ్చాయి అంటే, దీన్ని గవర్నమెంటు, అధికారపక్షం శాసనసభ్యున్ని దాచిపెట్టడానికి బుద్ధిపూర్వకంగా యీ పని చేస్తున్నదని చెప్పుతున్నాను. ఒక్క వాక్యం నేను చెప్పుతాను అధ్యక్షా. 8 గ్రామాల్లో జాయింటు కలక్టరుగారు ఒక రిపోర్టు యిచ్చారు. నష్టపరిహారానికి సంబంధించినంతవరకు ఒక డ్రాఫ్టు రిపోర్టు ఫైనలైజ్‌చేశారు. దానిలో యీ శాసనసభ్యుడు అయిన కృష్ణారెడ్డిగారి జోక్యంతో అది సరిచేయబడిందా లేదా అని నేను సూటిగా అడుగుతున్నాను. అడివిరెడ్డి అనే పేరు దానికి చేర్చారా లేదా? చేర్చడమే కాదు, అడివిరెడ్డి అనేటాయనకు కృష్ణారెడ్డి ద్వారా 5 లక్షల 55 వేల 559 రూపాయలు వారు డ్రా చేశారు. ఈయన మధ్యవర్తి. యీమధ్యవర్తిగా వుండి 5 లక్షల 55 వేల 559 రూపాయలు యిచ్చిన మాట నిజం కాదా? దీనిమీద అక్కడ అది ఒకటి. దీనితోపాటు కొంతమంది హైకోర్టుకు వెళ్ళారు. కోర్టుకు వెళ్ళిన సందర్భంలో ఒక తీర్పు ఇచ్చారు. ఎవరు అయితే బెనిఫిషరీస్ వున్నారో వారు న్యాయం జరగాలని కోర్టుకు పోయారు. ఎకరాకు 15 వేల 500 రూపాయలు అని తీర్పు ఇచ్చింది. కాని వీరు 16500 గా నిర్ణయం చేసారు. కొన్నిచోట్ల 13 వేలు చేస్తే హైకోర్టు యిస్తే దాన్ని 16500 చేశారు. మరొక ఊరిలో కోర్టుకుపోతే 15500 వుంటే, 16500గా పెట్టారు. దీని అర్థం ఏమవుతుందని అడుగుతున్నాను. ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాలేదా? అన్ని తెలిసిన మంత్రిగారు చాలా తేలికగా చెప్పుతూ యింతకంటె ఘోరం మరొకటి ఏమీ వుండదు. మేరు యిచ్చిన దానిలో సి.ఎల్.ఆర్. విచారించిన దానిలో 14 లక్షల రూపాయలు మింగేశారని వున్నది. యిట్లాంటివి, అన్ని గ్రామాలలో విచారిస్తే ఎంతో బయటకు వస్తుంది అని తెలియదా? త్రాగడానికి గుక్కెడు

మంచినీరు లేక గొంతు ఎండిపోతుంటె గుక్కెడు మంచినీరు యివ్వలేని మీరు మీ శాసన సభ్యునికి కొంతమంది అవినీతిపరులకు, కాంట్రాక్టర్లకు లక్షల, కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతుంటె, మీకు చీమకుట్టినట్లు కూడా లేదు. అంటె అవినీతిని మీరు ప్రోత్సహిస్తున్నారని రుజువు కావడం లేదా? ఇంకో విషయం చాలా నిర్దుష్టంగా సి.ఎల్.ఆర్. చెప్పారు. మోసం చేసినటువంటి ఈయన, కృష్ణారెడ్డిగారి మీద ఒక పెద్ద కామెంట్‌చేశారు. దీని మీదనే, మొత్తం పేర్లు తారుమారు చేశారు. రికార్డు టాంపర్ చేసినట్లుగా కామెంట్ చేసినట్లు నాకు వచ్చింది. ఆ కామెంట్ నిజం కాదా మీరు చెప్పాలి? "C.B.C.I.D. officials have not filed charge sheet even this day due to political considerations to save P. Kista Reddy, M.L.A." ఈయన మీద కనీసం, ఏ రకమైన కేసుపెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. షీల్డు చేయడం కాదా అని అడుగుతున్నాను. దీనిలో చాలా క్లియర్‌గా చెప్పారు. అడివిరెడ్డి అనే ఆయన పేరుతో తీసుకున్నాడని చాలా స్పష్టంగా కామెంట్ చేసింది వున్నది. డిప్యూటీ తాసిల్దారు కుమ్మక్కు అయి చేసినదానిలో చాలా స్పష్టమైన రిమార్కుస్ పాసు చేసినప్పటికీ కూడా కేసు పెట్టలేదు. యిన్ని దుర్మార్గమైన చర్యలకు పూనుకున్న వారిపై ఏమి చెప్పారు అంటే, సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయమంటే, చేసిన తరువాత టాంపరింగ్ ఆఫ్ రికార్డ్స్ అండ్ పేమెంట్సు రిసివ్డ్ అని చాలా స్పష్టంగా చెప్పితే మీరు ఏక్షన్ తీసుకోవడానికి ఎందుకని ఆయనను అడ్డు పెట్టుకుంటున్నారు? మీ పార్టీలో ఉంచుకోవడం. యిలాంటి పెద్దమనిషిని ఎంతమందినైనా చేర్చుకోండి, ఎక్కడికైనా పోండి మాకు అభ్యంతరం లేదు. అంతర్గత వ్యవహారాలు – అలాంటి పెద్దలు రికార్డుసు టాంపరింగ్ చేసే, మనుషులు లేకుండా, మనుషులను సృష్టించి అక్రమాలకు పాల్పడిన ఎం.ఎల్.ఏ.లను మీరు ఎంతమందిని అయినా చేర్చుకోండి మాకు అభ్యంతరం లేదు. క్రిమినల్ కేసు పెట్ట లేదు. మీరు స్పైలెంటుగా కొంతమంది అధికారులను వదలిలేశామని చెప్పి మీరు యిచ్చిన రిపోర్టులో వుంది. యీనాటివరకు కూడా క్రిమినల్ కేసులు పెట్టలేదు. సివిల్ కేసులు అంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది? క్రిమినల్ కేస్ పెట్టారా పెట్టలేదు. ఎందుకు ప్రాసిక్యూట్ చేయకుండా మీరు దాచిపెడుతున్నారు. యింతకంటె ఘోరమైన విషయం మరొకటి లేదు. అందుకని వీరిపై క్రిమినల్ ఏక్షన్ తీసుకోవాలని తమద్వారా మనవిచేస్తున్నాను. ఈయనగారికి లేనటువంటి పేరు, తన కొడుకు పేరు పెట్టి, ఆ కొడుకు ఎవరో చెప్పలేక పోయారని కమీషన్ ముందు దానిలో వుంది. ధర్మారెడ్డి అనే పేరుతో తీసుకున్నాయన, ఆ పేరుగల ఆయన బహుశః ఆయన కొడుకు అయి వుండవచ్చు అని డిప్యూటీ తహసీల్దారు ఎవరు అయితేనష్టపరిహారం ఇచ్చారో – యిచ్చిన ఆయన దగ్గర కృష్ణారెడ్డి స్వయంగా అంగీకరించారు. ఆయన ఏమో కొడుకు అయి వుండవచ్చు అని అక్కడ డిప్యూటీ తహసీల్దారు చెప్పితే గాని కృష్ణారెడ్డిగారు ధృవీకరించలేకపోయారు. ఇంతకంటె మోసం యింకేమి వుంటుంది. నష్టపరిహారం తీసుకోవచ్చు, ఆయన ధృవీకరించలేకపోయారు. ఇంతకంటె ఘోరమైన విషయం యింతకంటె తప్పుడు విషయం యింకేమైనా వుంటుందా? అందుకని

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం : "సింగూర్ ప్రాజెక్టు క్రింద భూములకు నష్టపరిహారం చెల్లింపుపై శ్రీ కె.వి. నటరాజన్ విచారణ గురించి."

నేను మనవిచేసేది ఏమిటంటే, యిలాంటివారు, ఫ్రాడ్, చీటింగ్ అండ్ క్రిమినల్ మిస్‌ఎప్రొప్రియేషన్ ఆఫ్ ఫండ్స్ చేసినవారిపై సి.బి.సి.ఐ.డి. అఫిషియల్స్ ఛార్జిషీట్ ఫైలు చేయలేదు. ఇప్పటివరకు కూడా ఆయన మీద ఛార్జిషీటు ఫైలు చేయలేదని మీ కమీషనరుగారు యిచ్చాడు. ఆయన చీటింగు చేశాడు; మోసంచేశాడు; క్రిమినల్ – మిస్‌ఎప్రొప్రియేషన్ చేశాడు. దానితో బాటు వారు ఎన్నోనేరాలకు పాల్పడినా ఆయనను మీ పార్టీలో వుంచుకోండి, మరి ఊరేగండి? మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వ ధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసినటువంటి వారిపై తప్పుడు పేర్లపై తీసుకొన్న వారిని కాపాడడానికి పూనుకోవడం, యిది ఏరకమైన నీతి? ఏరకంగా సమర్థనీయం? అని నేను అడుగుతున్నాను. యిప్పటికైనా క్రిమినల్ ఏక్షన్ తీసుకుంటారా లేదా, ప్రభుత్వపరంగా యిలాంటి వారిపై కేసులు పెట్టవలసిన బాధ్యత మీ మీద వున్నది కాబట్టి, ఆ రకంగా చర్యతీసుకోవాలని – తీసుకుంటారా లేదా అని మంత్రిగారు సమాధానం యిచ్చిన తరువాత నేను వివరాలు అడుగవచ్చు.

12.30 ము. శ్రీ ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్):– అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టులో ముంపు భూములకు నష్టపరిహారం చెల్లించడంలో అనేక అవకతవకలు జరిగినట్లుగా, అవకతవకల విషయంలో ప్రధాన నిందితుడుగా నారాయణ్‌ఖేడ్ శాసనసభ్యుడు శ్రీ కిష్టారెడ్డి అని, ఆయన అనేక అవకతవకలకు పాల్పడినట్లుగా కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవిన్యూ చాలా స్పష్టంగా నివేదిక యిచ్చి వున్నారు. ప్రభుత్వం వారు ఎందుకో, ఏమో కానీ ఆ నివేదికను బయటపెట్టవలసిన అవసరం లేదని అన్నారు. మేము కావాలని అడిగినప్పుడు, తామే మా 294 మంది సభ్యులకు సర్క్యులేట్ చేయవచ్చు. నివేదికలోని అనేక చోట్ల, అనేక పేజీలలో, అనేక సందర్భాలలో కిష్టారెడ్డి మీద కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవిన్యూ స్పష్టమైన ఫైండింగ్స్ యిచ్చారు. నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి తొక్కిపెట్టే దౌర్భాగ్యం ఏర్పడిందనేది ఆరోపిస్తున్నాను. ఈనాడు స్పష్టంగా, బహిరంగంగా, నగ్నంగా ఇదంతా బయటకు వచ్చిన తరువాత కూడా వారి శాసనసభ్యుడిని కాపాడుకోవడానికి, ప్రభుత్వం తన అసమర్థతను రుజువు చేసుకుంటుందా అనే అడుగుతున్నాను. ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారా? నాకు ముందు మాట్లాడిన తోటి శాసనసభ్యులు చెప్పిన దాన్ని నేను చర్వితచర్వణం చేయదలచుకోలేదు. ప్రభుత్వం 22 మంది వ్యక్తులనుండి రికవరీ చేస్తామని చెప్పింది. పేర్లను ఎందుకు చెప్పలేదు? పేర్లను తెలియచేయడానికి అభ్యంతరం ఏమిటి? వీటన్నింటినీ ప్రక్కకు పెట్టి నగ్నంగా బయటపడండి. ఎంత ప్రయత్నం చేసినా ఈ విషయం దాచలేరు. అనేక మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు కూడా ఈ విషయంలో ఏవగింపుతో వున్నారు. ఈనాడు మా జిల్లాలో యిది-ఒక ముఖ్య చర్చనీయాంశం అయింది. ఇప్పటికైనా నైతిక విలువలను పాటించి వారి పార్టీకి, ప్రభుత్వానికి సవాలుగా పరిణమించింది కాబట్టి యిప్పటికైనా స్పష్టంగా బయటకు వచ్చి ప్రజలకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. సి.ఎల్.ఆర్.గారు తమ నివేదికలో కిష్టారెడ్డిగారు ప్రభుత్వాన్ని, రైతులను మోసం చేసినట్లుగా చెప్పారు. హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ఉత్తర్వులకు విరుద్ధంగా పోయారని చెప్పారు. ఇదంతా స్పష్టంగా కనబడుతున్నప్పుడు ఏమి చేస్తారు? ఆయొక్క 22 మంది

పేర్లను బయటపెట్టవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము. రెండు – కమీషనర్, ల్యాండ్ రెవిన్యూ యిచ్చిన రిపోర్టులో కిష్టారెడ్డిని తప్పు పట్టారా, లేదా? మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా స్పష్టంగా అడుగుతున్నాను. కిష్టారెడ్డిగారు సర్టిఫై చేసి ఫలానా వ్యక్తి నా కొడుకు అని చెప్పి, ధర్మారెడ్డి అనే వ్యక్తి పేరును, లేనిపేరును వున్నట్లుగా సృష్టించి 55 వేల రూపాయలు తీసుకున్నట్లు కమీషనర్ తమ రిపోర్టులో చెప్పారా, లేదా? మంత్రిగారు ఈ విషయాలన్నింటిని స్పష్టంగా తెలియచేయాలని డిమాండ్ చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను తెలుపుకుంటూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ వివరణను ముఖ్యమంత్రిగారి సంతకంతో మాకు అందించడం జరిగింది. నేను చాలా విచారపడుతున్నాను, ఎందుకంటే ముఖ్య మంత్రిగారు ఈ హౌస్‌లో ఒక వాగ్దానం చేశారు. 'అవినీతిని నిర్మూలిస్తాను' అని ఆయన ఈ హౌస్‌లో వాగ్దానం చేశారు. కానీ ఈ వివరణను చూసినట్లయితే అవినీతిని ప్రోత్స హిస్తున్నట్లు స్పష్టంగా కనబడుతోంది. నాకు చాలా విచారంగా ఉంది. మన ముఖ్య మంత్రిగారు వివరణమీద సంతకం పెట్టారు. 5.5.90 తేదీ నాడు ఈ కుంబకోణం విషయంలో నివేదిక కోసం కమీషన్ వేశారు. నివేదికలో ఒక విషయం స్పష్టంగా వుంది. (1) భూమి విలువ అధికంగా పేర్కొనబడింది. (2) జె. సి. అవార్డులను పాస్ చేసిన విషయంలో, అవార్డు పాస్ అయిన వారికి కాకుండా, వేరే వ్యక్తులు, మధ్యదళారీలు, ప్రభుత్వ ఉద్యోగులు కాజేసినట్లు స్పష్టంగా రిపోర్టు యిచ్చారు. (3) జిల్లా మరియు సెషన్స్ జడ్జి పేరిట జారీచేసిన చెక్కును రద్దుచేశారు. ఎంత దుర్వినియోగం జరుగుతోందో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా జాయింట్ కలెక్టర్ పాస్ చేసిన అవార్డులను తారుమారు చేశారు. తాము గమనించవలసిన అంశం మరొకటి కూడా వుంది. కమీషనర్‌గారు తమ రిపోర్టులో సి. బి. సి. ఐ. డి. కి అప్పచెప్పవలసిందిగా స్పష్టంగా వ్రాయడం జరిగింది. అయినా జాప్యం చేస్తూ, సంప్రదింపులు చేస్తామని అంటున్నారు. ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుతో సంప్రదింపులు ప్రారంభించారు. చివరలో సివిల్ కోర్టుకు పోవాలని అన్నారు. సివిల్ కోర్టుకు ఎవరు పోవాలి? సివిల్ కోర్టులో కేసులను దాఖలు చేయాలనడం ఎంత విచిత్రంగా వుందో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే ఆదాయపు పన్ను శాఖ కమీషనర్ సివిల్ కోర్టుకు పోవలసి వుంటుంది. ఇది కూడా వివరణలోనే వున్నది. ఇంత దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రానికి ఎందుకు పట్టిందో అర్థం కావడం లేదు. అవినీతిని ప్రోత్సహిస్తారా? ఈ అవినీతి ప్రోత్సాహం వారి ముఖ్యమంత్రికి ఉపయోగ కరమా? ఆయన ముఖ్యమంత్రి అయిన మరునాడే 'నేను అవినీతిని నిర్మూలిస్తాను' అని అసెంబ్లీలో వాగ్దానం చేశారు. ఆ వాగ్దానం ఏమయిందని ముఖ్యమంత్రిగారిని అడుగు తున్నాను. అవినీతి చేసిన వారు ఎంత పెద్ద మనుషులైనా సి. బి. సి. ఐ. డి. తో విచారణ చేయించి, తప్పు వుంటే అరెస్టు చేసి, ఇందులో ఇన్‌వాల్వ్ అయిన అధికారులను, అనధి కారులను, ఎం. ఎల్. ఏ. లను, లేదా సంబంధిత వ్యక్తులను, మధ్యదళారీలను, ఎంతమంది

వుంటే అంతమందిని అరెస్టు చేసి నిజాయితీని నిరూపించుకోవలసిన అవసరం వున్నది. కమీషనర్‌గారితో విచారణ చేయిస్తానని పంచాయతీరాజ్ మినిస్టర్‌గారు వాగ్దానం చేశారు. వారిని అడుగుతున్నాను మేము సి.బి.సి.ఐ.డి.కి యివ్వవలసిందిగా అప్పుడే డిమాండ్ చేశాము. దాన్ని తారుమారు చేయడానికి కమీషనర్‌గారికి యిచ్చారు. ఆయన నిజాయితీతో విచారణ చేసి రిపోర్టు యిస్తే, నివేదికను దాచిపెడతారా? దాచిపెట్టవలసిన గతి ఎందుకు పట్టింది? నిజాయితీ వుందా? నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమంటే, నిజాయితీ, చిత్తశుద్ధి వుంటే అవినీతిని నిర్మూలించాలనే ఉద్దేశం ఉంటే వెంటనే సంబంధిత అధికారులను, అనధికారులను అందరినీ అరెస్టుచేసి కేసు పెట్టి, డబ్బు రికవరీ చేయడానికి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

ముఖ్యమంత్రి తరఫున వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కుడుపూడి ప్రభాకరరావు) :– అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టు కోసం మెదక్ జిల్లా, న్యాలకల్ మండలం, హుస్సేన్‌నగర్ గ్రామంలోని 225 ఎకరాల 11 గుంటల భూమిని, మెదక్ జిల్లా, మనూర్ మండలం, ధనవార్ గ్రామంలోని 416 ఎకరాల 33 గుంటల భూమిని సేకరించడమయింది. హుస్సేన్ నగర్‌కు సంబంధించి 22.12.89 తేదీన, ధన్‌వార్ గ్రామానికి సంబంధించి 4.10.89 తేదీన భూమిని సేకరించినందుకుగాను అవార్డులను జారీచేయడమయింది. పై భూముల కోసం రూ. 144.76 లక్షల మొత్తాన్ని అవార్డు చేయడమయింది.

26.4.90 తేదీన అప్పటి పంచాయతీరాజ్, చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రిగారు శాసనసభ సమక్షంలో ఇచ్చిన హామీని ఆధారంగా చేసుకుని, భూమి నష్టపరిహార చెల్లింపు విషయంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణ విషయమై విచారణ జరపవలసిందిగా కోరుతూ భూమిశిస్తు కమీషనరుకు 5.5.90 తేదీ గల ఉత్తరువులను జారీచేయడం జరిగింది.

భూమి శిస్తు కమీషనరు ఈ విషయంలో తగురీతిగా విచారణ జరిపి, సవివరమైన నివేదికను సమర్పించారు. వారు కనుగొన్న విషయాలు యిలా వున్నాయి.

(ఎ) ధన్‌వార్, హుస్సేన్‌నగర్ గ్రామాలలోని భూముల విలువలను అధికంగా లెక్క కట్టడమయింది.

(బి) భూమితో ప్రమేయం లేని మధ్య దళారీలు/అడ్వకేట్లకు నష్టపరిహారం చెల్లించడం జరిగింది. వాటికి క్లెయిం పిటీషన్లను కూడా సమర్పించలేదు.

(సి) సంబంధిత ఫైళ్ళలో అవార్డుదారులు తమ సమ్మతిని ఇచ్చినప్పటికి, నారాయణ ఖేడ్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదుకు బకాయిలు చెల్లించలేదు.

(డి) జాయింటు కలెక్టరు ముసాయిదా అవార్డును ఆమోదించిన తరువాత, అవార్డులో లేనిపోనిది చేయడమయింది. తత్ఫలితంగా, అసమర్థనీయమైన, అనధికృత మార్పులు చోటుచేసుకున్నాయి. కాకుండా సేకరించే భూమిలో ఎట్టి హితము లేని వ్యక్తులకు చెల్లింపు చేయడమయింది.

(ఇ) అప్పటి జాయింట్ కలెక్టర్, మధ్యవర్తులు/అడ్వకేట్ల పేర్లతో కూడివున్న ముసాయిదా అవార్డును అనధికృతంగా ఆమోదించారు.

(ఎఫ్) కోర్టులో దామాషా మొత్తాలను డిపాజిటుచేయకుండానే వివాదస్పదమైన కేసుల విషయంలో కూడా చెల్లింపులు చేయడమయింది. జిల్లా మరియు సెషన్సు జడ్జి పేరిట జారీ అయిన చెక్కులను రద్దుచేస్తూ, అవార్డుదార్ల పేర్లమీద చెక్కులను సవరించడమయింది. ఈ చర్యను, జాయింటు కలెక్టరు ఇదివరకే ఆమోదించిన ముసాయిదా అవార్డును అక్రమంగా దిద్దినట్లుగా పరిగణించడం అవుతుంది.

(జి) అవార్డుదారులను సక్రమంగా గుర్తించకుండానే చెల్లింపులు చేయడమయింది.

(హెచ్) ఆదేశాలకు విరుద్ధంగా నష్టపరిహారం చెల్లింపులో క్రమరహితమైన పద్ధతులను అనుసరించడమయింది. కొందరు మధ్యవర్తులు/అడ్వకేట్లు చాలావరకు ఒకే మాదిరిగా 8 నుంచి 10 శాతం రేటు చొప్పున న్యాయోచిత సమర్థన లేకుండా లేదా క్లెయిములు లేకుండా నష్టపరిహారాన్ని పొందారు.

(ఐ) కొన్ని సందర్భాలలో, వకాలత్‌లను దాఖలుచేసిన వారు కాకుండా ఇతర అడ్వకేట్లు నష్టపరిహారాన్ని పొందారు.

భూమిశిస్తు కమీషనరు, తమ విచారణ నివేదికలో చేసిన సిఫారసుల ఆధారంగా, ఈ అక్రమాలకు బాధ్యులైన ఇద్దరు డిప్యూటీ తహసిల్దార్లను సస్పెన్షనులో ఉంచుతూ, మెదక్ జిల్లా కలెక్టరు 1·6·90 తేదీన ఉత్తరువులు జారీచేశారు. అయినప్పటికీ, 3·12·90 తేదీనాటి ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునల్ ఉత్తరువుల ఆధారంగా, వారిని సర్వీసులోకి తిరిగి తీసుకోవడమయింది. దరిమిలా, కర్తవ్యాన్ని ఉపేక్షించిన అధికార్లు పాల్పడిన అక్రమాల గురించి ఉమ్మడి విచారణను నిర్వహించడానికి ప్రభుత్వం అప్పటి జిల్లా జాయింటు కలెక్టరును విచారణాధికారిగా నియమించింది.

అప్పటి జాయింటు కలెక్టరు సమర్పించిన విచారణ నివేదిక ప్రాతిపదికగా, ప్రత్యేక డిప్యూటీ కలెక్టరును ఇద్దరు డిప్యూటీ తాసిల్దార్లకు చార్జి మెమోలను జారీచేయడం జరిగింది.

Sri K. Vidyadhara Rao:- I am not objecting. This reply is signed by Sri Vijaya Bhaskara Reddy, the Chief Minister. ఆయన పేరుతో వచ్చిన స్టేట్‌మెంట్‌ను ఈ మంత్రిగారు చదవడం ఎంతవరకు సమంజసం? He is very much here. He is not allowed to take action. He is reading out the statement of the Chief Minister. You see the statement. Statement is signed by the Chief Minister. I have lot of respect for Prabhakara Rao. He has no power to take action. So, we demand the Chief Minister to come to the House. 12·40 ము·

Chairman:- He (C.M.) has delegated the powers.

శ్రీ కె. విద్యాధరరావు:- డెలిగేషన్ చేసినప్పుడు జవాబు ముఖ్యమంత్రిగారి పేరుతో ఎందుకు రావాలి?

Chairman:- Chief Minister has delegated the powers.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను అర్థం చేసుకోలేకపోతున్నాను. మంత్రిగారి పేరుతోనే రావచ్చు కదా?

Chairman:- That is not correct.

Sri K. Vidyadhara Rao:- Sri K. Vijayabhaskara Reddy the Chief Minister signed. The letter is signed by C.M. is placed here and it is not correct thing. ఆయన పేరుతో వచ్చినప్పుడు, ఆయనే వచ్చి చెప్పవచ్చు కదా? Has he got his approval?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- దయచేసి విద్యాధరరావుగారు వెనక్కి తిరిగి చూసుకోవాలి. 1985వ సంవత్సరంలో వారి ప్రభుత్వంలో ఉన్నప్పుడు, నేను అపోజిషన్‌లో వారి స్థానం ప్రక్క ఉన్నాను. వారి 5 సంవత్సరాల టైంలో ఎంతమంది మంత్రులు అప్పటి ముఖ్యమంత్రిగారి తరపున ఆన్సర్ చెయ్యలేదు? డెలిగేషన్ అన్నప్పుడు మంత్రులు చదవకపోతే ఎవరు చదువుతారు?

Sri K. Vidyadhara Rao:- Exactly, you have come to the point. Whoever is deputed they have to give the answers. ఇక్కడ

సి.ఎం. పేరుతో సంతకం పెట్టి ఇచ్చారు. దానికే చెప్పాను. You are not competent to answer, because you are not competent to take action. You are only delegated with power. You have no authority to take action.

Chairman:- It is implied.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:-గతంలో వారి ప్రభుత్వంలో ఉండే మంత్రులుకూడా....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, Can he assure in the House that he will take action?

Chairman:- When he is authorised to answer any question it is implied....

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు ఉండరు కదా? సభ జరుగుతుంటే సభలో లేకుండా ఎక్కడకు వెళ్లారు?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- ఏమిటండీ ఆయన మాట్లాడేది?

Sri K. Vidyadhara Rao:- Sir, am I to make sarcastic remarks also? Why do you force us to make these remarks.

Chairman:- When he is authorised to answer....

(Interruptions)

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- తమరి ద్వారా అడుగుతున్నాను. గతంలో వారి ముఖ్యమంత్రి రామారావుగారు ఎన్ని గంటలు, ఎన్ని నిమిషాలు సభలో వున్నారు?

Sri K. Vidyadhara Rao:- Ramarao was in opposition. అందుకే వారు పాలకపక్షంలో ఉన్నారు. లీడర్ ఆఫ్ ది హౌస్ సభలోఉండవలసి ఉంటుంది. పార్లమెంటరీ డెమోక్రసీలో ప్రతి వారికీ తెలిసినదే. Leader of the House is supposed to be in the House.

(Interruptions)

It is the responsibility of the Leader of the House and that too when such a fraud is committed on the people I request through you to the Minister Mr. Prabhakara Rao to take action.

Chairman:- When the Minister is authorised to answer any question....

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- Is he competent to take action against the legislator?

Chairman:- It is not a question of competency here. When he is authorised to answer it is implied that he can take any action.

Sri K. Vidyadhara Rao:- Can he take action on M.L.A.?

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారికి డెలిగేషన్ ఆఫ్ పవర్ ఉంది. కాదనడం లేదు. ఆన్సర్ చెయ్యడానికి వారికి హక్కుంది. మేము అడిగేది ఆ పర్టిక్యులర్ మెంబర్ వారి పార్టీలో ఉండడానికి అర్హులుకారు. చర్యతీసుకుంటారా? Only with the consultation with the Chief Minister he can tell. తరువాత చెప్పినా ఫరవాలేదు. ఈ సందేహము తప్ప, మీ రూలింగ్‌ను మేము ఆమోదిస్తున్నాము. వారికి ఆన్సర్‌చేసే అధికారముంది. ఐతే చర్య తీసుకోవాలంటే వీరు తీసుకోలేరు. Only the Chief Minister is competent.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆ ఎం.ఎల్.ఏ. రాలేదు. సి.ఎం. రాలేదు. ఇష్యూ మీద వారికెంత ఇంటెరెస్ట్ ఉందో చూడండి.

Sri Kudupudi Prabhakara Rao:- Mr. Chairman Sir, I crave the indulgence of the Chair. What Naidu spoke is quite irrelevant and unwarranted. What all he spoke about the Chief Minister should be deleted from the proceedings.

Chairman:- Come to the point.

Sri Kudupudi Prabhakara Rao:- Sir....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనికి సమాధానం ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ఎంక్వయిరీ రిపోర్టును ఇంతవరకూ సభలో పెట్టలేదు. మేము

సంపాదించి పెట్టాము. ఎలిగేషన్ వచ్చిన ఎం.ఎల్.ఏ. మీద చర్యతీసుకోవాలంటే ఈయన తీసుకోలేరు. ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ఇన్ని రోజులు సభ జరిగితే ముఖ్యమంత్రిగారు ఒక రోజున కూడా 10 నిమిషాల కంటే మించి లేరు. ఢిల్లీ, మద్రాసులలో తిరుగుతున్నారు. ప్రధానమంత్రిగారి వద్ద తనకు ఏమీ లేదనే భయంతో సోనియాగాంధీని తీసుకువెళ్లి డిన్నర్ పెట్టి కాకాపట్టే పరిస్థితిలో వున్నారు. ఆయన పదవి కోసం తప్ప రాష్ట్రంలోని ఏ సమస్యా పట్టించుకోవడం లేదు. మీద్వారా డిమాండ్ చేస్తున్నాను. వారిని సభకు రమ్మని చెప్పండి.

ఛైర్మన్:- నో, నో.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమిటిది? ఈ పిరికితనం ఎందుకు?

(ఇంటరప్షన్స్)

12.50 మ. శ్రీ కె. ప్రభాకరరావు:- నేను రెండు రోజుల క్రితమే డైరెక్టర్ జనరల్ ఆఫ్ సి.బి.సి.ఐ.డి. వారికి లేఖ వ్రాయడం జరిగింది. 22వ తేదీన వారి నుంచే సమాధానం వచ్చింది. దాని ప్రకారంగా ఎంక్వయిరీ జరుగుతూ ఉంది.

As per the Government Memo No. (so and so....) dated 20.3.1991 of the Secretary to Government, Revenue, the C.I.D., was entrusted with the matter of irregularities in passing awards towards land acquisition cases of Singoor Project. After due enquiry - suo moto case was registered in crime No. 28/92 under Section 420 - 468 - 471 read with 120-B I.P.C. on 20.6.1992 agains the following Land Acquisition officials for their involvement of Land Acquisition of Singoor Protect, Medak District by entering in a criminal conspiracy and inflated the market value of the lands covered by Land Acquisition - and misused office and manipulated the awards in respect of land acquired by the Government in Dharvar and Hussainnagar villages.

అధ్యక్షా, ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా గౌరవ సభ్యులు చాలా మంది చాలా విషయాలు చెప్పారు. వారందరూ కూడా చెప్పిన విషయాలను పరిగణనలోకి తీసుకుని విద్యాసాగరరావుగారు ఎట్ లెంగ్త్ అనేక విషయాలు మనవిచేశారు. కొన్ని పొరపాట్లు జరిగినటువంటి విషయాన్ని రిపోర్టులో వచ్చింది. వచ్చిన విషయాలన్ని కూడా పరిగణనలోకి తీసుకుని విచారణ చేయించడం జరుగుతుంది. విద్యాసాగరరావుగారు, విద్యాధరరావుగారు, నాగేశ్వరరావుగారు, బోడెపూడి వారు, చంద్రశేఖర్‌గారు, విఠల్‌రెడ్డిగారు అందరూ కూడా అనేక విషయాలు చెబుతూ అవినీతిని ప్రోత్సహిస్తున్నాము, ఎం.ఎల్.ఏ.ను షీల్డ్ చేస్తున్నారంటున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయన నా పేరు మర్చిపోయారు.

ఛైర్మన్:- విద్యాధరరావుగారి పేరు చెప్పలేదట.

Sri Kudupudi Prabhakara Rao:- Sir, I cannot forget my good friend Mr. Vidyadhara Rao. First and Foremost, I would like to tell this House Sir, that under any circumstances, whatever grade he might be, after due investigation is over, definitely, action will be taken against the persons who are responsible for all these frauds - whether they are officials or non-officials or even people's representatives. That much I am assuring to this House Sir. There is no question of sparing anybody. దయచేసి ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా ఈ ప్రభుత్వం ఎవరినీ షీల్డ్ చేస్తుంది అనుకోవద్దు. నిష్పక్షపాతంగా విచారణ చేయిస్తాము. దయచేసి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీలో ఉంది. ఇన్ ది మిడ్స్ ఆఫ్ ఎంక్వయిరీ ఉంది కాబట్టి దానిపైన ఏమైనా చర్చ జరిగితే మనం దానికి కొంచెం మిస్‌ఛీఫ్ చేసినట్లు అవుతుంది కాబట్టి దానిపైన అధికంగా చర్చ చేయకుండా ప్రభుత్వాన్ని నమ్మి తప్పకుండా సి.బి.సి.ఐ.డి. రిపోర్టు వచ్చిన తరువాత దోషులైన వారిపైన తప్పక చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇవ్వాళ మెన్షన్ చేసిన నేమ్స్ కాకుండా During the course of enquiry, some more names may come out.

శ్రీ కె. విద్యాధరరావు:- అసలు విషయం చెప్పలేదు. గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా మీరు ఇంత చెప్పినా.... Is your M.L.A., Sri P. Kista Reddy involved in this crime of forgery - tampering and what not - cheating and everything. Has he been inducted by the C.L.R. or not? స్పష్టంగా ఫలు అది చెప్పండి. ఫలు అది చెప్పకుండా Why are you hiding ? మేము ఇంపార్షియల్‌గా, ఏమీ సంకోచంలేకుండా ఎవరినీ వదిలిపెట్టేది లేదు అంటారు. Is your M.L.A., Mr. P. Kista Reddy involved fight from page 2 of volume up to the last page of volume 2. మీరు చెప్పించండి. మేము ఏమీ అడగం. మీరు చెప్పించండి.

Sri Kudupudi Prabhakara Rao:- The C.L.R. Report - it is only a preliminary report. Based on an enquiry, are you going to fix their responsibility?

(Interruptions)

నిన్ననే రిపోర్టు వచ్చింది. Before fixing up the responsibility, క్రిమినల్ రెస్పాన్సిబిలిటీ ఎంత ఉంది, సివిల్ రెస్పాన్సిబిలిటీ ఎంత ఉంది....

(అంతరాయం)

Mr. Chairman:- This sort of things will not be allowed.

(Interruptions)

Mr. Chairman:- Please resume your seats.

శ్రీ కె. విద్యాధరరావు:-- అందుకని మంత్రిగారికి సమాధానం చెప్పే అధికారం లేదు. చెప్పమనండి. కిష్టారెడ్డి ఇన్వాల్వ్డ్ అవునా, కాదా? Has the C.L.R. found the local legislator Sri P. Kista Reddy involved in tampering, forging, cheating?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- నేను ఆ విషయమే మనవిచేయబోతున్నాను. దయచేసి కొంచెం వినండి. లిటిల్ బిట్ ఆఫ్ పేషెన్స్ తమరు వినండి. ఎం.ఎల్.ఏ. పాత్ర ఎంత ఉంది, ఎంతవరకూ చేశారనేది డ్యూ ఎంక్వయిరీలో వస్తుంది, సి.ఎల్.ఆర్. రిపోర్టులో వచ్చింది. వచ్చిన దానికి అనుగుణంగా మేము సి.బి.సి.ఐ.డి.కి అప్పగించాము. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ ఎవరెవరు పాత్రధారులున్నారో ఎయిదర్ అఫిషియల్స్ ఆర్ నాన్ అఫిషియల్స్ అన్నది ఎంక్వయిరీలో వస్తుంది. రిపోర్టు వచ్చిన తరువాత తప్పకుండా - ఇటీజ్ యాన్ అస్యూరెన్స్....

(అంతరాయం)

.00 శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, సి.ఎల్.ఆర్. రిపోర్టులో కిష్టారెడ్డిగారి పేరు ఉందా, లేదా? సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అంటున్నారు, అంటే సి.ఎల్.ఆర్.ను నమ్మడం లేదా? Are you not believing people? Is the State Government not accepting the Reports of C.L.R.?

Sri Kudupudi Prabhakara Rao:- Sir, can we take action directly without giving opportunity to the culprits? రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద వారికి నోటీసు ఇవ్వడం జరిగింది. అంటే ఎక్స్‌ట్రా ఎమౌంట్ వారు డ్రా చేసిన దాని గురించి యివ్వడం జరిగింది. ఏదైనా క్రిమినల్ యాక్షన్ యింకా మిగిలి వున్నట్లయితే సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేస్తుంది. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేసిన తరువాత, దోషులు ఎవరనేది ఎంక్వయిరీలో బయటపడిన తరువాత, వారు అఫిషియల్స్, నాన్ అఫిషియల్స్, ఎవరయినప్పటికీ వారిపైన చర్య తీసుకోవడం ఖచ్చితంగా జరుగుతుందని సభా ముఖంగా హామీ యిస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమద్వారా ఒక విషయం అడగదలచుకున్నాను. ల్యాండ్ యాక్విజిషన్ విషయంలో, ల్యాండ్ యాక్విజిషన్ అయిన తరువాత రైతులకు యిచ్చే డబ్బును మధ్యవర్తులకు గానీ, అడ్వకేట్స్‌కు గాని 'యివ్వకుండా బ్యాంకులో వేయాలనే నియమం వుందా, లేదా? అట్లా చేయకుండా మధ్యవర్తులకు, అడ్వకేట్స్‌కు యిచ్చినట్లయితే క్రిమినల్ అఫెన్స్ కాదా? ఎం.ఎల్.ఏ. కిష్టారెడ్డిగారు రూ. 53,170 మారు పేరుతో, దొంగపేరుతో తీసుకున్నారనేది నిజమా, కాదా? 25.5.90 తేదీన అసిస్టెంట్ సెక్రటరీ జనరల్, సి.ఎల్.ఆర్. దగ్గర థార్వార్ అనే గ్రామంలో, ఆయొక్క ధర్మారెడ్డి ఎవరో నాకు తెలీదు అన్న మాట వాస్తవమా, కాదా? ఎవరో, పేరు ఏమిటో తెలియకుండా రూ. 53,170 తీసుకున్న ఈ పెద్ద మనిషి, ఆయన దగ్గర అంగీకరించిన మాట నిజమా, కాదా? ఇది క్రిమినల్ అఫెన్స్ అవునా, కాదా? సి.ఎల్.ఆర్. చాలా స్పష్టంగా సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేసి కిష్టారెడ్డి పైన యాక్షన్ తీసుకోండని చెప్పిన మాట వాస్తవమా, కాదా? కిష్టారెడ్డి పేరు వారు వ్రాశారో, లేదో చెప్పమనండి. నేను ముందే చెప్పినట్లుగా థార్వార్‌లో సి.ఎల్.ఆర్. క్యాంప్‌లో, అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ దగ్గర 25.5.90 తేదీన 'ధర్మారెడ్డి' పేరు తనకు గుర్తు లేదని కిష్టారెడ్డి చెప్పిన మాట నిజమా, కాదా? కానీ ఆ పేరుతో ఆయన డబ్బు తీసుకున్నారు. ఇది క్రిమినల్ అఫెన్స్ అవునా, కాదా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- వారిని క్రిమినల్ చేయాలని గాని, షీల్డ్ చేయాలని గాని ప్రభుత్వానికి ఉద్దేశం లేదు. క్రిస్టల్ క్లియర్‌గా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ సి.బి.సి.ఐ.డి. కి యిచ్చిన టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సులోనే, The Inspector General of C.B.C.I.D. is therefore requested to get the matter investigated against the following officials and the awardees, middlemen including the advocates mentioned in the Enquiry Report of the Commissioner of Land Revenue.... ఎం.ఎల్.ఏ. కిష్టారెడ్డి, ఆయన అడ్వకేట్ కూడా నండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఎవరు అడ్వకేట్?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- ఎం.ఎల్.ఏ. కృష్టారెడ్డి ఎడ్వకేట్ కూడా. ఆయన అడ్వకేట్‌గా క్లయింట్స్ తరఫున హాజరయ్యారు. ఆయన గురించి చరిత్ర పొలిటికల్ చరిత్ర నాకు తెలియదు. ఈ గొడవంతా జరిగిన తరువాత ఆయన ఎం.ఎల్.ఏ. అయినారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కుడుపూడి ప్రభాకరరావుగారు తెలియక పొరబాటు చెబుతున్నారు. ఆయన తెలిసి పొరబాటు చెప్పరు.

Sri Kudupudi Prabhakara Rao:- All said and done, he is an advocate. He appeared on behalf of the awardee as an Advocate. That much is sure.

Sri K. Vidyadhara Rao:- Sir, he may be an advocate - there is clear instruction. సమరసింహారెడ్డిగారూ, నాకు అభ్యంతరం లేదు, మీరైనా లేచి సమాధానం చెప్పండి. ప్రాంప్టింగ్ ఎందుకు? న్యాలకల్ విలేజ్ విషయంలో ఎలక్షన్స్ అయినాకనే అవార్డు యిస్యూ అయింది. There is clear cut instructions from the High Court that when he has not filed the claim and when he has not filed the claim.... how can he get the award.... It was after he became the M.L.A.

Sri Kudupudi Prabhakara Rao:- For all the purposes he is an advocate.

Sri K. Vidyadhara Rao:- Even if he is not an advocate... it was said that he did not file the claim petition as per rules his name cannot be included in the awardee list.... ఆయనంతట ఆయన క్లెయిమ్ పిటిషన్ పెట్టలేదని ఒప్పుకున్న తరువాత, ఆయన పేరు యిన్‌క్లూడ్ అయి మోసగించి, దౌర్జన్యంగా లాక్కుంటే ఆయనపై ఎందుకు చర్యతీసుకోలేదు? ఆయన అడ్వకేట్ అని అంటున్నారు. దయచేసి వినండి.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- ఆయన 1989లో ఎం.ఎల్.ఏ. అయినారు. Besides being an advocate, he is an M.L.A.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. ధర్మారెడ్డి, సన్ ఆఫ్ కిష్టారెడ్డి అని చెప్పారు. సి.ఎల్.ఆర్. ఎంక్వయిరీకి వెళ్లినప్పుడు ధర్మారెడ్డి ఎవరో తెలీదన్నారు. 'ధర్మారెడ్డి నా కొడుకు' అని చెప్పి అవార్డు పాస్ చేయించుకొని, అదే రోజు బ్యాంకు నుండి డబ్బు డ్రా చేశారు. Mr. Khadarali, who is the Assistant, Commissioner, who had clearly said 'Dharmareddy' was identified to be the son of Kista Reddy by Kista Reddy himself. Is it not cheating? Even if he is an advocate, even if he is not an M.L.A., is it not a crime?

Chairman:- You resume your seat please.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– ఎం.ఎల్.ఏ. అయినా, కాకపోయినా ఆయన అడ్వకేట్‌గా అపియర్ అయినారు. ల్యాప్సెస్ ఉంటే వుండవచ్చు. The matter was entrusted to the C.B.C.I.D. - the matter is under investigation. అధ్యక్షా, యిన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు కూడా యింటిమేషన్ చేయడం జరిగింది. బార్ కౌన్సిల్‌కు యింటిమేట్ చేయండని సి.ఎల్.ఆర్. పాయిర్ ఇన్స్టట్ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– బార్ కౌన్సిల్‌కు యింటిమేట్ చేయలేదు. చిక్కు ఎక్కడ వచ్చిందంటే సి.ఎల్.ఆర్. రిపోర్టును బయటపెడితే సమరసింహారెడ్డిగారికి యిబ్బంది కలిగేది. ఆయన అటు ఆఫీసర్స్ గ్యాలరీకి, ఇటు ప్రభాకరరావుగారి దగ్గరకు తిరుగుతున్నారు. ఎలిగేషన్స్ వచ్చిన తరువాతనే ఎం.ఎల్.ఏ. అయినారు కాబట్టి, మరలా ఎం.ఎల్.ఏ. కావాలన్నా, మంత్రి కావాలన్నా, యింకా ఎడిషినల్‌గా కొన్ని క్లైమ్స్ కావాలనే ఆలోచన ఏదయినా ఉంటే, అది తప్పు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– ఆయన ఎప్పుడు ఎం.ఎల్.ఏ. అయ్యారనే విషయం పెద్ద విషయం కాదు. If he has done something wrong, if he has done something irregular action shall be taken irrespective of his being an M.L.A.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నటరాజన్ రిపోర్టు వచ్చిన తరువాత, మీకు ఎటాా వాయిస్ వస్తుంది? Sir, I have not started. It is not a commission or anything. Being considering their report - basing on that, you have taken two steps.... కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ రిపోర్టును ఏ 1.10 మేరకు ప్రభుత్వం యాక్సెప్ట్ చేసింది, ఏ మేరకు చర్యలు తీసుకొన్నది సాధారణంగా చెప్పు మ. తారు. కాని దీంట్లో మాత్రం రిపోర్టు టేబుల్ అయిన తరువాత, రెండు యాక్షన్‌లు తీసుకొన్నారు. ఒకటేమో....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– సమరసింహారెడ్డిగారు ఏదో చెప్పడానికి నిలబడి వున్నారు అధ్యక్షా.....

Chairman:- Mr. Vittal Reddy, what is this? You cannot stand like this and talk what you please....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఒకటేమో, అఫీషియల్స్ మీద జాయింట్ కలెక్టరుతో విచారణ జరిపించామని, రెండవది, సి.బి.సి.ఐ.డి.కి అప్పచెప్పామని మంత్రిగారు అంటున్నారు That is the sum and total substance of the entire case, Sir.

నేను ఒకటే మీకు మనవిచేస్తున్నాను, రిపోర్టు ఎక్స్‌పోజ్ అయింది· ఎం·ఎల్·ఏ· మీద చర్య తీసుకోవాలి· The main attack is on the Legislator because he has knocked out much of the compensation amount, about crores of rupees and so he is responsible. It is quite unbecoming of his stature. Therefore, his case should be referred to the Bar Council for action. Secondly the amount should be recovered from him and thirdly he must be prosecuted because the enquiry officer has clearly established that he cheated.... అతను చీట్ చేసినట్లు, ఫ్రాడ్ చేసినట్లు, ప్రైమా–ఫేసీ కేసు ఉందని ఎంక్వయిరీ ఆఫీసరు క్లియర్‌గా చెప్పాడు· సార్ మంత్రిగారు కనీసం కన్విన్స్ అయ్యారా? ప్రభాకరరావుగారు కన్విన్స్ అవుతారని నాకు తెలుసు· అధ్యక్షా, హృదయం మీద చేయి వేసుకొని చెప్పమనండి· మీరు రిపోర్టు చదివారు· నా దగ్గర కూడా కాపీలున్నాయి· ఈ అడ్వకేట్ ఫ్రాడ్ చేసినట్లుగ స్పష్టంగా ఉండే, ఇంకా ఆలోచించడం ఏమిటండీ? Why don't you immediately undertake here on the floor of the House? ఎన్నిసార్లు ఇంకా లేవేది· ఖచ్చితంగా యాక్షన్ తీసుకొంటామని పోలీసులు చెప్పుతున్నారు· రిపోర్టు చూసి, సి·బి· సి·ఐ·డి· వారు ఇంతవరకు అతన్ని అరెస్టు చేయలేదు· ఇంతవరకు ఎంక్వయిరీ చేయలేదు· ఇంకా స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు· అసలు ప్రభుత్వం పనిచేస్తున్నదా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను· రిపోర్టు వచ్చిన తరువాత They have not recorded his statement. His name did not figure in the F.I.R. He deserves to be prosecuted. What is the fun of spending this much time here in this House?

Chairman:- That is more than enough.

Sri Ch. Vidyasagar Rao:- It is not enough for me because unless and until he is arrested and prosecuted. I am not satisfied. I request the Hon'ble Minister Sri Prabhakara Rao Garu. ప్రభాకరరావుగారు కన్విన్స్ అయ్యారా? మీరు ఆత్మపరిశీలన చేసుకొంటూ చెప్పండి· తోటి శాసనసభ్యుడి మీద ఆరోపణలు వస్తే···· అసలు అతని మీద ఎఫ్·ఐ·ఆర్· ఫైల్ చేసి, అరెస్టు చేయదగిన వ్యక్తి కాదని చెప్పండి· మేము ఊరుకొంటాం·

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు:- ఇప్పుడు అవునా, కాద చెప్పడం కాదు· The matter is referred to C.B.C.I.D. The moment report comes from C.B.C.I.D., necessary action will be taken.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎన్నేళ్ళు?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- అలాగే, ఆర్.ఆర్.యాక్ట్ క్రింద ఒక నోటీసు ఆయనకు సర్వ్ చేయడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు కిష్టారెడ్డికి ఆర్.ఆర్. యాక్ట్ క్రింద నోటీసు సర్వ్ చేయలేదు. It has not been served. You verify....

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- నోటీసు పంపిస్తే తిరిగి పంపించేశాడు.

(తెలుగుదేశం పార్టీ గౌ. శాసనసభ్యులు "షేమ్" "షేమ్" అన్నారు)

నేను చెప్పేది వినండి....

శ్రీ కె. విద్యాధరరావు:- మేము ఏమీ సప్లిమెంటరీలు అడగం. సి.ఎల్.ఆర్. రిపోర్టు పెట్టమనండి. ఇంత ఓపెన్ అయ్యాక Are you prepared to place the report of C.L.R. on the Table of the House?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- సి.ఎల్.ఆర్. రిపోర్టు పెట్టవలసిన అవసరం లేదు. All necessary action is being taken.

Sri K. Vidyadhara Rao:- Where are you taking? The C.L.R. has written a letter to the Collector to enquire into the eight villages cases in the year 1991. ఇంతవరకు యాక్షన్ లేదు. ఎనిమిది గ్రామాలకు సంబంధించి మీరు ఏమి యాక్షన్ తీసుకొన్నారో చెప్పండి.

Sri Kudupudi Prabhakara Rao:- I will get it enquired.

Sri K. Vidyadhara Rao:- You have admitted that it was not enquired. ఆర్.ఆర్.యాక్ట్ క్రింద ఇచ్చిన నోటీసు తీసుకోలేదని మీరే ఒప్పుకున్నారు. అతను త్రిప్పి పంపించివేశాడని మీరే ఇప్పుడు చెప్పారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- అది తీసుకోకపోయినా పరవాలేదు. విలేజ్ లెవల్‌లో నోటీసు సర్వ్ చేయడం జరిగింది.

Sri K. Vidyadhara Rao:- It has not been served and it has been returned అని అన్నారు. Once notice is returned it is deemed that it has not been served.

Sri Kudupudi Prabhakara Rao:- Not necessarily so.... గ్రామాల్లో ఏమి చేస్తారండీ? వెళ్లి నోటీసును డోర్‌కు అంటిస్తారు.

శ్రీ కె. విద్యాధరరావు:- మరి రిటర్న్ అయిందని ఎందుకు అన్నారండీ? అది అంతా కాదండి, మీరు సి. ఎల్. ఆర్. రిపోర్టు పెడతారా? లేదా? చెప్పమనండి. We demand that C.L.R. report should be placed on the Table of the House if this Government is clean and if Sri Prabhakara Rao is clean and if you do not want to shield him. అంత చిత్తశుద్ధి మీకు ఉంటే, సి. ఎల్. ఆర్. రిపోర్టు పెట్టండి. If you do not want to shield any one.

Sri Kudupudi Prabhakara Rao:- The question of shielding any one does not arise.

Sri K. Vidyadhara Rao:- Why? You want to shield your M.L.A. and you want to shield the corrupt fellows.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- మీరు చెప్పిందే నిజం అని మేము అనాలన్న మాట. మీరు చెప్పిందే సత్యం అనాలన్న మాట. ఐ యామ్ సారీ.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరే ఒప్పుకొన్నారు. కలెక్టరు లెటర్ వ్రాస్తే, మీరు ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదని మీరే ఒప్పుకొన్నారు. ఎనిమిది గ్రామాల్లో యాక్షన్ తీసుకోలేదు.

Sri Kudupudi Prabhakara Rao:- I never said. We have taken action.

Sri K. Vidyadhara Rao:- Has action been taken in those eight villages?

Sri Kudupudi Prabhakara Rao:- The matter is referred to C.B.C.I.D. The report is yet to come. Even day before yesterday we have contacted.

శ్రీ కె. విద్యాధరరావు:- నాలుగేళ్ల తరువాత "యట్ టు కమ్" అని ఎట్లా చెప్పుతున్నారండీ? సి. ఎల్. ఆర్. 1991లో కలెక్టరుకు లెటర్ వ్రాసారు - మిగతా 8 గ్రామాల్లో

ఎంక్వయిరీ చేయమని. 3 సంవత్సరాల 6 మాసాల తరువాత ఇంకా మీకు జవాబు రాలేదు అంటే, "యట్ టు కమ్" అని మీరు ఎట్లా చెప్పగలుగుతున్నారు? ఫ్రాడ్ జరిగిందో లేదు ఎగ్జామిన్ చేయడానికి మూడు సంవత్సరాలు పట్టిందా? C.B.C.I.D. F.I.R. was registered on 20.6.1992. ఛార్జ్ షీట్ ఫైల్ చేయడానికి రెండు సంవత్సరాలు పట్టుతుందా? నేను అందుకనే నిన్న ధర్మారావుగారు శివారెడ్డి, సోమశేఖరరెడ్డి కేసును సి.బి.సి.ఐ.డి.కి అప్పచెప్పుతామంటే, "మహాప్రభో న్యాయం జరగదు, సి.ఐ.డి.కి. అప్ప చెప్పండి" అని అడిగాం. Because you people are not serious and you are diluting the enquiry. Is it not a fact that first F.I.R. was regustered on 20th June, 1992 as Crime No. 28/92?.

Sri Kudupudi Prabhakara Rao:- On 22nd of this month I received a reply from the Director General of C.B.C.I.D., "as per Government memo.... of the Secretary to Government, Revenue Department, C.I.D. was entrusted with the matter of enquiring into the irregularities in passing the awards towards land acquisition cases of Singoor Project.... Sir, last sentence I am reading.... by entering into a criminal conspiracy to defraud the Government and in pursuance of the said criminal conspirary inflated the market value of the land covered by land acquisition and misused office and manipulated the awards in respect of lands acquired by the Government in Dhanwar village and Hussainnagar village. The Inspector General of C.B.C.I.D. is therefore, requested to get the matter investigated against the officials, awardees, middlemen including the advocates mentioned in the enquiry report of the Commissioner of Land Revenue". It is quite specific, Sir.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సమరసింహారెడ్డిగారు లేచి ఒక విషయం చెప్పితే ఒక నిమిషంలో అయిపోతుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను ఏమి చెప్పాలో మీరే చెప్పుతారా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇందులో కిష్టారెడ్డి ఇన్‌వాల్వ్ అయ్యాడో లేదో ఒక్క మాట చెప్పండి. లేకపోతే క్లోజర్ మోషన్ పెట్టండి. ఈ రెండింటిలో ఏదో ఒకటి చేయండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఈ డిస్కషన్ అంతా విన్న తరువాత, అధికారులనుండి ఇప్పటికిప్పుడు సేకరించిన సమాచారాన్నిబట్టి, సబ్జెక్టు టు కరెక్షన్, నాకు అర్థం అయింది ఏమిటంటే, ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన

భూములకు సంబంధించి ల్యాండ్ ఎక్విజిషన్‌లో వాస్తవంగా ఎవరికి నష్టపరిహారం రావాలో వారికి అందిందా లేదా, ఇంకా ఎవరైనా తీసుకొన్నారా? That is the point what I have understood. I think I am right on that.... ఈ రోజు మన తోటి గౌరవ శాసనసభ్యుడు అడ్వకేటుగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో, ఎం.ఎల్.ఏ. కానటువంటి టైమ్‌లో ఆయన కొందరి తరఫున వకాల్తావేసి, స్పెషల్ వకాల్తా క్రింద వారు డబ్బు డ్రా చేసుకొని.... విద్యాసాగరరావుకు బాగా తెలుసు, విద్యాధరరావుకు లీగల్ ప్రాక్టీస్ గురించి తెలియదు. అధ్యక్షా....

(శ్రీ కె. విద్యాధరరావు అభ్యంతరం చెప్పుతుండగా....)

నేను ఏమి చెప్పుతున్నాడో కొంచం అర్థం చేసుకోండి. హావ్ సమ్ పేషన్స్. ఇప్పుడు విద్యాసాగర రావు ఒరిజినల్ స్కైడ్ ప్రాక్టీస్ చేసిన వ్యక్తి కాబట్టి ఆయనకు బాగా తెలుసు. అదే విధంగా ఒరిజినల్ స్కైడ్ ప్రాక్టీస్ చేసిన వాళ్ళందరికీ బాగా తెలుసు. ఒరిజినల్ స్కైడ్ ప్రాక్టీస్ ఉన్న వకాల్తానామాకు, హైకోర్టులో ప్రాక్టీస్ చేసే వకాల్తానామాకు, సుప్రీం కోర్టులో ప్రాక్టీస్ చేసే వకాల్తానామాకు తేడా వుంటుంది. ఒరిజినల్ స్కైడ్‌లో ప్రాక్టీస్ చేసే వకాల్తా నామాలో ఎగ్జిక్యూషన్....

శ్రీ కె. విద్యాధరరావు:- సార్ హీ ఇజ్ మిస్‌లీడింగ్ ది హౌజ్.

Sri D.K. Samarasimha Reddy:- I am not misleading, Sir... I am stating the facts....

Sri K. Vidyadhara Rao:- He is questioning the report of the C.L.R.

Sri D.K. Samarasimha Reddy:- I am not questioning anything, I say... I am telling the procedure.... నేను తమరి అనుమతితో చెప్ప డానికి ఉద్యుక్తుడనవుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఆయన హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేనెప్పుడు మిస్‌లీడ్ చేయలేదు. చేయను. ఉన్న విషయం ఫ్యాక్చువల్‌గా చెబుతున్నాను. కొందరు తాము మిస్‌లీడ్ చేస్తూ వేరేవాళ్ళు మిస్ లీడ్ చేస్తున్నారని అంటే నేనేం చెయ్యలేను. ఆయన ఎప్పుడు డ్రా చేశారని అడిగాను. 1988లో డ్రా చేసినట్లు డేట్లు కూడా తీసుకున్నాను. అప్పుడు ఆయన ఎం.ఎల్.ఎ. కాదు. He was just a practising advocate.... కాబట్టి ఆయన డ్రా చేసిన డబ్బు

విషయంలో పొరబాటు వుందా లేదా? తదనంతరం ఆయన ఎం.ఎల్.ఏ. అయ్యాడు. అప్పుడు ఎంక్వయిరీ వేశారు. ఎంక్వయిరీ రిపోర్టు యిచ్చారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. అడ్మినిస్ట్రేషనులో మేము చెప్పిన వాటన్నిటినీ రికార్డులో పెట్టవలసినదిగా ఎక్కడా రూలు లేదు. ఏ కాగితాలు ప్లేస్ చేయాలో, ఏ కాగితాలు చేయకూడదో, it is the prerogative of the Government. Nobody can question it. You can demand it, but you cannot force us to lay any paper on the Table of the House.... గౌరవనీయులు కుడిపూడి ప్రభాకరరావుగారు జవాబిస్తూ చెప్పారు, యిది 1988లో వుందని. ఈ విధంగా డబ్బు డ్రా చేశారని. అప్పుడు ఆయన ఎం.ఎల్.ఏ. కాడు. జరిగిందంతా ఆయన ఎం.ఎల్.ఏ. కాకమునుపు; అని క్లియర్‌గా చెప్పారు. ఎంక్వయిరీ జరిగింది ఆయన ఎం.ఎల్.ఏ. అయ్యాక. ఎంక్వయిరీ జరిగిన మాట వాస్తవం. సరే జరిగింది. రిపోర్టు వచ్చింది. దానిమీద గవర్నమెంటు, in its sincerety it has referred the matter to C.B.C.I.D. The matter is seized by C.B.C.I.D. What is the point in discussing it now here? Let the C.B.C.I.D. complete its investigation and submit its report. Whatever legal action has to follow, that will follow automatically. Where is the necessity to discuss here? Are we to discuss all these things here? So many people are appearing for criminals as advoates ఎక్కడ ఎక్విట్ అవుతుందని, అపీల్‌లోపల ఎలా అవుతుంది అని. ఈలోగా క్రిమినల్‌కు అపియర్ అయ్యాడని అంటారా ఈరోజు? He is an M.L.A. If he has done anything as an M.L.A. then it is a different matter. Nothing has come forward now. నాకు తెలిసినంత వరకూ, సబ్జెక్టు టు కరెక్షన్, వకాలతా తెస్తున్నట్లుగా అంగీకరించినటువంటిది. He was authorised to receive some amount according to the records, it is said. If he has done it, what is wrong in it? ఫోర్జరీ చేశారా? లేకపోతే డ్రాచేసి ఎవరికి యివ్వాలో వారికి యివ్వలేదా? Then that is a criminal proceeding. Even there, the salutary principle in a criminal proceeding is that in the absence of mens-rea nobody can be found to be guilty and nobody can be found to have committed an offence. If it is honestly committed one and if it is done with an honest intention of drawing it and giving to the people concerned, you cannot attribute any mens-rea to that. The salutary principle governing the principles of criminal jurisprudence.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారికి చెబుతున్నాను. ఆయన చెప్పింది వాస్తవం అయితే నేను ఏ శిక్షకైనా సిద్ధంగా వున్నాను. ఒకటే అడుగుతున్నాను అధ్యక్షా. మీకు సి.ఎల్.ఆర్. రిపోర్టులు రెండు యిచ్చాను. ఆ రిపోర్టులో పేజీ 9లో....

Sri D.K. Samarasimha Reddy:- How did you get that report? He has committed fraud. He has committed theft of the Government material. He is liable for punishment. He is liable for cheating and punishment for stealing the Government property.

(Interruptions)

Chairman:- The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House was adjourned at 1.25 p.m. to meet again at 8.30 a.m. on 25.3.1994)